Lourdes in France, Fatima in Portugal and Guadalupe in Mexico have become pilgrim centres of Marian devotion. Because Mother Mary is believd to have appreared to some people in all these places. Well-known Marian pılgarim centres in India are Velankanni in Tamilnadu, Mount Mary in Bandra (Bombay), Bandel near Calcutta, Kairatabad and Gunadala in Andhra Pradesh. Among all the Marian shrines, Lourdes, a small village at the foot of the Pyranees in South-West France has become the most popular and the most promoinent in the world. The miracles that occur in Lourdes everyday are countless.

Bernadette Soubirous, a girl of 14 years, was granted the apparition of Mother Mary near a small cave in the vicinity of Lourdes, an unknown village in France in the ayear 1858. Mother Mary appeared as a resplendent lady to Bernardette eighteen times between Feb 11 and July 16 of that year. During one of her appearances, Mary instructed Bernardette to dig at a spot near the cave and drink the water that would spring from there. Bernardette did as directed, and a perennial stream of water began to flow. Today the spring is issuing 32000 gallons of water every day. This water, naturally, is considered holy. Thousands of people are said to have been cured by this holy water. With a bath in the pool of this water some people are cured even of incurable diseases like cancer. Moreover,

mother Mary asked Bernardette to pray for sinners, do penance and build a chapel at the spot of the apparition. Thousands of people flock to this place everyday to get cured of their diseases both mental and physical. It is this Mary that is venerated at Gunadala.

Italian Fr H. Rezzoni obtained the present land near the hill from the government and started an orphanage in 1923. Through the ingenuity and hard work of another Italian Fr. P. Arlati, a high school and an industrial school were built and the foundation laid for Gundala to become a centre of chtholic activity in the town.

A grotto was carved out half way up the hill and a statue of Our Lady of Lourdes erected by the brothers Bertoli and Crippa in 1929, and slowly veneration to Mother Mary spread. Today it has become a mojor pilgrim centre of Andhra Pradesh. People pour in from all corners of the state to offer prayers. It is likely to draw about 6 lakh pilgrims of all faiths in the festive season.

The three day Gunadala festival certanly promotes brotherhood among people, because during those days the pilgrims forget their differences and religious affiliations and consider themselves members of one family.

What strikes one at all the Marian pilgrim centres is that people of different faiths join hands in honouring the unique Mother of all. The pilgrims seem to find solace and a sense of security and protection in the hands of the Mother. The sick and the infirm, the disabled and the afflicted turn in a special way to her on the feast day for succour and solace and they return home healed or comforted.

*A. Elango*
*DGH II*





# MUM AND DAD



*Her touch soothes me*
*His words bring me solace*
*O God ! how shall I thank thee*
*For these gifts, most precious*
*When I see the innocent orphan*
*Crawling amongst the brutes*
*Sharing the savage love*
*Oh! how I recall my puerile, unfettered days*
*In the enchanting world*
*Of immaculate, unblemished love,*
*When I was cradled to sleep*
*Amidst cosy caresses and smiles*
*O Lord ! I pray thee to immortalize*
*These ultimate gifts bestowed by Thee*
*For, without them, every babe is bauble*
*In this insipid, insidious world.*

# Our Flag

*The Indian Flag is saffron, white and green*
*With the Ashoka Chakra in between*
*It stands for sacrifice, purity and prosperity*
*of freedom fighters, children and national unity.*

*It flutters the message that all are one*
*Parsis, Sikhs, Buddists and Jains - each of India's son.*
*The rich and the poor, the high and the low*
*Each has place where all can grow.*

*The dark green speaks of our Muslim brothers*
*And the virgin white tells of our Christian Sisters*
*While the saffron shows our Hindu Mothers*
*And the navy blue chakra spells out our fathers.*

*O tricolour, you speak a wonderful story*
*of India's heritage, culture and glory*
*To the children of this great land and nation*
*that they sould work for national intregration.*

**T. Vijay Paul Reddy**
**NCP 37**

# The Science of Measurement

No one Knows when exactly man first tried to measure length and distance. But, when he did, he probably compared them with lengths and distances with which he was familiar.

The cubit was one of the earliest units of measure. The cubit was the length of a man's forearm from his elbow to the end of his middle finger, of course, the cubit was not a uniform unit of measure. The length of a forearm differs from person to person. In addition, the accepted length of the cubit was different in different countries. In England the cubit was 18 inches; and in ancient Greece, 18.22 inches.

In early times, long distances were not measured any more precisely than short ones. The unit mile developed from the latin words milis passuum, which means "1000 steps". But whose steps?

Sailors use the fathom to measure ropes or cables and the depth of water. Originally, the fathom was the length of rope that could be held between the outstretched hands of a sailor. The fathom is equal to about 6 feet.

Landlubbers use the rod, which is equal to 16.1/2 feet, to measure distance. The rod was the length of a pointed stick used to urge beasts of burden along a path.

Another unit, the furlong, was the distance a team of oxen could pull a plow without stopping for rest. A furlong is 220 yards.

The yard originally was the distance between the nose of the English King, Henry I, and the end of the thumb of his outstretched arm. In 1866, the English decided that the yard should be used as a standard unit of measurement. Hence, they forged a bronze bar on which were drawn two fine lines. The distance between these two lines at a temperature of 62 degrees Fahrenheit was considered to be one standard yard.

The standard yard, was, of course, a great improvement over previous units of length. The yard became a standard unit of measure all over England. However, even the yard has a serious weakness. Had the bronze bar been destroyed, there would have been no standard against

which a new bar could be forged. The bar was the yard!

In 1791 Napoleon decided to develop a system of measurement, one that could be used all over the world. He called together scientists from many nations and asked them to select a unit of distance that would never change. It should be one that would be completely dependable. They finally chose the meter. The length of the meter is equal to one ten-millionth of a quodrant of the earth. A quodrant is one-quarter of the distance around the earth at its widest point. Many years were spent in measuring the earth carefully and in making a bar of the desired length. In 1872, a meter bar was cast. It was made of 90 percent iridium and was slightly more than a meter in length. Near each end were engraved three fine lines. The distance between the middle lines on each end was called one meter. The bar now rests at Sevres, France.

But, even after all this work, the meter did not prove to be completely satisfactory. Naturally, the bar expands and contracts with changes in temperature. Hence, the temperature of the room in which it is kept must be controlled very carefully. Later it was found that the original measurements made of the earth's quadrant were not perfect. For most measurements slight inaccuracies make little difference. But today's scientists make such precise masurements that the meter is no longer accurate enough.

During the past few years, scientists have been seeking a better standard for measuring distance or length. Some seem to favor the length of a wave of green light that is given off when mercury is heated. Others favor the length of a wave of yellow light given off when sodium is heated. The lengths of these waves are not affected by ordinary conditions. If one of these waves is adopted as a standard of length, no one knows how long it will be satisfactory. Men will continue to seek better standards just as they always have done. Their efforts are another example of the Progress of Science.

**A.V. Ravi Kumar,**
**Lecturer in Physics.**

# BROTHER A. SUSAI ARUL S.J.

## 01.03.1971 - 16.01.1994

Exactly hundred days ago, we celebrated the Golden Jubilee of Brother Arul with great joy and thanksgiving. Little did we realize then that in a hundred days time we would gather again to bid him farewell and join him in his never ending jubilee.

Of the fifty years of his Religious life, he spent almost 36 years in Andhra dividing this period roughly 17 years in ALC, 10 years in LPS, 8 years in St. Patricks anf one year in the Nambur Novitiate. During these 36 years, he never once went back to Tamilnadu though he could with all legitimacy have gone for holidays, for making his retreat. His detachment from home and people was so radical and his attachment to Andhra was so total, and now his mortal remains shall become part of the Andhra soil, this land, its people and its language and culture, which he made his own.

His death was as enviable as his life was. When I broke the news of his sudden death to Fr. Gordon in St. Ann's Hospital, he spontaneously said :" That is the death I would wish for myself, but not all are given this grace ". Br. Arul attended the Province Congregation for the secdond day on Saturday 15 January and at the end of the evening session, he went to see Fr. Gordon who was unwell in the hospital. At 1.45 a.m. He knocked at my door, close to his own room in ALC, where both of us were guests attending the PC. He complained of Breathing difficulty. On inquiring whether he had any pain, he said "No". He was sweating profusely. I alerted Fr Rector and Br. B. Prakash and Br. J. Augustine; all four of us were at his side within a short time, helping him in whatever way we could. Thinking his was an asthma problem, we thought of taking him to the close by Pinnamaneni Clinic, where he could be given all possible medical help, Fr Rector asked him whether we could take him over there. His reply was : "Do what you think best ". An act of surrender and obedience and his last. We helped him to walk to the car and he entered the car by himself. He sat in between me and Fr. Rector.

As we got out of the College gate, his breathing became slow and feeble and Fr Rector began to pray

over him, which in the beginning Br Arul also joined. As we moved to the hospital his hand which was resting in mine, I felt, is turning very could and I silently and instinctively gave the final Absolution.

Sensing the condition we did not go in but called the Doctor on duty out to examine Br Arul. The lady Doctor massaged his heart and checked and declared that he has passed away. We straight went back to the house and laid him out in the parlour. A cardiologist was called in and his opinion was that Brother had a silent cardiac arrest which occurs in asthma patients., It was all over by 2.30 a.m. Sunday 16, January 1994. `

His life went out like a candle that is burnt out; effortlessly and with out any struggle. Just like the twilight merges into daylight, he entered into life enternal.

He was a few days short of seventy seven, though looked much younger for his age. Never enjoying robust health, he worked till the end and died in perfect harness. During fifty years of his Religious life he has handled a variety of jobs which our Brothers won't do; Mess Manager, Procurator, in-charge of the farm and fields. He made no plans for the future, he had no big schemes in his head for the better running of the institutions nor did he look forward to taking a part in the shaping of a brave new world. He was essentially a man of the present, a present rooted in the past. When any work however hard or new given to him, he did it thoroughly. The last one given to him was to be the Warden of the Small Boys Hostel in LPS. He enjoyed this work, the boys were happy with him, though he was tired by the end of the day and had made up his mind that he would not continue beyond the present academic year.

Two things stand cut; though he performed all the tasks assigned to him enviably well. While he was in Secunderabad, he got interested in prayer Groups and began to conduct family prayer meetings. He was given the gift of healing, not so much healing from physical illness but to heal the tensions and rifts in families and among families. He will be long remembered for this type service rendered in Secunderabad to families especially the Tamil Catholic families. He helped to settle the family problems, quarrels, brought peace in the families and among families, led them to a life of prayer centered around Our Lady and the Bible. He found small help for some of the needy families, not from Funding Agencies bit from among the Chris-

tian families themselves, thus teaching them to help one another in imitation of the early Christian Communities.

Wherever he had been, he was very devoted to the workers under his charge, helped them meterially begging from his friends, from the shop keepers and others and above all he helped them spiritually by his wise counsels and encouraging them to better Christian living and to a life centered around the family prayer and daily reading of the Bible. Arulnagar of Gunadala Village in Vijayawada will ever remain in memory of his love for the poor.

His love and concern for the workers and the poorer people led him to plan something for the future, to make their lot better. He wanted to give education for the poor children. The Loyola Telugu School in LPS Campus is the out come of his persevering efforts and tenacity of purpose. Soon it will be full fledged high school, with the possibility of getting grant-in-aid and thus ensuring quality education to the poorer people in and around Nallapadu.

Relentless in the performance of his daily tasks, and yet accessible to any visitor, especially to the parents of his wards and the workers, capable of deep affection but never wearing his heart on his sleeve, Br. Arul lived his seventy seven years unruffled and imperturabable. His life of prayer, his devotion to Mary and to the Bible, aided by an exactitude in performance were his secrets with which he has gone home to his Lord and Master His admirable life can be summarized in his own words: "to live is to love, to love is to give". His memory deserves to live among us to challenge us to a life of lofty ideals and humble service and fidelity to our own prayer life and hard work. May his soul rest in the peace of the Lord whom he has served so well and so faithfully.

**Rev. Fr. V.T. George S.J.**



# Gone but not forgotten



**Sri Gopaiah**
an exemplary human being
expired on 02-07-1993



**Sri C. Sri Ranganatham**
expired on 06-04-1993



**Sri Madhavan**
expired on 12-12-1993



**Srikara Babu, I M.A.**
expired on 04-09-1993

**Have Run**

**Their Race**



**V. Atchyutha Babu, I B.Com.**
expired on 17-07-1993



**B. Nagesh, Sr. Inter.**
expired on 16-02-1994

**WAS IT FOR THIS**

**THAT THE CLAY**

**GREW TALL**

**In consolable Grief**

**R. I. P.**



**Veera Phani, Jr. Inter.**
expired on 22-02-1994

M. Mariyadas, M.Sc
Lecturer in Mathematics
Andhra Loyola College, VIJAYAWADA

# తెలుగు విభాగం

# బాష్పాంజలి

రణ రంగంబున డస్సి కూలియు పవిత్రంబైన అయ్యుత్తరా
యణ కాలంబును వేచి, మేను విడు భీష్మాచార్యుభంగిన్ ప్రతి
క్షణమున్ మిత్తికి డగ్గరయ్యు పటుదీక్షన్ వేచి ప్రాణంబుల
ర్పణముం జేసితె దేవదేవునకు గుడ్ఫ్రైడే దినాంతంబునన్.

పదవులవెన్నియేని మునుపైకొనె నిన్ను తమంతతామె ఆ
పదవులు నీ కలంకృతులె? ప్రాకట భూషవు నీవె వానికీ
పదవుల లెక్కయేమి? యిక వారిధి మేఖలయైన మేదినీ
పదవినె యేల జాలుదువు పండితమండన! గార్డనాహ్వయా!

ఆరయ నిన్ను వంటి మహితాత్ములతో సరిపోల్పవచ్చునే
వారిని వీరిదెచ్చి జనవంద్యులనెందర నెట్టి ధీనిధుల్
నీరధి ముందు కాలువలు, నీలగిరీంద్రము చెంత రాళ్లు, కాం
తారము పొంత తోటలు కదా! మతి సాగర ! నీదు ముందటన్ !

ఊరక పుట్టుచుండ్రు మరి యూరక గిట్టుచు నుందురెందరో
ధారుణిలోన దోమలు విధంబున, చీమలు వోలె, కాని నీ
దారది వేరు ధాత్రికి హితంబు ఘటింపగ బంపె దేవుడే
కారుణికోత్తముండతడు కారణ జన్ముడ వీవు సంయమీ!

జేసు సభా సదస్సులకు జీవము భావము నీవు, మా ఉప
న్యాసకమండలమ్మునకు వ్యాసుడు వాల్మికి వీవు, మా కళా
భ్యాసులకెల్ల దేవుడవు, బాష్పజలాంజలియొచు నేడు ని :
శ్వాసము లూర్చుచున్ నిలిచె జాలిగ ఆంధ్ర లొయోల సర్వమున్

# ఫాదర్ డగ్లస్ మైకెల్ బ్రూస్ గార్డన్

3-2-1912 వ సంవత్సరంలో జన్మించారు. 3-6-1933లో జేసుసభలో ప్రవేశించారు. పది రెండు సంవత్సరాల కఠోరశిక్షణ అనంతరం 23.3.1945లో గురుపట్టాభిషేకాన్ని పొందారు. ఆపై కొంత కాలానికి ప్రావిన్షియల్ అయ్యారు. అప్పుడే విజయవాడ ఆంధ్రలొయోలా కళాశాలస్థాపనకు అనుమతి ఇచ్చారు. 1954వ సంవత్సరంలో నెలకొల్పబడిన ఆంధ్రలొయోలా కళాశాలకు ఫాదర్ మత్తయాస్‌గారి తర్వాత ప్రిన్సిపాల్‌గా విచ్చేశారు. 1959-69 సంవత్సరముల మధ్య ప్రిన్సిపాల్‌గా, రెక్టరుగా ఉన్నారు. ఆ తర్వాత మళ్లీ ప్రావిన్షియల్ అయ్యారు. ఆపై 1977 నుండి 81 వరకు ఆంధ్ర లొయోలా కళాశాలకు రెక్టరుగా ఉన్నారు. 1984వ సంవత్సరం నుండి తాము బహుకాలం పాలించిన ఆంధ్ర లొయోలా కళాశాలలోనే విశ్రాంతజీవితం గడుపుతూ 1-4-1994న ఈస్టరు పుణ్యదినాలలో గుడ్‌ఫ్రైడే నాడు నిశ్చింతగా దీర్ఘ నిద్ర చెందారు.

ఫాదర్ గార్డన్ కారణజన్ములు. దేవుడు భూమి మీద తన కార్యాన్ని నిర్వహించటానికి కొంతమందిని ఎన్నుకొని పంపిస్తాడు. అటువంటి ధన్యజీవులలో ఫాదర్ గార్డన్ ఒకరు. ఆయన సాలప్రాంశువు. ఆజానుబాహుడు. చూడగానే ఎవరికైనా చేతులెత్తి నమస్కరించాలనే భక్తిభావం కలిగించే మూర్తి. ఎప్పుడూ నిటారుగా ఒక బ్రిటీష్ మిలిటరీ ఆఫీసరులా నడిచేవారు. ఫాదర్ గార్డన్ సమబుద్ధి. అందరినీ సమానంగా ఆదరించేవారు. కళాశాల పరిపాలన విషయం సర్వమూ ఆయనకు కరతలామలకం. ఆయనంటే అధ్యాపకులకూ, విద్యార్థులకూ భయమూ, భక్తీ. ఆయన సౌమ్యమూర్తి. స్మితపూర్వభాషి. మేరుధీరుడు సాగరగంభీరుడు. సరససంభాషణచతురుడు. ఆయన దగ్గర అందరికీ చనవే. అయితే ఆయన కాలంలో విద్యార్థుల క్రమశిక్షణలో ఏమాత్రం అతిక్రమణం జరగనే లేదు. ఆయన పరిపాలనాదక్షత అట్టిది.

ఫాదర్ డగ్లస్ గార్డన్ ఆంగ్లభాషలో గొప్ప విద్వాంసుడు. ఆయన మంచి చిత్రకారుడనే విషయంకొంతమందికి మాత్రమే తెలుసు. ఆయనకు గ్రంథాలయమంటే ప్రాణం. కళాశాల అంటే గ్రంథాలయమే అని ఆయన నిశ్చితాభిప్రాయం. అటు నాలుగంతస్తుల గ్రంథాలయమూ, ఇటు పూర్వకాలము నాటి రోమను చర్చివంటి చర్చి, కేతలిక్ విద్యార్థులకు ప్రత్యేకంగా జేవియరు హాస్టలు-ఈ నిర్మాణాలన్నీ ఆయన కాలంలోనే జరిగాయి.

ఆయన గొప్పపఠిత. ఎప్పుడూ గ్రంథమో, పత్రికో చదువుతూ ఉండేవారు. జీవిత కాలంలో ఒక్క నిమిషం కూడా ఆయన వ్యర్థం చెయ్యలేదు. జేసుసభలో ఆయన ఒక కురువృద్ధుడు, అంతేకాదు గురువృద్ధుడు కూడా. ఆయన దాదాపు సహస్రమాసజీవి. "వాసాంసి జీర్ణాని యథా విహాయ" అన్నట్లుగా ఫాదర్ గార్డన్ భౌతికదేహాన్ని త్యజించారు. ఆయన రెక్కలు మొలిచి తన లోకానికి తరలిపోయిన హాహాహూహూ.

ఫాదర్ గార్డన్‌గారి మృతికి కన్నీళ్లు పెట్టనివారు లేరు. సిస్టర్లు విలపించారు. ఫాదర్లు అంతర్బాష్ప నేత్రులయ్యారు. ప్రకృతి అంతా ఏడ్చింది. చెట్లూ చేమలూ మాట చెప్పాలా? ప్రకృతి ఏడ్చిందనడానికి ఆనాడు ధారాళంగా పడిన హిమ బిందువులే సాక్ష్యం. అంతేకాదు నిజంగానే జల్లుపడింది. అది దేవదూతలు కురిపించిన పూలవృష్టి ఏమో ఎవరికి తెలుసు! ఫాదర్ గార్డన్ వంటి మహామహితాత్ములు నభూతో న భవిష్యతి.

# నైపథ్యం

ఇదమన్ధమ్ తమ: కృత్స్నమ్
జాయేత భువనత్రయమ్!
యది శబ్దాహ్వయం జ్యోతి:
ఆ సంసారం న దీప్యతే!!

శబ్ద జ్యోతిని వెల్గించకపోతే ముల్లోకాలూ అంధకార బంధుర మౌతాయి. ఆ శబ్దజ్యోతిని యథాశక్తి విద్యార్థులచేత వెల్గింపజేసే ప్రయత్నమే కళాశాల పత్రికలు.

ఈ సంవత్సరం కళాశాల పత్రికకు ఒక ప్రత్యేకతను సంతరించాలని భావించాం. రాశిలోనూ, వాసిలోనూ సమగ్రతను సాధించాలని సంకల్పించాం. విద్యార్థుల రచనలకే ఎక్కువ అవకాశం ఇచ్చినప్పటికీ, అవసరాన్ని బట్టి అధ్యాపకుల రచనల్ని కూడా స్వీకరించాం. మొత్తం మీద పూర్వం కంటే ఈసంవత్సరం విద్యార్థులలో రచనాసక్తి పెరిగినట్లు రాశినిబట్టి తెలుస్తున్నది. వాసి కూడా ఫర్వాలేదు. ఇక సమగ్రత విషయమా-? నిరుత్సాహకరంగా మాత్రంలేదు.

కళాశాలలో జరిగిన ప్రత్యేకోత్సవాలపై, ప్రదర్శనలపై నివేదికలు (జేవియర్ హాస్టల్ రజతోత్సవాలు, భువన విజయంలో ఒకనాడు) అందించాం. పదవీ విరమణ చేసిన అధ్యాపకుల అధ్యాపన జీవిత విశేషాలను వివరించాం. పత్రికలు గుర్తించిన మన పరిశోధకులను సంభావించాం. వైవిధ్యాన్ని దృష్టిలో పెట్టుకొని కవితలూ, వ్యాసాలూ, రచయిత-గ్రంథ సమీక్ష, రూపకం, కథానిక, సేకరణలు, కార్టూన్లు, మొదలైన ప్రక్రియల్ని పొందుపరిచాం. అయితే కథానికా విషయంలో ఆశించినంతగా విద్యార్థులు పాల్గొనకపోవడం కొంత నిరుత్సాహకారకమైంది. ఇకముందు ఈలోటు తీరుతుందని ఆశిస్తున్నాం.

విద్యార్థులు రచనను ఒక పవిత్రకార్యంగా భావించాలి. అంతేగాదు భాషా విషయంలో తగిన జాగరూకత వహించాలి. గ్రంథ చౌర్యానికి పాల్పడడం మంచిదికాదు. వచ్చిన రచనల్నిబట్టి ఎక్కువమంది విద్యార్థులలో రచన అంటే కేవలం కవిత్వం అనే అపోహ ఉన్నట్లు అనిపిస్తున్నది. కానీ ఆ అభిప్రాయం సరికాదు. విమర్శనాత్మక, పరిశోధనాత్మక, విజ్ఞాన శాస్త్ర సంబంధిత రచనలు కూడా స్వీకార్యాలేనని విద్యార్థులు గుర్తించడం అభిలషణీయం.

ఇంటర్మీడియట్ విద్యార్థులనుంచి చాలా తక్కువ రచనలు వచ్చాయి. ముందు ముందు వారు సమధికోత్సాహంతో రచనలు అందిస్తారని ఆకాంక్షిస్తున్నాం. అలాగే అధ్యాపకేతర సిబ్బంది కూడా.

"విద్వానేవ విజానాతి - విద్వజ్జన పరిశ్రమమ్
న హి వంధ్యా విజానాతి - గుర్వీమ్ ప్రసవవేదనామ్"

- కిశోర్, యస్. జె.

# ఇందులో

## కవితావనం

1. ప్రయోగశాలలో "ప్రేమ"
2. నారీ జాగృతి
3. వేడుకోలు
4. నేను వ్రాస్తాను.........
5. ఎందుకు పుట్టాను.........?
6. జీవితం - క్రికెట్
7. ఓ కవీ .........!
8. జయభేరి
9. రోమియో - ఓ - రోమియో
10. నీవేలే........
11. ఎగసిన అల
12. హాస్టల్ జీవితం
13. కావ్య సుందరి
14. నాకు సైతం
15. స్నేహం
16. ప్రేమదేవత
17. నేనిక చదవను (ఇంటిబడి)
18. నిన్ను చూడాలంటే
19. అమ్మ - హాస్టల్ (గ్జేవియర్ హాస్టల్)
20. కులం
21. నిన్న - నేడు
22. సముద్రం నానేస్తం
23. స్మృత్యంజలి
24. అశ్రుతర్పణం
25. అమృత పుత్రుడు

## వ్యాసతోరణం

1. శాస్త్రీయ సాంకేతిక విజ్ఞానం - లాభనష్టాలు
2. డాక్టర్ అయ్యగారి నరసింహమూర్తి
3. మా నరసింహమూర్తి
4. జాతికి జాగృతి ఎప్పుడు?
5. బహుజన హితాయ
6. అధ్యాత్మ రామాయణము - పరిచయము
7. దేశాభివృద్ధిని ఆటంకపరుస్తున్న సంఘ విద్రోహకశక్తులు
8. శ్రీ శనగన నరసింహస్వామి

## కథావిపంచి

1. మేము నేలకింత బరువా?
2. తొందరెందుకు?

## రూపకాదర్శం

నాడు - నేడు

## సమీక్షణం

నోబెల్ సాహిత్య బహుమతి విజేత
టోనీ మారిసన్

# నివేదిక

1. జేవియరు హాస్టలు రజతోత్సవ విశేషాలు
2. భువన విజయంలో ఒకనాడు

# కలగూరగంప

1. పొడుపు కథలు
2. పద్దెనిమిది ప్రత్యేకత
3. పాపం - కాకి
4. పత్రికలు - మా పరిశోధకులు

# 'రైలో' లో





# కవితావనం

కోదమ తుమ్మెద పాటలు కొత్తవిరులు
చిలుక పలుకులు తుమ్మెద కలరవాలు
వినగ కనగను మదిలోన వేడ్కయేని
రమ్ము రమ్మిటు కవితావనమ్ము వైపు!



# ప్రయోగశాలలో "ప్రేమ"

గాజు కుప్పె లాంటి ఓ ప్రేయసీ......!!
నిన్నేమని వర్ణింతును......!?!
రబ్బరు బిరడా లాంటి నా గుండెలోని........
బున్ సెన్ ఫ్లేమ్‌లాంటి నాప్రేమ జ్వాలను నీకెలా చూపించను......?!?
'పాదరసం'లాంటి నీ ఒళ్ళు.......!
'కాన్వెక్స్ లెన్స్'లాంటి నీ కళ్ళు.....!!
'ట్యూనింగ్ ఫోర్క్' లాంటి ముక్కు.......!!!
'వాచ్ గ్లాస్' లాంటి నోరు.......!!!!
'స్టాపు వాచెస్' లాంటి చెవులు......!
'డేంజర్ లైట్' వంటి బొట్టూ....... కలిగిన ఓ సుందరీ.....!!
'మల్టీకలర్ ట్యూబ్ లైట్'లా వెలిగి పోతున్నావు.
నా ప్రేమ పీడనాన్ని కొలుచుటకు 'భారమితి' లేదు .......
నా ప్రేమ జ్వరాన్ని కొలుచుటకు 'ధర్మామీటర్' లేదు......
నేను నీ హృదయపు 'మిర్రర్' లో కన్పించుట లేదా.....?!
కన్పించక పోతే ....నీ ఊహల ' టెలిస్కోపు' లో చూడు.....
పాలు-నీరు లా మనిద్దరం కలసిపోదామంటే......
'లాక్టో మీటర్' లాంటి మీ నాన్న వేరు చేస్తాడేమో....!!!
నీవు లేని ఈ మల్లెపూల సుగంధం నాకు 'లాఫింగ్ గాస్'!
'ఆమ్ల ' యుతమైన నీ అధరాలను చుంబించడానికి... 'క్షార'యుతమైన నేను
'ఎలక్ట్రాన్' వేగంతో వస్తూంటే.......
'బాలెన్స్ పాన్స్' లాంటి నీ చేతులతో ...... నన్ను తీసి....
'బాయిలర్' లోకి విసిరేస్తావో...... 'గాజు కుప్పె' లాంటి నీలో దాచుకుంటావో......
మరి నీదే భారం.
అమృతపు ధారల్లాంటి నీ అధరపు పలుకులు నాకు చేరడానికి
పట్టే అరక్షణం ఆలస్యం - నాకు 'కాంతి సంవత్సరమే'.....!!
నా హృదయం నీ కర్పించి ఋణావేశితుణ్ణయ్యాను
నా హృదయం దోచుకుని నీవు ధనావేశితవయ్యావు
మరి ..... నీ హృదయం లో నాకు భాగమిచ్చి నన్ను తటస్థ పరుస్తావని ఆశిస్తున్నాను....

జి. ధర్మారావు
AB - 32

# నారీ జాగృతి

ఓ వీర భారత నారీ!
నీపై జరుగుచున్న అకృత్యాలను ఇంకా
సహిస్తావా?
లే, సుషుప్తి అవస్థను విడనాడు.
అక్షరజ్ఞానం కావాలి, ఆయుధ జ్ఞానం వద్దంటూ
నీవు ఉద్యమం లేవదీయి
సారా నిషేధమే కాదు, సంపూర్ణ మద్యపాన
నిషేధానికై పోరాడు.
వరకట్నపు వేలంపాటలు అంతమయ్యేలా
తిరుగుబాటు తీసుకురా
భరతమాత గుండెల్లో గునపాలను గుచ్చే
దగుల్బాజీలను ఏరిపారెయ్
కన్నెర్ర చేసి, పిడికిలి బిగించి, సివంగిలా
"దూబగుంట దుర్గమ్మ" లా విజృంభించు
ధాటిగా వెలువడే ఈ కవితా కిరణం నీలో
ఉత్తేజం కలిగించనీ, నీలో స్ఫూర్తిని పెంచనీ,
నీ సత్తా తెలిసేలా
చెదపట్టిన రాజకీయ వ్యవస్థను తగులబెట్టు.
మహాత్ముడు కలలుగన్న సమతా రాజ్య స్థాపనకై
చైతన్య సమర శంఖారావాన్ని పూరించు.
భవితవ్యానికి మానవత్వాన్ని అందించే
అనురాగ లతవి, ఆపద్బాంధవివి నీవే.....నీవే.

'క్రాంతి'
**NCP - 26.**

# వేడుకోలు

పేదవారి పెన్నిధీ !
ప్రేమతోడ బ్రోవవా!
దిక్కు లేని బిడ్డను
అక్కున నను చేర్చవా!

ఏ జన్మపు పాపమో
ఏ దేవుని శాపమో
ఇందరున్న లోకంలో
ఒంటరిగా మిగిలాను
చుట్టూరా మానవులే
'నా' అనే వారు లేరు
ఈ లోకపు ఎడారిలో
నీటి బుగ్గ నీవేనయా

కూడు లేని నా కడుపు
నక నక మంటున్నది
నీరు లేని నా నోరు
ఎండి పోతున్నది

గూడు లేని నా బ్రతుకుకు
నడి రోడ్డే నివాసము
ఎండ, వానల తేడా
తెలియదు నా తనువుకు

స్నానానికి నోచుకోని
చీదరగా నున్న దేహం
దాచుకోను చీర లేక
కడు రోతగా నున్నది

పుళ్ళన్నీ చీముతో
కుళ్ళి కంపు కొడుతున్నాయ్
తొలుస్తున్న పురుగులు
ప్రాణం తోడేస్తున్నాయ్

ఎందుకయ్యా ఈ బ్రతుకు
ఇకనైనా పిలుచుకోవా ?
కొండి గట్టి జీవిని
కడ కంటితో చూడవా ?

(ప్రేరణ : రోడ్డు ప్రక్కన పడి ఉన్న ఓ కుష్ఠురోగి)

జి.ఎ.పి. కిశోర్, ఎస్.జె.
ఆంధ్ర శాఖ

## నేను వ్రాస్తాను....

నేను వ్రాస్తాను.....!
ప్రేమ కోసం ప్రాకులాడే వారిని గూర్చికాదు
దేశం కోసం ప్రాణాలర్పించే త్యాగధనుల గూర్చి.
నేను వ్రాస్తాను......!
సంధ్యారాగం, సాయంత్రం, చల్లగాలి గూర్చి
కాదు -
ఎండకు ఎండి - వానకు తడిసే నిర్భాగ్యుల్ని
గూర్చి.
నేను వ్రాస్తాను.........!
కూటి కోసం దొంగలైన ఖైదీల గూర్చి కాదు -
ఖజానాలను కొల్లగొట్టే ఖద్దరు, కాకీలను గూర్చి
నేను వ్రాస్తాను........!

మేడ మీది పైడి బొమ్మ - అందాలను గూర్చి కాదు-
గుడిసెలోని అర్ధనగ్న అభాగ్యురాల్ని గూర్చి.
నేను వ్రాస్తాను.....!
రాతి మేడలు - రాసలీలలు గూర్చికాదు-
మురికివాడలు - కూటిగోడులు గూర్చి
నేను వ్రాస్తాను.........!
గోల్కొండల వంటి అద్భుతాల్ని గూర్చికాదు-
వాటి గోడల నీడన నిలిచే అనాథుల్ని గూర్చి
నేను వ్రాస్తాను.......-
తిండి అరగక కులికే సంపన్నుల గూర్చికాదు-
ఆకలిదప్పుల తో అలమటించే దీనుల్ని గూర్చి
నేను వ్రాస్తాను.......!

వై. రాజారావు
**AZ - 22.**

## ఎందుకు పుట్టాను...?

ఈ దేశం కర్మ భూమని
ఇక్కడ పుణ్యమూర్తులు జన్మించారని
ఈ దేశం స్త్రీని గౌరవించే దేశమని
ఈ భూమి పై వీరుల రక్తపు టేరులు పారాయని
ఇంత గొప్ప దేశంలో పుట్టినందుకు
నేనెంతో గర్వించేవాణ్ణి....... కాని.....,
రౌడీలు గూండాల వంటి కొందరు
ప్రజా ధనాన్ని కొల్లగొట్టి
తమ ఇన ప్పెట్టెల్లో నింపుకుంటూంటే.....,

అసహాయురాలైన స్త్రీ శీలానికి
నడి బజారులో వెలకడుతుంటే.....,
రక్షక భటులే భక్షకులై పోతుంటే.....,
స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరుల రక్తంతో
పునీతమైన ఈ నేలపై......
మతం పేరిట మారణహోమం జరుగుతూ
ఉంటే.....,
మతం మత్తుతో తడిసిన ఈ నేలను
చూస్తుంటే....
ఇప్పటికిప్పుడు అనిపిస్తుంది......
ఈ దేశంలో నేనెందుకు పుట్టానా అని......!!!

సి. హెచ్.ఎల్.వి. శ్రీనివాస్
**DC. 46**

# జీవితం - క్రికెట్



జీవితం అనేది ఓ క్రికెట్ ఆట
క్రికెట్ లో ప్రతి బంతి ఓ విషమ సమస్య
బంతిని వేసే ప్రతి బౌలర్ ఓ విధి
ప్రపంచంలో ప్రతి మనిషి ఓ బ్యాట్స్‌మన్
క్రికెట్ లో స్టంప్స్ మనిషి ప్రాణం
క్రికెట్ లో ప్రతి ఫీల్డర్ ఓ పోలీస్
క్రికెట్ లో ప్రతి అంపైర్ ఓ జడ్జి
జీవితం అనే క్రికెట్ ఆటలో ప్రతి బంతిని ఎదుర్కొని
డిఫెన్స్ ఆడతామో, విధి అనే బౌలర్ చేతిలో...
బౌల్డ్ అవుతామో కడదాక తెలియదు ఎవ్వరికి...
జీవితం అనే క్రికెట్ లో సెంచరీలు కొట్టబోయి
క్లీన్‌బౌల్డ్ (చనిపోవడం)అవుతారు కొందరు.
సమస్యా పరిష్కార ప్రయత్నంలో తప్పటడుగు వేసి
రనౌట్ అవుతారు మరి కొందరు.
తెలియని తప్పు చేసి ఎల్.బి.డబ్ల్యు అవుతారు మరి కొందరు
తప్పులెన్నో చేసి పోలీసుల చేతిలో చిక్కినట్లు
క్యాచ్ అవుట్ అవుతారు.మరెందరో
చివరకు ఈ జీవితం అనే క్రికెట్ ఆటలో ప్రతి సమస్యను
ఎదుర్కొంటూ... డిఫెన్స్ ఆడి సెంచరీలు సాధిస్తామో!
డక్ అవుట్ అవుతామో తెలియదు ఎవ్వరికి..
అందుకే... ఈ జీవితమే ఓ-క్రికెట్...

బడె త్రినాథ రావు
**(MSW)**

# ఓ కవీ...!

ఓ కవీ.....
నీవు చెప్పే మాటలన్నీ నీలోనూ ఉండాలోయ్!
హృదయంలో దాచిన మర్మాలను వెలికిదీయవోయ్!
మెదలు తున్న స్వార్థాన్ని మెడబట్టి గెంటవోయ్!
బండ బారిన గుండె నుండి భారాన్ని దించవోయ్ !
బడుగు వర్గ జీవులకు బాటసారివి నీవోయీ
బందిపోటు దొంగలకు కత్తిపోటు నీవోయీ
భరతమాత పుత్రులకు భాగ్యంబు నీవోయీ....

యమ్. సాలమన్ రంజీవ్
ఎమ్.ఎస్.డబ్ల్యు - 1
యమ్. విజేత
ఎమ్.ఎస్.డబ్ల్యు -9

# జయభేరి

యువతీ యువకుల్లారా
రండీ.... రారండీ........
సమ సమాజ నిర్మాణములో
చేయూత నివ్వండీ          యువతీ యువకుల్లారా......!

ఎక్కడ చూసినా అశాంతి రేఖలు
ప్రబలు చున్న ఈ తరుణంలో
సమతా మమతలను పెంపొందించి
నడుం బిగించి ముందుకు రండీ-యువతీయువకుల్లారా....

అక్షర జ్యోతిని వెలిగించాలి
లోకజ్ఞానము పెంచాలి
కాని పనులను చేయువారిని
పీచమణచి మర్దించాలి
అపుడే దేశం బాగుపడునురా-యువతీ యువకుల్లారా...

దేశంలో వరకట్న పిశాచం
రోజు రోజుకూ రాజుకొంటున్నది
యువతే ముందుకు రావాలి
దానిని తిప్పి కొట్టాలి
ఆదర్శంగా నిలవాలి -యువతీ యువకుల్లారా.........

జీవన పథాన్ని పెంచండీ
జాతి గౌరవం నిలుపండి
తరతరాల దేశ చరిత్రకు
జీవం పోయండీ - యువతీ యువకుల్లారా.......

ఒకే తాటిపై అందరూ నిలచిన
సాధ్యం కానిది ఏదండీ....!
జయభేరిని మ్రోగించండీ....!
జయప్రదంగా పయనించండి - యువతీ యువకుల్లారా......

డా: ఎస్. అప్పన్న
రీడర్-వృక్ష శాస్త్ర విభాగం.

# రోమియో - ఓ - రోమియో

రంగు రంగుల చొక్కాను వేసి
రంగు మారిన పాంటులో త్రోసి
టక్కు చేసి షూ వేసి
ఒంటినిండా సెంటుకొట్టి
కళ్లకేమో నల్ల అద్దాలు పెట్టి
మెడలో గిల్ట్ గోల్డ్ చైను కట్టి
పాంటు జేబులో 'కీ -చైను' పెట్టి
జడ వేయాలనిపించేట్టు
భుజాల దాకా జుట్టు చుట్టి
మూతి మీద మీసాన్ని తీసి
"ఆఫ్టర్ షేవ్ లోషన్ని" పూసి
బృహన్నలావతారం ఎత్తి
బయల్దేరాడు ఓ -రోమియో
ఒకళ్ళా? ఇద్దరా?

ఊరంతా జూలియట్లంటూ
సిగరెట్లు మీద సిగరెట్లూది
లీటర్ల కొద్దీ పెట్రోలు తాగి
నాన్న జేబుకు చిల్లెట్టి
బడ్డీ కొట్లో అప్పెట్టి
చదువును అటకెక్కించి
పుస్తకాలకు బేరం పెట్టి
తిరిగిన వీధులే తిరుగుతూ
అర్ధరాత్రి ఇంటికి చేరుతూ
హిపోక్రసీకి మారు పేరైన నిన్ను ......
కాలిలో ముల్లులా
కంటిలో నలుసులా
కిడ్నీలో రాయిలా
ద్వేషిస్తారోయి నేటి ఆడపిల్లలు !!!

వై.వి. రామకృష్ణ
**DML - 15.**

# నీవేలే...

ప్రియతమా ........!
మరుమల్లెల నాహృదయంలో
మకరందానివి - నీవేలే....!
ఏకాంతపు నా బ్రతుకు పడవకు
తెర చాపవు - నీవేలే....!
బేలవోయిన నా కను సన్నలలో
వెలుగు రేఖవు - నీవేలే....!
అంధకారపు నా హృదయకుహరంలో
మెరిసే తారవు - నీవేలే ...!
మూగవోయిన నా మనసులో
మౌన రాగానివి - నీవేలే....!
మొద్దు బారిన నా మెదడులో
మధుర స్మృతివి - నీవేలే....!
ఆవిరైన నా కన్నీటి కడలిలో
పన్నీటి బిందువు - నీవేలే....!
మోడు వారే నా జీవన వనంలో
విరిసే మధుర సుమానివి - నీవేలే....!
ప్రేమ నిండిన నా తనువులో
ప్రతి అణువు - నీవేలే....!
ఆగిపోతున్న నా ఊపిరిలో
తుది శ్వాసవు - నీవేలే....! నీవేలే....!

కె. రాజా రవీంద్ర బాబు
**డి.ఇ.హెచ్ - 30.**

# ఎగసిన అల

ఉవ్వెత్తున ఎగసి పడిందొక అల
కీకారణ్యపు కోనల నుండి
అలు పెరుగని అలజడులనుండి
సింహం జూలు విదల్చింది.
దూబ గుంటలో దుమ్ము రేగింది
నెల్లూరు వెల్లువై పొంగింది
తెలుగు పడుచుల పద ఘట్టనలలో
ఆంధ్ర దేశపు నలుదిక్కులను తాకింది.
చరిత్ర పుటలనే మరపించే
మహోద్యమానికి నాంది అది
అలు పెరుగని అతివల
ఒంటరి పోరుకు శ్రీకారమది.
కటిక దారిద్ర్యం నుండి - కన్నీటి కడలి నుండి
రిక్షా పుల్లన్న నుండి - రాళ్ళ రామన్న నుండి
కష్టించే శ్రామికుని నుండి - శ్రమ పంచేకర్తవుల నుండి
హింసించే భర్తల నుండి - సహనమున్న భార్యల నుండి
తాళి నమ్మే త్రాష్టుని నుండి - తాళిని త్రెంపే భ్రష్టుని నుండి
భగ భగ మండే బాధా సర్పదష్టుల మాతల నుండి
శ్వేత పతాకం ఆయుధమై ఎగసింది సారా పోరాటం
ఒక ఝూన్సీగా - ఒక ఇందిరగా
రజియాగా - జిజియాగా
ఉద్యమకారిణి గా - ఉత్తమ గృహిణిగా
ఉదయించిన ఊపిరి వ్యర్థం కాబోదు.
అన్నం పెట్టిడి చేతులే ఆగ్రహించాయి
ప్రేమను పంచే మనసులే మందు పొందు వద్దన్నాయి
దీనితో
ప్రభుత్వం దిగి వచ్చింది - ప్రజలను మురిపించింది
మహమ్మారి 'సారా' నిషేధానికి నడుము కట్టింది.
'ఆంధ్ర' కీర్తి పతాకలు భారత ఖండాన రెపరెప లాడాయి
భరత మాతముద్దు బిడ్డలు 'ఆంధ్ర వనితల' విజయమిది!

M. Mariyadas, M.Sc
Lecturer in Mathematics
Andhra Loyola College VIJAYAWADA

ఓ. శ్రీనివాస్,
NP 54

# హాస్టల్ జీవితం...

హాస్టల్ జీవితం ఒక వరం,
దానిలో జీవించడం ఒక సమరం,
ఆస్వాదించే వాళ్ళకు అది మధురం
ఆనందించని వాళ్ళకు అది నరకం
మధురానుభూతుల వెల్లువలో
సంతోషాన్ని అనుభవిస్తూ
వసంత పూవులా వికసిస్తూ
ఆకాశంలో నక్షత్రంలా ప్రకాశిస్తూ
నింగిలోని పక్షుల్లా విహరిస్తూ
నీటిలోని చేపలా పయనిస్తూ
హాస్టల్ జీవితం అనే నదిని ఈదడంలో
ఉన్న ఆనందం, అనుభూతి -
అనుభవైకవేద్యం
అనుక్షణం ఆప్యాయతల్ని అందిస్తూ....
ప్రతిక్షణం విద్యాబుద్ధులు నేర్చుకుంటూ....
జీవించడం తెలుసుకుంటూ....
జీవితం అనే నావలో పయనిస్తూ....
విద్యనే చుక్కాని గా చేసుకొని,
మనమే నావికులమై
గమ్యం అనే తీరాన్ని చేరడంలో ఉన్న
ఆనందం వివరించడం ఎవరి తరం.....?

వి. అనిల్ కుమార్
**AZ 43.**

# కావ్య సుందరి

నా ఊహల ఊపిరిలో
కలల కదలికలో
మెదిలింది నా ముంగిట
నా కలల కావ్య మంజరి.

విశ్వనాథ వారి ఊహకు జీవం పోసి
కాళిదాసుని కలానికి కదలిక నేర్పి
నండూరి వారి భావాలకు ప్రాణం పోసి
నిలిచింది నా ఎదుట తానొక దివ్య తేజమై.

కరుణశ్రీ 'పుష్ప విలాపా' నికి విలాసాన్ని కూర్చి
తిలక్ రచనల్లో తానే అమృతమై కురిసి
వెరసి శ్రీ శ్రీ కవితల్లో అభినవ రూపం గా నిలిచి
చేరింది నా చెంత తానొక అద్భుత భావనయై.

జె. ఝాన్సీ రాణి
**AB - 31**

# నాకు సైతం

ఎత్తయిన కట్టడాలతో
విజ్ఞులైన ఉపాధ్యాయులతో
ఆదరిస్తున్న ఆంధ్ర లొయోలా !
వర్ణించలేను నీచరితను
చెప్పలేను నీ ఘనతను
చిన్నవాడిని, మనసున్న వాడిని
లోకం మెచ్చే విద్యార్థిగా తీర్చు దిద్దుతున్నావు
దైవ స్ఫూర్తి తో
పాషాణహృదయుణ్ణిమనీషిగ మార్చుతున్నావు
అజ్ఞానిని విజ్ఞానిని గాచేస్తున్నావు
కల్ప తరువుల సమక్షాన,
నీ కమ్మనైన ఒడి లో సేద దీరుస్తున్నావు
పిల్లగాలి దొంతరలు అలవోకగా
తాకునప్పటి నా అనుభవం మరపురానిది
యాంత్రికంగా నేను నిన్ను వీడినా
నా మనఃఫలకం పై ఎప్పుడూ నీవు
కదులుతూ, మెదులుతూ ఉంటావు
ఆంధ్రావళికి గర్వకారణం నీవు
చెందదా అది నాకు సైతం?

డి. బాలకరుణ కుమార్,
**AP 38**

# స్నేహం

నేస్తం.......!

మన స్నేహాన్ని గూర్చి నా అభిప్రాయాన్ని చెప్పమన్నావు సూటిగా
విర బూసిన సిరిమల్లెలతో పోల్చుదామంటే ఆ పరిమళం ఒక్క రోజు.
నిండు చందమామతో పోల్చుదామంటే ఆ చంద్రకాంతి పదిహేనురోజులే.
వసంత మాసంతో పోల్చు దామంటే ఆ వెంటే నేనున్నానంటూ గ్రీష్మం.
శరత్ కాలంలోని వెన్నెలతో పోల్చుదామంటే ఆ వెనుకే శిశిరం చూస్తుంది సగర్వంగా.
నింగిని మెరసే మెరుపుతో పోల్చుదామంటే వెను వెంటనే కబళిస్తుంది పిడుగు.
సంగీతంతో పోల్చు దామంటే స్వరాలన్నీ వెదకినా దొరకలేదు స్నేహరాగం.
అందుకే నా ప్రియ నేస్తం ...! నేను నిర్వచిస్తున్నా.......
ఏ ఉపమానాలకూ అందని అరుదైన ఉపమేయము మన స్నేహమని.

కె. మాధవీలత
ఎమ్.ఎ. సోషల్ వర్క్ విభాగము.

# నేనిక చదవను (ఇంటి బడి)

"ఎందుకు చెబుతున్నానో విను
వ్యక్తి వ్యవస్థ కుళ్ళి నై...."
'నేన్నమ్మను..... నా పుస్తకాల్లో అలా లేదు
పంతుళ్ళు మాకలా చెప్పలా :'
"నే చెబితే వినకపోతే ఎలా ?
నీతో తిరిగే వాళ్ళు మన వాళ్ళుకారు !"
'ఆమాట మా పుస్తకాల్లో లేదుగా
నాతో ఉన్న వాళ్ళంతా నా వాళ్ళే :'
"నే చెప్పేదీ అదేకదరా
వాళ్ళు 'ఉన్న' వాళ్ళుకారు!"
'మాకా తేడా లేదు - అంతా కలిసే
పార్టీకెళ్ళాం....
మేమంతా ఒక్కటే:'
"ఎట్లవుతారురా ?
వాళ్ళు మన 'పార్టీ' వాళ్ళుకారు!"
'నువెపుడూ ఇంతే
నీమతం నీదే:'
"నేననేదీ అదే కదరా
వాళ్ళదీ మన మతం కాదు!"
'ఏపుస్తకాల్లో లేనివీ
నీ మస్తిష్కం లోనే ఉంటాయా?'
"ఔను !"
'అయితే నా కెందుకీ చదువులు?
నేనిక చదవను :'

కె. చంద్రమోహన్
ఆంగ్ల శాఖ.

# ప్రేమ దేవత

నాలోని ప్రతి అణువు
ఉత్తుంగ తరంగమై ఎగసి పడే వేళ
సన్న జాజి పూలు మంచు బిందువులతో
ఊసులాడే వేళ
జగమంతా వెలుగులతో
మేల్కొని పులకరించిన వేళ
పసివాడి పసిడి నగవులు
ఆహ్లాదంగా పలకరించిన వేళ....
నీకై నేనెదురుచూస్తాను.
సంధ్యాకాలపు చిరుచీకట్లు
ఆవరించిన వేళ
గోరింకలకై చిలుకలు
మౌనంగా ఎదురుచూసే వేళ
ఆలోచనలతో నా తల
భారమై ...... వంచిన వేళ
ప్రళయ ప్రభంజనాలతో
వాడిన పూలు విలపించిన వేళ
నీకై నే పలవరిస్తాను, కలవరిస్తాను.
కురులన్నీ పేలవంగా జారిపడిన వేళ
చెట్లన్నీ మోడువారి ఎండిపోయే వేళ
కొత్త కాలం పూర్తయ్యి చేలన్నీ బీడువారిన వేళ
సంధ్యాకాలపు భానుడు ఎర్రబడిన వేళ
నీకై నే వేచి ఉంటాను, కాచి ఉంటాను.

ఎస్.వి.వి.యస్.రాజగోపాలరావు,
MAL - 16

# నిన్ను చూడాలంటే

నిన్ను చూడాలని పించింది
రెక్కలు కట్టుకొని వాలదామనుకున్నాను
కానీ పక్షులు నాతో పోట్లాడాయి
చిఱుతను వేగం అప్పడి గాను
సారీ బ్రదర్ పనుందంది.
గాలిని సహాయం కోసం అర్ధించాను
మొహం తప్పించింది
నిశ్శబ్దం నీ రెండలా ఉండగా
ఎండుటాకులా రాలి పడుతున్న నామనసు
కోరిక తీరక మనసు మారక
నిస్తేజంగా మిగిలింది.
కోరిక ఎండ మావిగా మారింది
ఐనా నా మనసు నిండా ఉన్న
నిన్ను చూడాలంటే
ఊహల పల్లకీలు, భావాలనావలు
ఎందుకు చెలీ......!

ఒక్క క్షణం కళ్ళు మూసుకుంటే చాలదూ.......!

వై. వి. రామకృష్ణ
**DML - 15**

# అమ్మ - హాస్టల్
## (గ్జేవియర్ హాస్టల్)

రజతోత్స వానికి రంగులు దిద్దుకుంది
రయంబున సునామంబు పొందింది.
క్యాతలిక్ హాస్టల్‌గా గాంచింది పేరు
మా మంచి అమ్మ ! మా హాస్టలమ్మ.

అమ్మ లాంటి మా హాస్టలమ్మ
కాంక్షిస్తుంది మా అభ్యున్నతిని
వీడమంటుంది దుర్వ్యసనాలను
వీడకంటుంది వినయ మార్గాన్ని.

హాస్టల్ కాదిది - అమ్మ వంటిది
అమ్మంటున్నానని ఆశ్చర్య పోకండి
అందుకు కారణం : అదిచ్చే ఆదరణ,
అమృతమైన ప్రేమాను రాగాలు.

అహర్నిశలు అభయ హస్తాన్నిస్తుంది
ఆలోచనా సరళిలో తోడ్పాటునిస్తుంది
అదిచ్చే ఆదరణకి అంతులేనే లేదు
అందుకే అంటున్నా ....'అమ్మ'అని.

టి.వి. సత్యనారాయణ
బి.ఎ. రెండవ సంవత్సరం.

# కులం

సోదరా!
ఏమిటీ కులం?
ఎక్కడిదీ కిలం?
కులాల ఊబిలో
కూరుకు పోతున్నావ్
ఇకనైనా తెలుసుకో
అందరిదీ ఒకే కులమని
అది మానవ కులమని
మధ్యలో వచ్చిన కులం
మధ్యలోనే మడియాలి
మనమంతా ఒక్కటే
జగమంతా ఒక్కటే.

ఎన్. సురేష్‌బాబు
**NET - 6**

# నిన్న - నేడు

నిన్న-
ఉగ్గుపాలతో తల్లి నిన్ను పెంచె
ఊసులెన్నో చెవిలో ఊదె
కంటికి రెప్పలా కాచి రక్షించె
కాలు సేతులు నీవు కదలించు దాక
సంధ్యా వేళ చందమామను చూపి
కొసరి కొసరి గోరు ముద్దలు తినిపించె
గొప్పవాడవు నీవు కావాలని కోరి
తప్పటడుగులు వేస్తే తప్పదు ప్రమాదమని
చేయిపట్టి అల్లన నడక నీకు నేర్పె
జిలిబిలి మాటలు నీవు పలుక జూచి
కన్నమ్మ కంట కనిపించె కమ్మని కాంతి
నేడు-
నేస్తమా!
శూన్య దృక్కులతో ఏంచూస్తున్నావ్?
ప్రశ్న పత్రాన్ని ఏదో ప్రశ్నిస్తున్నావు కదూ
నిమిషాలు గడచి గంట దగ్గరపడినా కలం కదలదేమి?
కసిగా ప్రశ్నలవంక కళ్లార్పకుండా చూస్తున్నావా?
ప్రక్క ప్రక్క కలాలు సాగుతూ ఉంటే
పదే పదే భారంగా నిట్టూరుస్తున్నావా?
తలపట్టుకొని సమాధాన పత్రావళిని
సారెకు సవరిస్తున్నావా?

డా. వి. గోపాలరెడ్డి
(ఆంధ్రశాఖ)

# సముద్రం నానేస్తం

అమ్మ చేతిని పట్టుకుని
తప్పటడుగులు వేసుకుంటూ వచ్చినప్పుడు
నీ దేహాన్ని పరచావు
తెల్లని పాలనురగై
అమ్మ పాదాల మెట్టెలనుతాకి
పులకించి పోయావు
కేరింతలు కొడుతూ
నాన్నతో ఆడుకొంటున్నప్పుడు
నాతో పాటు ఉప్పొంగి పోయావు
బుల్లి బుల్లి చేతులతో
పిచ్చుక గూళ్లు కట్టుకుని మురిసిపోవటానికి
ఇసుకరేణువుల నిచ్చావు
ప్రియురాలితో
సంధ్యలు పంచుకుంటున్నప్పుడు
చల్లగాలులు కానుకగా ఇచ్చావు
కష్టాలకు భయపడవద్దని
గాంభీర్యాన్ని నేర్పావు
జీవితానికి ఆలంబన కరువై
నీలో ఐక్యమౌదామను కున్నప్పుడు
పడమర నీ గమ్యం కాదని
నాలో సుడి గుండాలున్నా
ఆనందాన్ని పంచడం లేదా అని
హితవు చెప్పావు
తూరుపు వైపు నడిపించావు
అందుకే నిన్ను మించిన
నేస్తం లేదంటున్నాను !

పి. ఎం. సుందరరావు
లైబ్రరీ అసిస్టెంట్

# "స్మృత్యంజలి"

ఒంటరి నక్షత్రాన్ని తోడు తీసుకుని భయంకరమైన చలిలోకి అంతర్ధానమయ్యాడు.
అభిమానులను ఒంటరి వాళ్ళను చేసి అయిష్టం గానే సుందర స్వప్నాల స్వర్గలో కాలకి వెళ్ళాడు.
ఆనాడు సెలయేరులు నిశ్శబ్దంగా పారాయి, విమానాశ్రయాలు ఎడారులయినాయి.
తెల్లటి మంచు పొగవలె క్రమ్ము కున్నందున అంతా అగమ్య గోచరమయింది.
ఇదేమీ పట్టని లోకం ఎటువంటి మార్పు లేకుండా తనదైన దారిలో సాగిపోతుంది.
ప్రకృతి స్పందించలేదు, వరుణుడు కరుణించలేదు.

ఏమీ జరగనట్లు సామాన్య మానవుడు తన పనిలో నిమగ్నమయినాడు.
ఆకలి బ్రతుకుకు అలవాటు పడిన పేదవాడు .
తన జీవితంలో 'సుఖాలెక్కడి విలే' అని సరిపెట్టుకుని
కష్టాలకే అలవాటు పడినట్లున్నాడు.

"ఓ మేఘమా ! ఆగిపో.....
అను రాగమనే పన్నీటిని పంచి ఇచ్చిన జీవనవాహిని,
చల్లని మనసున్న మహోన్నత మనీషి మనకిక లేడు "
అంటే జాలి చూపలేదు
సముద్రాలు ఉప్పొంగ లేదు
భూగర్భము ముక్కలవ్వ లేదు.

కానీ......
అతని ఆరాధకులు మాత్రము
"మా బ్రతుకుకు వెలుగై
జీవించుమన్న మా మొరను ఆలకించక వెళ్ళావు " అని రోదించారు
"మా ప్రియ మిత్రుడెక్కడని"?
కరిగిపోయే వెన్నెల్ని, ఉదయించే సూర్యుణ్ణి ప్రశ్నించారు
చివరకు.......
"చక్కని పుష్పగుచ్ఛం లాంటి కవిత్వం లోనే దాగియున్నాడు
అదే మాకు స్ఫూర్తి"...... అని
విజయ గర్వం పొందారు.
(డబ్ల్యు. బి. ఏట్స్ జ్ఞాపకార్థంగా)

ఉషా ప్రవీణ (ఎమ్.ఏ) ఇంగ్లీషు



# అశ్రుతర్పణం

* ఓ యాంత్రిక మనుష్యులారా !!
ప్రేమంటే నిజమైన అర్థం తెలియక
డబ్బే సర్వస్వం అని, దానితో ప్రపంచాన్నే
జయించగలమని, భ్రమపడుతున్న
అజ్ఞానులారా ! ఇకనైనా మేల్కొనండి !

* ఆప్యాయతానురాగాలకై అలమటిస్తూ,
అంతరంగంలో మథన పడుతూ,
ఆత్మ హత్యలకు పాల్పడుతున్న,
అమాయకులను చూసైనా కళ్ళు తెరువండి!

* ఎదుటి వ్యక్తి అంతరంగాన్ని గుర్తించి,
ఆపదలయందు సహకారం అందించి,
ఆనందపు జల్లులు కురిపించే, అమృత
అస్త్రం ప్రేమ యని గుర్తించేదెప్పుడు ?

* ప్రాపంచిక సుఖాలే పరమావధియని,
నైతిక విలువలు విడనాడి,
నిర్లజ్జగా జీవిస్తున్న, ఓ నరుడా!
ప్రేమతో నీ హృదయం స్పందించేదెప్పుడు?

* సకల సమస్యలకు ప్రేమ ఔషధమని,
ఆత్మీయతానురాగాలులేని జీవితం
పూలు లేని ఉద్యానవనంతో సమానం,
అని నీవు గ్రహించేదెప్పుడు ?

* చంద్ర మండలం పై అడుగిడామని,
ఎవరెస్ట్‌ను అధిరోహించామని,
సంబర పడే, ఓ అల్పసంతోషి!!
నీవు ప్రేమ శిఖరం అధిరోహించేదెప్పుడు?

* ప్రపంచ శాంతి కావాలని
నినదించే శాంతి కాముకులారా !
ప్రేమానురాగాలు లేకుంటే
మనుగడ కష్టం అని కూడ నినదించండి !!

* ఓ పెద్దలారా ! మేధావులారా!!
మన శ్శాంతి ఇవ్వలేని ఈ సంపదలు,
చదువులు మాకు వద్దు అంటున్న
పసి మనసుల ఆవేదన ఆలకించండి !

* మాకు వద్దు సుఖ సంపదలు
మాకు కావాలి ప్రేమానురాగాలు
అంటున్న
నగేష్ ఘోష కాస్త ఆలకించండి.

* మనకు గుణ పాఠం నేర్పడానికి
దైవం పంపిన సందేశం నగేష్
ఆ సందేశం పాటించనినాడు
మనమందరం మూర్ఖులం ! రాక్షసులం !!

* నగేష్ ఆత్మ సాక్షిగా, మనమందరం
ప్రేమ, ఆప్యాయత, అనురాగం విశ్వమంతా
వ్యాప్తి చేస్తామని ప్రతిజ్ఞ చేద్దాం
ఇప్పుడే, ఇక్కడే. అదే మనం అతనికి
సగౌరవంగా అర్పించే అశ్రుతర్పణం.

(అకస్మాత్తుగా మనందరికీ దూరం
అయిన నగేష్ ఆత్మకు శాంతి కలిగించాలని
భగవంతుణ్ణి ప్రార్థిస్తూ.)

వి. వేణు గోపాల రెడ్డి
**NZ 20.**



# అమృతపుత్రుడు

ఎవ్వాని [illegible] మవ్వంపు చిఱునవ్వు, వెలది వెన్నెల చాయ విరిసి మెఱసె
ఎవడు సేవా ధర్మ సవనాన క్రొవ్వువత్తి, కరణి అల్లల్లన కరగి పోయె
తను దాను ప్రేమించు కొను మాడ్కి నెవ్వాడు, పొరుగు వానిని కూర్మి పొంగ జూచె
ఎవనితో నాస్తికుండెలమి ప్రార్థన సేయ, ధరణి చివ్వున నీటి ధార చిమ్మె
    ఇపుడు విలసిల్లు నయ్యారె నెవని పేర, విజయవాటిక అరు శాఖ్య వింతనగరు
    శ్రీ సభాసభ్యు ఆశయసిద్ధిశాలి, దలతు పూజ్యుని అరు శాంకు ధన్యచరితు.

ముప్పది యేండ్ల పైని ఇరు మూళ్లగు ఏడులు దాటి పోయెగా
ఇప్పటి కాంధ్ర దేశమున ఈవు పదంబులుమోపి కాని ఒ
క్కపు ఏడు పుట్టినిల్లు ద్రవిడావని జూడగ బోవ వంచు వి
న్న పు ఏడు నివ్వెఱంపడక అంజలిసేయక యుంటశక్యమే ?

భోగమున కంటె త్యాగమ్ము పూజ్యమేని, నీతి అవినీతి కంటె అనింద్య మేని
సోమరులకంటె కర్మఠుల్ స్తుత్యులేని, పరము ప్రాపింప నీ కంటె పాత్రుడెవడు ?

దేవసేవ కొఱకు దేశసేవ కొఱకు, స్వాదు జీవితమును మీదుకట్టి
అలసి పోయినావొ అరుశార్య ! మొన మొన్న, విశ్రమించినావు వీరమౌళి !

క్షితిలో పెక్కురు జీవన్మృతులేమఱి వారి దడవ నేటికి నీవో
మృతుడయ్యు దీనజనముల మతులన్ జీవింతు వింక మహితయశస్వీ !

తీర్పు దివస మందు దేవుని కుడిప్రక్క
నిలుచు వారితోడ నిలుతుగాక !
దొరకు గాక నీకు నిరవధికమ్ముగా
స్వర్గసుఖము లెల్ల శాశ్వతముగ !

(పదిహేను సంవత్సరాల పాటు మన కళాశాలలో
మెస్ మేనేజర్, ప్రాక్యురేటర్ మొదలగు పదవులను
అంకిత భావంతో నిర్వహించి, అరుశ్ నగర్
నిర్మాణానికి మూలస్తంభమై నిలచి **16.1.1994** న
పరమ పదించిన బ్రదర్ సూసై ఆరుశ్, యస్. జె. కు అంజలిఘటిస్తూ....)

శనగన నరసింహస్వామి
ఆంధ్రశాఖాధిపతి.

# వ్యాసతోరణం

శ్రీకరమ్ములు మామిడి ఆకులవిగో
నడుమ నడుమను క్రొవ్విరి నవ్వులివిగో
ద్వారమున వ్రేలు నదె - వ్యాసతోరణమ్ము
స్వాగతము మంజు మధు వేళ సరసహృదయ!

# శాస్త్రీయ సాంకేతిక విజ్ఞానం - లాభనష్టాలు

- జి. ధర్మారావు

ప్రతిక్షణం పోటీతో .. ప్రతి నిమిషం కక్షలతో కార్పణ్యాలతో .. అదే సమయంలో బంధాలతో.. అనుబంధాలతో మునిగిపోయే మన నవీన ప్రపంచాన్ని..మానవజాతిని శాసిస్తున్నది శాస్త్రీయాభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానం. ప్రపంచంలో శాస్త్రీయాభివృద్ధి ఏనాడో ప్రారంభమయింది. ఆది మానవుడు నిప్పును తయారుచేయడంతో అంకురార్పణ జరిగిన ఈ విజ్ఞాన శాస్త్రం. .. ఆటంబాంబు, కంప్యూటర్, రోబోట్ మొ॥ వాటితో ఆగకుండా .. ఇంకా పరుగులు తీస్తున్నది.

ఇంత విజ్ఞానాన్ని సాధించిన మానవుడు ఆ విజ్ఞానాన్ని ప్రపంచాభివృద్ధికే వినియోగిస్తున్నాడా? అంటే .. లేదు ... తను వృద్ధి చెందించిన విజ్ఞానంతో తానే నామరూపాల్లేకుండా నాశనమయ్యే పరిస్థితులు సృష్టించుకుంటున్నాడు. ఈ శాస్త్రీయాభివృద్ధిని సమీక్షిస్తే .. వైద్య శాస్త్రంలో .. టెస్ట్‌ట్యూబ్ బేబీల ద్వారా సృష్టికి ప్రతిసృష్టి జరుపుతున్నారు. బిడ్డ పుట్టక ముందే తల్లి గర్భంలోని శిశువు ఆడ - మగ చెప్పే స్థితి కూడా వచ్చింది. ఈ మధ్య కాలంలో భ్రూణహత్యలు ఎక్కువయ్యాయి. ఇది ఎంత అమానుషం? ఆ బిడ్డ ఎవరో ముందుగా తెలియడం వల్లనే ఈ హత్యలు జరుగుతున్నాయి.

మానవ జాతిని సామూహికంగా కబళించే .. ఎయిడ్స్, కాన్సర్, హృద్రోగము వంటి భయంకర వ్యాధులకు విశిష్టమయిన మందులు తయారుచేసిన శాస్త్రవేత్తలు భయంకరమయిన విషాలను కూడా కనిపెడుతున్నారు. (ఉదా : పొటాషియం సైనేడ్) అది వారి తప్పు కాదు. దాన్ని ఉపయోగించడంలోని లోపమది.

పావురాల ద్వారా లేఖలు పంపే రోజులు పోయి, బట్వాడా ద్వారా పంపే రోజులు పోయి, తూర్పు నుండి పడమరకు కేవలం సెకన్ల వ్యవధిలో సమాచారం అందుతుందీ అంటే .. ఇది శాస్త్రాభివృద్ధికి తొలిమెట్టు మాత్రమే... టెలిఫోన్లు, టి.విలు, వైర్‌లెస్ ఫోన్లు, ... ఇలా అన్ని ప్రాంతాల ప్రజల సంఘీభావానికి, కమ్యూనికేషన్ గ్యాప్ పూడ్చడానికి ఎంతో ఉపకారకములయినవి. దురదృష్టవశాత్తూ మానవుడు అవసరార్థం దానిని ఇంకో విధంగా ఉపయోగించుకుంటున్నాడు ఉదా : టెలిఫోన్ ట్యాపింగ్.

'రక్షణ' విషయానికి వస్తే రాతి ఆయుధాలు పోయి, లోహపు ఆయుధాలు పోయి .. కేవలం బటన్ నొక్కితే సర్వ ప్రపంచం నాశనమయ్యే ఆయుధాలు వచ్చాయి. .. కొన్ని వేల మైళ్ళ దూరం వరకూ ... శక్తిని పంపగలిగే తుపాకులు కూడా ఉన్నాయిప్పుడు. విజ్ఞానాభివృద్ధి దృష్ట్యా ఇది మహోన్నత విజయం. ... కానీ.... ఈ ఆయుధాలను జాతి రక్షణకు ఉపయోగిస్తే హర్షణీయమే..

మానవజాతి భయపడుతున్నది యుద్ధానికే..విజ్ఞాన శాస్త్రం యుద్ధాలను సృష్టించలేదు ... ఆ విజ్ఞాన శాస్త్ర ఫలితాలను మనమే దుర్వినియోగ పరచుకొని యుద్ధాలు చేస్తున్నాం. విజ్ఞాన రంగంలో మరొక ఉన్నత విజయం అణు విచ్ఛిత్తి. మరో ప్రపంచాన్ని తయారు చేయగల అణుశక్తితో .. మహమ్మారులయిన కాన్సర్, కుష్ఠు మొ॥గు వ్యాధులను సునాయాసంగా నయం చేయవచ్చు. మరి ఈ అణుశక్తిని సరయిన పద్ధతిలో వినియోగించకుండా .. మానవజాతి వినాశనానికి దారితీసే అణుబాంబులను తయారుచేశారు.

అంతరిక్షం విషయంలో .. ఉపగ్రహాలు పంపి, చంద్రమండలం జయించి .. ఇతర గ్రహాలకు పంపి విశ్వమానవుడై నిలిచి, మానవ కీర్తి పతాకం అన్ని చోట్లా ఎగురవేశాడు. కానీ ఈ మధ్యే తెలిసిన విషయం, అమెరికా తాను పంపుతున్న శాటిలైట్లలో బాంబులు అమర్చిందని, మరి దీనిలో అంతరార్థం ఏమిటి? ఈ విధంగా .... విజ్ఞానం సాధించిన మానవుడు కొన్ని విషయాలలో మాత్రం అనాగరికుడుగానే మిగిలిపోతున్నాడు.

విద్యారంగంలో కూడా గణనీయమయిన అభివృద్ధిని సాధించినదీ విజ్ఞానశాస్త్రం .. టీచర్లు కాకుండా కేవలం కంప్యూటర్‌ద్వారానే పిల్లలకు విద్యాబోధన జరిగే వీలు కల్గింది. చదివే విషయాన్ని స్వయంగా తిలకించి బోధపరచుకునే

వీలుంది. రోబోట్ కనిపెట్టడం ద్వారా మానవుడు తనకు ప్రతిరూపాన్ని తయారుచేశాడు. మరి అన్ని పనులూ రోబోట్ చేస్తే .. ఒక శతాబ్దం తరువాత మానవుడికి కాళ్ళూ, చేతులూ, మెదడూ ఉండకపోవచ్చు. ఎందుకంటే .. ఉపయుక్త - నిరుపయుక్త సిద్ధాంతం ప్రకారం ఉపయోగించని అవయవాలు కాలక్రమేణా మాయమవుతాయి. మరి మానవుడు తన జాతిని తానే నిర్మూలించుకుంటున్నాడు... తన విజ్ఞానంతో.

పారిశ్రామికంగా శాస్త్రీయాభివృద్ధి ఎంతో జరిగింది. కొన్ని వందల మనుష్యులు చేసే పని కేవలం ఒక మీట నొక్కితే జరుగుతుంది. అన్ని వనరులను ఉపయోగించుకొనే ప్రయత్నంలో సముద్ర అంతర్భాగాల నుండీ పెట్రోలు, సహజ వాయువులు తీస్తున్నాడు. వీటివల్ల ఆర్థికంగా ప్రపంచం ముందుకు పోతున్నది. అదే సమయంలో అమూల్యమయిన, అపారమయిన జలజీవరాశి నాశనమయిపోతున్నది.

ఈ విధంగా మానవుడు ఎంతగా శాస్త్రాన్ని అభివృద్ధి చేస్తున్నాడో అంతే వేగంగా నాశనానికి దగ్గరవుతున్నాడు. హిరోషిమా, నాగసాకిలలో అణుబాంబు వలన జరిగిన నాశనం మానవజాతి సిగ్గుతో తలవంచాల్సినది. ఆ సమయంలో విడుదలయిన రేడియేషన్ ఫలితంగా నేటికీ గర్భంలోని శిశువుకు అంగవైకల్యం వస్తున్నది.

అయితే శాస్త్రజ్ఞులదా ఈ తప్పు అంటే ఎంతమాత్రం కాదు. వారేమీ వినాశనాన్ని తలంచి ఇలాంటివి చేయరు మనమే దానిని ఉపయోగించే రీతిలో ఘోరమయిన తప్పటడుగులు వేశాము. శాస్త్రవేత్తలు కూడా తమ ప్రయోగాల ఫలితం ముున్ముందు ఏ విధంగా పరిణమించవచ్చో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి.

నూత్న వినూత్న ప్రపంచాన్ని తయారు చేస్తున్న ఈ చిన్ని మెదడు మానవ జాతికి చిన్నతనం కాకూడదు. ఒక్క మాటలో చెప్పాలంటే "మూడవ ప్రపంచ యుద్ధమే కనుక సంభవించిందీ అంటే నాలుగవ ప్రపంచ యుద్ధం బరిసెలతోను, రాళ్ళతోను వంటి ఆటవిక రీతిలో జరుగుతుంది," అన్న ఐన్‌స్టీన్ మాటలు వాస్తవానికి దగ్గరగా ఉన్నాయి. దీనిని అర్థం చేసుకోగల్గితే సర్వ మానవ సౌభ్రాత్రం చేరువలోకి వచ్చినట్లే.

కాలంతో మనమూ పయనించాలన్న దృక్పథం మారిపోయి కాలం కంటే .. వేగంగా పయనించాలన్న తపనతో నాటి ఆదిమానవుడి నుంచి నేటి రోబోట్ వరకూ విస్తరించిన మానవుల విజ్ఞానం ఇకనయినా కళ్ళు తెరచి మనం తీసుకున్న గోతిలో మనమే పడకుండా జాగ్రత్తపడాలి. మనం తయారుచేసుకున్న ఈ సాంకేతిక పరికరాలు మనం మన సేవకుల్లా ఉపయోగించుకోవాలి గానీ మన ఉనికినే ప్రశ్నించి, మనల్నే శాసించే యజమానులుగా తయారయ్యే వీలు కల్పించకూడదు.

సర్వ మానవ సౌభ్రాత్రాన్ని కాంక్షించే ఏ దేశమయినా ఈ విషయాన్ని దృష్టిలోఉంచుకొని జాతి పురోగతికి తోడ్పడగలదని ఆశిద్దాం.

❀ ❀ ❀

> దేవుణ్ణి విశ్వసించని శాస్త్రవిజ్ఞానమూ, శాస్త్రవిజ్ఞానాన్ని
> విస్మరించే మతమూ హానికరాలు
>
> \- ఐన్‌స్టీన్

# మా నరసింహమూర్తి

శనగన నరసింహస్వామి

**ఆంధ్ర శాఖాధిపతి**

ఆంధ్ర లొయోలా కళాశాలలో ఆంధ్ర శాఖలో 1958 నుండి 1993 వరకూ అంటే ముప్పై అయిదేండ్లు అధ్యాపకునిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన శ్రీ అయ్యగారి నరసింహమూర్తి నాకు భీమవరం కళాశాలలో సతీర్థుడు. విద్యాబుద్ధితో నిత్య విద్యార్థిగా శ్రమించి సహవ్రతులకు ఆదర్శప్రాయుడైన ఉపాధ్యాయుడు. కళాశాల గ్రంధాలయాన్ని చక్కగా ఉపయోగించుకొన్న గురువులలో శ్రీ మూర్తి మొదట పేర్కోదగినవాడు. గొప్ప పొదుపరి. ఉత్తమ కుటుంబి. అదృష్టశాలి. రచయిత. శ్రోతలను అలరించే 'ఆమని వచ్చెను ఈవేళ' ( అభిరామవసంతం) అనే పాట అయ్యగారి కృతమే. శ్రీ మూర్తి రచించిన పద్యాలు, పరిశోధన వ్యాసాలు వివిధ పత్రికలలో ప్రచురితాలు.

శ్రీ నరసింహమూర్తి హితోపదేష్టగా, శ్రేయోభిలాషిగా, మిత్రుడుగా విద్యార్థిలోకానికి అత్యంత సన్నిహితుడు కావటం అందరికీ తెలిసినదే. శ్రీ మూర్తి అంతేవాసులకు చదువదగిన పుస్తకాలు బహుమతులుగా ఇచ్చి, ధన సహాయం చేసి ప్రోత్సహించటం నాకు తెలుసు. శ్రీ మూర్తి జీవితంలో ఎలాంటి సమస్య ఎదురైనా తొణకని బెణకని ధీరుడు. మానధనుడైన మా సుహృన్మణి ఉత్తర జీవితం సుఖోత్తరంగా సాగాలని ఆశిస్తున్నాను.

# డాక్టర్ అయ్యగారి నరసింహమూర్తి

డాక్టర్ చల్లా శ్రీరామచంద్రమూర్తి

ఆంధ్రశాఖ

డాక్టర్ అయ్యగారి నరసింహమూర్తిగారి జననం 30-11-1935. ఆంధ్ర విశ్వకళా పరిషత్తు నుండి B.A.(ఆనర్సు) తెలుగు డిగ్రీ పొందిన వెంటనే 1-7-58వ తేదీన ఆంధ్ర లొయోలా కళాశాల తెలుగు శాఖలో చేరారు. పూనె విశ్వ విద్యాలయం భాషా శాస్త్ర శాఖలో పరిశోధక విద్యార్థిగా (Ph.D. కై) చేరి, తాను శోధించిన అంశాలను ఆంగ్ల భాషలో సమర్పించిన దిట్ట నరసింహమూర్తిగారు. దీని ఫలితమే 25-3-79వ తేదీన ఆ విశ్వవిద్యాలయం ఈయనకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (Ph.D.) డిగ్రీ ప్రదానం చేయడం.

విద్యార్థులపై అవ్యాజమైన ప్రేమానురాగాలను చూపిస్తూ వారి వ్రాత దోషాలను సవరిస్తూ నిర్దిష్ట శైలి పెంపొందించుకొనుటలో వారికి తోడ్పడ్డారు. విద్యార్థులతో ప్రత్యక్ష పరిచయాన్ని పెంచుకొనుటతో పాటు వారి జ్ఞానాభివృద్ధికి ఇతోధిక కృషి చేశారు.

రాజమండ్రి నుండి వెలువడుచున్న 'సమాలోచన' అనే సాహితీ పక్షపత్రిక; హైదరాబాదు నుండి వెలువడుచున్న 'తెలుగు'అనే వైజ్ఞానిక మాసపత్రికల వంటివి నరసింహమూర్తి గారి వ్యాసాలకు చోటిచ్చి తమ విజ్ఞత చాటుకున్నవి. అందమయిన తెలుగు పదములతో గానానుకూలమయిన శైలితో పాటలను కూర్చుటలోను ఈయన సమర్థులు.

విద్యార్థుల సమాధాన పత్రములను దిద్దుట వీరికి సరదా. ఛాత్రుల శబ్ద దోషములు సరిచేసి విలువైన సూచనలు, హెచ్చరికలు, ఆశీస్సులు అందజేసెడి ఖ్యాతి ఈయనకే దక్కినది. అవధాన కవుల సమస్యాపూరణల్ని సేకరించి, విద్యార్థులకు బోధించి వారిలో సాహిత్యాభిలాషను పెంపొందింపజేసినారు.

కాలగమన పరిస్థితుల వలన పదవీ విరమణ నొందిన నరసింహమూర్తిగారు ప్రస్తుతము చాటు కవిత్వముపై ప్రత్యేకదృష్టిని సారించిరి. ఆరంభించిన పని నెరవేరునంతవరకు అవిశ్రాంత పోరాటము సల్పుట ధీరుని లక్షణము. కావున ఈ చాటు పద్య సంపద పై అమూల్యమైన గ్రంధమును రచించుటకు నరసింహమూర్తి గారికి సకల శక్తులు సమకూర్చవలెనని భగవంతుని ప్రార్థించుచున్నాను.

# జాతికి జాగృతి ఎప్పుడు?

జి. సాంబయ్య
బి.ఎ. తృతీయ సంవత్సరం

శాంతి సహనాలతో విశ్రాంతి మయ జీవితం గడపడంభారతీయ సంప్రదాయం. పూర్వజన్మ, పునర్జన్మల గురించి, సృష్టి రహస్యం గురించి ఎడతెగని ఆలోచనలతో సతమతమవుతూ శారీరక శ్రమకు దూరంగా బతికిన మహర్షులు మనకు ఆరాధ్యులు. వాళ్ళ మేధా సంపత్తిని కీర్తించి సరిపెట్టుకొంటాం. కాబట్టి తెలివి తేటల విషయంలో మనం పోటీపడం. ఇక కనిపించేది శరీర శ్రమ లేకుండా ఏ చెట్టు కిందో గుట్ట మీదో ముక్కు మూసుకుని, యితరులిచ్చే భిక్షం తిని బతకడం. ఇది మనకు ఆదర్శమయిపోయింది. "అభ్యాగతస్స్వయంవిష్ణు:" వంటి మాటలు విన్నాం. బిచ్చగాడు దేవునితో సమానమనుకున్నాం. బిచ్చమెత్తే శివుడు మన త్రిమూర్తుల్లో ఒకడు. ఆయనకు 'ఆది భిక్షువు' అని పేరు. ప్రపంచం మొత్తంలో భిక్షాటన అనే పవిత్ర వృత్తిని సృష్టించిన జాతి మనదొక్కటే. ఒళ్ళు వంచి పనిచేయడం గౌరవప్రదం కాదు, అనే భావన మనలో కొందరిది. అసలు పనిచేయడమే మన ఒంటికి పడదు. ఈ విషయంలో మనతో పోటీపడగల మరో దేశం లేదు. కాబట్టి మనం ప్రపంచ విజేతలం. ఉన్నవాడు లేనివానికింత బిచ్చం పెడితే మోక్షం పొందుతాడనేది మంచి మాట. లేనివాడు శ్రమించి పనిచేయాలంటే భారతీయ సమాజంలో అనేక అడ్డంకులున్నాయి. పనిచేయటానికి అనేక అడ్డంకులున్నాయి. గొప్పింటివాళ్ళు తిని కూర్చోవలసిందే. బడుగు వాళ్ళు మాత్రమే పనిచేయాలి. అయితే ఇటీవలి కాలంలో తరతరాలుగా బానిసలుగా పనిచేసినవాళ్ళు కూడా 'ఇంకానా ఇకపై సాగదు' అని గర్జించడం మొదలుపెట్టారు.

మన దేశంలో అనేక మతాలుండటమే కాక, దేవతలు, బాబాలు, ఉన్నారు. పండుగలున్నాయి. పండుగనాడు ఇతర దినాల్లో మాదిరిగా పనిచేయరాదన్న సంకల్ప బలముంది. ఒక్క ప్రభుత్వ కార్యాలయాల్లోనే సాలుకు సగం కాలం పని జరగదు. పాఠశాలలు సగం రోజులు పనిచేస్తే చాలునని ప్రజలూ, ప్రభుత్వాలు, సరిపెట్టుకున్నా, ఆ పని రోజుల్లో కూడా సమ్మెలు, బందులూ, ధర్నాలు వంటి వంకలతో కార్యాలయాలు, కళాశాలలు పని చేయడం లేదు.

జపానులో కార్మికులు తమ పని పూర్తి చేసిన తరువాత తమకు జరిగిన, జరుగుతున్న అన్యాయాలకు నిరసనగా మరికొన్ని గంటలపాటు శ్రమించి ఉత్పత్తులను పెంచుతున్నారంటే "తెలివి తేటలు లేనివారు అంతకన్నా ఏం చేయగలర"ని ఈసడించేవాళ్ళు బోలెడుమంది. ప్రపంచ యుద్ధంలో సర్వం ధ్వంసమైన పాశ్చాత్య దేశాల వాళ్ళే గాక మలేషియా, ఇండోనేషియా, వంటి దేశాల వాళ్ళు కూడా శ్రమించి తమ దేశాలను పునర్నిర్మించుకొని సంపన్నులయినారంటే "ఎదుటి వాళ్ళను చూసి ఈర్ష్యపడడం సత్సంప్రదాయం కాదనే వాళ్ళు అసంఖ్యాకులు. మన దేశం సస్యశ్యామలం, శ్రమించకుండానే సంపద సృష్టించగలం. అదీగాక మనకు అప్పు పుట్టించడం తెలుసు. అలా కుదరనప్పుడు అప్పటి సంగతి ఆలోచిద్దామనే దూ(దు)రాలోచన చేసేవాళ్ళకు కొదవేం లేదు.

శ్రమించడంలో పోటిపడటం తప్పదని నేటి రాజకీయ, ఆర్థిక పరిస్థితులు సూచిస్తున్నాయి. పని చేయకపోతే బ్రతుకు దుర్భరం కావడమే గాక అసలు బ్రతకడమే అసాధ్యమని ప్రపంచ పరిణామాలు హెచ్చరిస్తున్నాయి. కాబట్టి, ఇష్టమున్నా, లేకపోయినా, శక్తి ఉన్నా లేకపోయినా శ్రమించక తప్పదు. యుగ యుగాలుగా, తర తరాలుగా, నరనరాల్లో జీర్ణించిన సోమరితనం జాతినీ, దేశాన్నీ నిర్వీర్యం చేసింది - చేస్తున్నది. ఇక ముందు చేస్తుంది. మళ్ళీ ఏ శ్రమశీల విదేశీయుల పాదఘట్టనల క్రిందో నలుగుతూ బానిస బ్రతుకు బతకాలనే ఆకాంక్ష లేకపోతే, శ్రమించి, పోటీపడి, సుఖజీవనం గడపటానికి మానసికంగా, శారీరకంగా సిద్ధపడక తప్పదు. లేదా భావి శూన్యం, వర్తమానం దుర్భరం. భారతీయులందరూ పూర్వ పద్ధతులను మార్చుకొని శ్రమను గౌరవించడం, ఆరాధించడం మొదలుపెట్టకపోతే ఆత్మ హత్యా సదృశమైన దారిద్ర్య దు:ఖాల్లో అతలాకుతలమవుతారు. ఈ విషయాలను గ్రహించిన నాడే జాతికి జాగృతి.

# బహుజన హితాయ .....

శనగన నరసింహస్వామి
ఆంధ్ర శాఖాధిపతి

ఆంధ్ర లొయోలా కళాశాలకు అనుబద్ధమైన జేవియరు హాస్టలు రజతోత్సవం జరుపుకొంటున్నదనే శుభవార్త విని, పుట్టుపూర్వోత్తరాలు తెలిసిన వారు ఎంతో ఆనందిస్తారు. ఒక విద్యా సంస్థ పాతికేండ్లుగా కొనసాగటం ఆశ్చర్యపడదగింది కాకపోవచ్చు కాని కళాశాలకు చెందిన హాస్టలు అవిచ్ఛిన్నంగా నవనవోన్మేషంగా వర్ధిల్లుతూ నిండు జవ్వనాన్ని ప్రాపించి, వయస్సుకు తగ్గ వన్నె చిన్నెలు సంతరించు కోవటమనేది సామాన్య విషయమా?

ఆంధ్రప్రదేశ్‌లో కావలసినన్ని కళాశాలలు లేక పోలేదు. కాని హాస్టలు వసతి ఉన్న కళాశాలలను వ్రేళ్లపై లెక్కింపవచ్చు. వాటిలో కనిష్ఠికాధిష్ఠిత ఖ్యాతికి అర్హమైనది ఆంధ్రలొయోలా కళాశాల అంటే వాస్తవమే కాని స్తవం కాదు. పూర్వకాలంలో అన్నంపెట్టి విద్య గరపే విద్యా సంస్థలు ఉండేవి. వాటిని గురుకులాలు అనేవారు. లొయోలా విద్యా సంస్థలను అధునాతన గురుకులాలుగా పేర్కొనవచ్చు. అన్ని దానాలకంటే అన్నదానమూ, విద్యా దానమూ గొప్పవని ప్రాచీనుల నమ్మకం.

జేవియరు హాస్టలుకు ఒక విశిష్టత ఉన్నది. ఈ హాస్టలులో ఉండి చదువుకొనే వటువులు అన్ని విధాలా వెనుకబడిన వర్గాలకు చెందినవారు. అటువంటి పేద పిల్లలను కళాశాలలో చేర్చుకొని, ఆపై హాస్టలులో చోటిచ్చి అన్నం పెట్టి విద్యా దానం చేసే ఈ కళాశాల యాజమాన్యం పవిత్ర లక్ష్యాన్ని శ్రమ తెలిసిన వారు మాత్రమే గుర్తించగలుగుతారు. 'విద్వానేవ విజానాతి విద్వజ్జన పరిశ్రమమ్-" అన్న సూక్తిని లక్షణేన ఈ సందర్భానికి అన్వయించుకోవచ్చు.

బహు భద్రంగా, నిర్నిద్రంగా, నిర్నిమేషంగా, అనన్యసాధ్యంగా హాస్టలు నడపటం అనేది ఒక్క జేసు సభ సభ్యులకు మాత్రమే చెల్లు. బహు జనుల హితం కోసము, బహుజనుల సుఖం కోసము నేల నాలుగు చెరగులా అంటే దుర్గమములూ, దుష్ప్రవేశములూ అయిన కొండలలోకీ, కోనలలోకీ పచ్చి నెత్తురు త్రాగే మానవ రూప రాక్షసుల మధ్యకు కూడా, సాహసంతో దూసుకుపోయి ఎన్నో గొప్ప పనులు చేపట్టి జగదాశ్చర్యకరంగా సాధించటంలో వీరికి వీరే సాటి. వీరు సంకల్ప సిద్ధులు. ఈ కార్యశూరుల కృషి వర్ణించాలంటే మాటలకూ అందదు, మనస్సులకూ అందదు. జేసు సభ సభ్యులు దీక్షాత్రయాన్ని (బ్రహ్మచర్యం, దారిద్ర్యం, విధేయత) ఐచ్ఛికంగా స్వీకరించి మతి లభింపని మధుర జీవితాన్ని దేవసేవకు దేశసేవకు మీదు కడుతున్నారు అనే సత్యం గ్రహించగలిగిన వారు వారికి దోసిలి ఒగ్గకుండా ఉండటం సాధ్యమా?

ఇంతకు మించిన త్యాగం ఏముంటుందో నా బుద్ధికి తోచదు. వీడు నావాడు, వీడు పరాయివాడు అనే భేద భావం అల్పబుద్ధులకుమాత్రమే ఉంటుంది. ఉదార మనస్కులకేమో ప్రపంచమంతా సొంత కుటుంబమే. (అయం నిజ: పరోవేతి గణనాలఘు చేతసామ్, ఉదార చరితానాం తు వసుధైవ కుటుంబకమ్॥) అనే ఆర్యోక్తి జేసు సభ సభ్యులకు సర్వథా అన్వయిస్తుంది అని అంటే అత్యుక్తి కాదు. సహజోక్తి.

జేవియరు హాస్టలుకు ఇంతవరకు వార్డెనులుగా ఉండిన వారంతా తదభివృద్ధికి అహర్నిశలూ శ్రమించినవారే. వారిలో వార్డెనుకు ఉండవలసిన సర్వ లక్షణాలు మూర్తీభవించిన మనీషి ఫాదరు కోయిపురం. ఫాదరు కోయిపురం సత్త్వ గుణ ప్రధానుడు (కణ్వ మహర్షి). కాని గుండె బలం కలవాడు. ఫాదర్ కోయిపురానికి కోపం రావడం నేనెప్పుడూ చూడలేదు. ఆయన విద్యార్థి వత్సలుడు. విద్యార్థి మిత్రుడు అంటే ఇంకా బాగుంటుందేమో. ఆయన తన ఆఫీసు గదికి ఎప్పుడూ తాళం వేసే వారు కాదట! ఉదాహరణకు ఫాదర్ కోయపురాన్ని ప్రస్తావించాను. వార్డెనులు అందరూ తాదృశులే. కాకపోతే హాస్టలు ఒక్క నిమిషమైనా నిరాటంకంగా సాగుతుందా?

జేవియరు హాస్టలులో ఉండి తదనంతరం ఎన్నో రంగాలలో పైకి వచ్చిన విద్యార్థులు ఎందరో! స్టువర్టుపురం వారి పిల్లలు ఈ హాస్టల్లో ఉండటం నాకు తెలుసు. చిరంజీవి రామకృష్ణ వారిలో ఒకడు. మారిషస్ త్యాగరాజు నాయుడు సోకప్పుడు ఒకప్పుడు ఈ హాస్టలులోనే ఉండి చరితార్థుడైనట్లు నాకు గుర్తు. వైద్య విద్యలో గిరిశిఖరమెక్కిన డాక్టర్ గోపీనాథ్ యమ్.డి,డి.యమ్. ఇక్కడే తన ఉజ్వల జీవితానికి పునాది వేసుకొన్నాడు. వర్ధమాన కవి దేవదాసు బెర్నార్డ్ రాజు (అరుణశ్రీ) ఈ హాస్టలులో ఉన్నవాడే. ఇక్కడే ఉండి ఆపై ఐ.యే.యస్‌లూ, ఐ.పి.యస్ ఆఫీసరులూ అయిన వారు ఎందరో ఉన్నారు.

ఆంధ్ర దేశం నలు దెసల నుంచే కాదు. భారత వర్షం నలుగడల నుంచీ అస్సాము అడవుల నుంచీ చోటా నాగపూర్ కొండల నుంచీ, విదేశాల నుంచీ వచ్చి జేవియర్ల హాస్టలులో ఉండి విద్య నభ్యసించిన వారు ఇదివరకూ ఉన్నారు. ఇప్పుడూ ఉన్నారు.

హాస్టలు వార్డెనుగా విధి నిర్వహణ మాటలు కాదు. అది కత్తి మీది సాము. వాన వచ్చినా, వరద వచ్చినా గాలి వచ్చినా దూళి వచ్చినా కరెంటు ఉన్నా లేకపోయినా హాస్టలు సాగవలసిందే కదా.

ఒక్క పూట భోజనం అందించలేకపోయినా ఎంత గొడవ! వేళ తప్పకుండా విద్యార్థులకు భోజనం సిద్ధం చేయించటానికి ఎంత దీక్ష, ఎంత దక్షత ఎంత క్రమశిక్షణ ఉండాలి! పైగా విద్యార్థులంతా ఒక్కలా ఉండరు. భిన్నభిన్న మనస్తత్వాలు కలిగిన వాళ్లు ఉంటారు. వారందరినీ వేయి కళ్ళతో కనిపెట్టుతూ ఉండాలి. వార్డెనుగారు విద్యార్థులకు మరీ చనువు ఇవ్వకూడదు. అలా అని మరీ కఠినంగా ఉండకూడదు. చనువుగా ఉంటే క్రమశిక్షణ శశవిషాణం. మరీ కఠినంగా ఉంటే అసలుకే మోసం. విద్యార్థులు భయ కంపితులైపోతారు. ఒక్క మాటలో చెప్పాలంటే హాస్టలు ఇంటిని మరపించాలి. యావజ్జీవితం విద్యార్థిని ఒక మధుర స్మృతిగా వెంటాడాలి. ఇదంతా నెరవేరాలంటే వార్డెను గారికి ఎంతో సహనం, లోకజ్ఞత, భూతదయ, దైవభక్తి, పట్టుదల ఉండాలి.

వార్డెను గారికి ఎన్ని సమస్యలు! ఎన్ని బాధ్యతలు! ప్రతి క్షణమూ నెత్తి బొప్పి కడుతుంది. తల్లి దండ్రులు పిల్లలను హాస్టలులో చేర్పించి చేతులు దులుపుకొంటారు. ఇక తమ పిల్లల గురించి పట్టించుకోరు. వార్డెనుగారే పట్టించుకోవాలి. "స పితా పితరస్తాసాం, కేవలం జన్మహేతవః। ప్రజానాం వినయాధానాత్ రక్షణాత్ భరణాదపి॥ విద్యార్థులను సన్మార్గంలో పెట్టటం, ఆపన్నివారణం (రోగాది సమస్యలను నివారించటం) అన్న పానాదులతో పోషించటం వార్డెనుగారి పని.

జేవియరు హాస్టలు విద్యార్థులు యుగయుగాలుగా ఎన్నో విధాలుగా అణగారిపోయిన వర్గాలకుచెందిన వారే కావచ్చు. కాని ప్రతిభా దరిద్రులు మాత్రం కాదు. విద్యలో కానివ్వండి, ఆటలలో కానివ్వండి, సంగీతాది లలిత కళలలో కానివ్వండి, ప్రోత్సహించే వారుంటే, చేయూత ఇచ్చే వారుంటే తమ ప్రజ్ఞను నిరూపించి ఓహో ! అనిపించుకోగలరనేది నాకు అనుభవ సిద్ధమైన సత్యం. ప్రతిభ దైవదత్తం. దానికి కుల మతాలతో పనిలేదు. అది ఎవరిని వరిస్తుందో ఎవరు చెప్పగలరు? ఏ పుట్టలో ఏ పామున్నదో! 'నను వరించిన శారద లేచిపోవునే' అని కవి పాదుషా జాషువా విసరిన సవాలు ఈ సందర్భంలో స్మర్తవ్యం. గానమూ, కవనమూ, నటనమూ, నర్తనమూ దేనిలోనయినా సరే వారిది పై చేయి. యుగయుగాలుగా తరతరాలుగా వారిలో నిద్రాణంగా ఉన్న శక్తులు మేలుకొనటానికి దోహదం చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను ఎన్నింటినో కనులారా చూశాను. చాంగుబళా! అని ఆనందాశ్రువులతో అభినందించాను.

సుందరమైన హాస్టలు భవనం, రాజ భోజనశాలను తలపించే భోజనశాల, భవనం ముందు కనువిందు చేసే రకరకాల వృక్షాలు, వాటి నడుమ పరిశుభ్రమైన క్రీడాస్థలం, ఆరోగ్యాన్ని పెంచే పవన కిశోర విహారాలు, ధ్వని కలుషితం కాని పరిసరాలు. అటు చూస్తే సముత్తుంగ కళాశాల భవనాలు, ఇటు చూస్తే తంజావూరు పుస్తక భాండాగారాన్ని జ్ఞప్తికి ఎలయించే నాలుగంతస్తుల గ్రంథాలయ భవనం. నిరవకాశులు అసూయపడే సువర్ణావకాశం! అటువంటి అవకాశం ఎంతమందికి లభిస్తుంది?

*"ఇద మంధం తమ: కృత్స్నం జాయేత భువనత్రయం!*
*యది శబ్దాహ్వయం జ్యోతి:ఆ సంసారంన దీప్యతే॥*

విద్యాజ్యోతి వెల్గింపబడకపోతే ఈ ప్రపంచమంతా ఏనాడో అంధకార బంధురమై ఉండేది. జేసు సభ సభ్యులు చిమ్మ చీకటిలో విద్యాజ్యోతి వెల్గించారు. ఆ వెలుగు బాటలో నడుస్తున్న బాటసారులే విద్యార్థి చిరంజీవులు. వారి గమ్యం మహోజ్వలం. అస్తు!

# అధ్యాత్మ రామాయణము - పరిచయము

-డాక్టర్. సి. హెచ్, శ్రీ రామచంద్రమూర్తి
ఆంధ్ర శాఖ

శ్రీమద్రామాయణమును రచించి దేవదేవుడైన శ్రీరాముని తత్త్వమును "ఆత్మానం మానుషం మన్యే ... "" అను రీతిని నిగూఢముగ వాల్మీకి మానవాళికి చాటినాడు. ఇందు రావణాదులకు రాముని యందు మానవ మాత్రుడను భావము ఉన్నట్లు గోచరించును. యథార్థ స్వరూపము గోప్యమైనది కావున రామాదుల పరతత్త్వము నిఖిల లోకములకు సుగమముగా తెలియజేయవలెననెడి తపనకు రూపకల్పనమే అధ్యాత్మ రామాయణము. ఇందు రామాదుల యథార్థ స్వరూపము ప్రకాశమొనరింపబడినది. ఇవ్విధముగ రామాయణ కృతి ఆకృతి దాల్చినది. వాల్మీకి రామాయణమునకు వలె ఇది కూడ ఉత్తరకాండ గణనతో సప్త కాండలు కలదిగా వర్ధిల్లుచున్నది. అరువది యైదు సర్గలతో నాలుగు వేలకు పైగా శ్లోకములు కలిగి ఉన్నది.

## 1 పేరును గూర్చిన చర్చ

అధి + ఆత్మ అధ్యాత్మ లేక ఆధ్యాత్మ. ఈ అధ్యాత్మ పదమును తద్ధిత రూపముగ చెప్పవచ్చును. ఆత్మని లేక ఆత్మన: అధ్యాత్మమ్. అనగా ఆత్మకు సంబంధించినది, ఆత్మ విషయమైనది అని అర్థము. ఆత్మ పరమైనదని భావము. రామస్య అయనమ్-రామాయనమ్ అని కాగా సంస్కృత వ్యాకరణ శాస్త్ర విధిచే ణత్వము వచ్చి 'రామాయణమ్'[1] అగును. అనగా రామచరిత్రకు నిలయమైనదని అర్థము.

(ఆత్మానం అధికృత్య కృతం అధ్యాత్మ, అధ్యాత్మ చ తత్ రామాయణం చ అధ్యాత్మ రామాయణమ్ అని దీని వ్యుత్పత్తి.) ఆత్మను అనుసరించిన రాముని చరిత్రమును వర్ణించు గ్రంథము కాన దీనికి 'అధ్యాత్మ రామాయణ'మనెడి నామము సార్థకమగుచున్నది.

## 2. సంస్కృత అధ్యాత్మ రామాయణ కర్తృత్వము

దీని కర్తృత్వమును గూర్చి మూడు వాదములు విమర్శక లోకమున వినిపించుచున్నవి. అధ్యాత్మ రామాయణము బ్రహ్మాండ పురాణ ఉత్తర ఖండాంతర్గతము కావున దాని కర్త తత్పురాణ కర్త అగు వ్యాస భగవానుడే అని కొందరి భావన. కాని బ్రహ్మాండ పురాణ ప్రాచీన ప్రతులు ఎన్ని పరిశీలించిననూ పరశురాముని గాథ తప్ప; శ్రీ రాముని కథ యే కనిపించలేదు. వాల్మీకి, శ్రీ మద్రామాయణములో రాముని దివ్య స్వరూపమును చిత్రింపనందున ఆలోటును భర్తీ చేయుచు, శ్రీరాముని మాయామానుష విగ్రహునిగను, సీతను ప్రకృతి స్వరూపిణి గను నిరూపించుచు (వాల్మీకి) అధ్యాత్మ రామాయణమును రచించి తరించినాడని మరి కొందరి విశ్వాసము. కాని ఈ వాదమునకు అంతగా బలము కనబడుట లేదు. ఇంక మూడవది. తన దృఢ దీక్షా దక్షతతో బ్రహ్మర్షి సైతము కాగలిగిన విశ్వామిత్రుడు తన అంతేవాసి చరిత్రమును అధ్యాత్మ రామాయణ కృతిగ వినిర్మించినాడని ఇంకొందరి మతము. ప్రస్తుతము లభించుచున్న తాళపత్రాది ఆధారములను పరిశీలించినచో ఈ వాదమునకు తగిన బలము కనిపించుచున్నది. కాని వ్యాస విస్తర భీతి వలన ఇచ్చట వివరించుట సాధ్యపడదు.

## 3. కథా క్రమము - విశిష్టత

రామాయణ గాథ ఎల్లరకూ తెలిసినదే. కావున వివరణ అప్రస్తుతము. అధ్యాత్మ రామాయణ కథా క్రమము వాల్మీకము వలె నిర్మితమైననూ పాత్రల ఆలోచనా ధోరణి భిన్నమయినది. రావణాదులు సైతము తత్త్వ భావనలతో

---

1 పూర్వ పదాత్సంజ్ఞాయామ్ - రషాభ్యాం నోణ: సమాన పదే-ణత్వ విధాయక సూత్రములు

ప్రవర్తిల్లిన మహనీయులు. రచన రాశిలో కాకపోయిననూ; వాసిలో గొప్పది. కథ మిక్కిలి చురుకుగా నడచును. సీతారామ లక్ష్మణుల పాత్రల ద్వారా, ఇతరులకు తత్త్వోపదేశములు కావింపబడినవి. శ్రీ రాముని పరమాత్మ స్వరూపునిగా నిరూపించుటకు ఆయనను గూర్చి, పెక్కురు కావించిన స్తోత్రములు ఈ గ్రంథ ప్రాముఖ్యమును తెలుపుచున్నవి. ఇందలి బాల కాండ ప్రథమ సర్గము శ్రీ రామ హృదయముగ వాసికెక్కినది. ఇది సీతారామాంజనేయ సంవాద రూపమైనది. అటులనే ఉత్తర కాండము నందలి 'రామగీత' ప్రముఖముగా పేర్కొనదగినది.

శ్రీ రామ హృదయమును పరమశివుడు పార్వతికి బోధించినాడు. "రాముడు పరమాత్ముడే ఆయినచో సీతకై విలపించుట ఎందులకు"? అని ప్రశ్నించిన దాక్షాయణితో శంకరుడిట్లు తెలిపెను " సూర్యబింబము నందు చీకటి ఉండనటులే, రాముని యందు విలాపాది గుణములు లేవనియూ, అవిద్యావశులగువారికి రాముని తత్త్వము బోధపడదనియు కేవలము అజ్ఞానులు మాత్రమే విలాపాది దోషములు రాముని యందు ఆపాదించుచున్నార"నియు శంకరుడు వివరించెను. "నేను దేహము" అనెడు బుద్ధి అవిద్య అనబడును. అవిద్య సంసార హేతువు. విద్య నివృత్తి హేతువు. కావున ముముక్షువులు ఎల్లప్పుడు విద్య నెఱుగుటకే ప్రయత్నించుదురు. కామ క్రోధాదులు అంత: శత్రువులు. ముఖ్యముగ కోపమే మోక్ష ప్రాప్తికి ఆటంకదాయకము ... "[1] ఇది శ్రీరాముని ముఖత: లభించిన సందేశము.

తాను నిమ్న జాతిదాన ననియు, పైగా మహిళననియు, రాముని సేవించుటకు తనకు అర్హ త లేదనియు శబరి వాపోయినది. దానికి కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారి బంధువైన గుంటూరు సుబ్బారావు గారి పద్య రచనలో నున్న సమాధానము-

ఈ మహిపుంస్త్వము స్త్రీత్వమెంచు విశేషమ్ము కాదు
కామించు బ్రాహ్మణాధికుల కార్య విశేషమ్ము కాదు
తామెంచు బ్రహ్మచర్యాది ధర్మాశ్రమ ఘనత కాదు
మా మక సంప్రాప్తి గోరమద్భక్తియే కారణము ... 1

"నన్ను పొందుటకుభక్తియే కారణము. అంతియే కాని పురుషుడు లేక స్త్రీ యగుట కాదు. బ్రాహ్మణాది జాతులవారగుట కాని, బ్రహ్మచర్యాద్యాశ్రమ ధర్మములు పాటించుట అంతకంటే కాద'ని నాడు. భక్తికి సాధనమైన దానిని సంగ్రహముగ చెప్పుచూ" సతాం సంగతి రేవాత్ర సాధనం ప్రథమం స్మృతమ్ అని సత్సాంగత్యమునకు ప్రథమ తాంబూల మిచ్చినాడు. ఇటుల ఇందలి వైశిష్ట్యమును అన్నిచోట్లను విశ్లేషింపవచ్చును.

## 4. రావణుని నిజస్వరూపము

లోకమున రావణుడు దుష్టుడని ప్రతీతి. ఈ గ్రంథమును బట్టి చూచినచో రావణుడు నిజమైన తత్త్వవేత్త. రాముడు పరమాత్ముడనియు అతని చేతిలో తనకు మరణమున్నదనియు తెలిసిన జ్ఞాని, తనను రాముడు తొందరలో వధించవలెనని, అందుకు తాను ఏదేని ఒక అకార్యము చేసి వానికి కోపము తెప్పించవలెనని అతని అభిమతము. దీని ఫలితమే సీతాపహరణము. అపహరించి తెచ్చిన సీతను అశోకవనమున ఉంచి మాతృమూర్తి వలె భావించి చూడసాగెను. దూతగా వచ్చినాడని గ్రహించిన హనుమంతుని ముందు సీతను పరుష పదములతో నిందించి రాముని ఆగమనమునకై లంకేశుడు ఎదురు చూచినాడు. చివరకు కృతకృత్యుడైనాడు. ఇది రావణుని సహజ రూపము. రావణుడు మూర్ఖుడని ప్రసిద్ధి. అందులకే ఎందరు ఎన్ని విధముల తనకు హితములు గరపిననూ అన్నీ తెలిసిన వాడగుట చేత రావణుడు వానిని లక్ష్య పెట్టలేదు. ఇది వైర భక్తి. విరోధముతో భగవానుని సేవించుటయే వైరభక్తి స్వభావము. తన భాగవతమున పోతన నవ విధ భక్తులలో వైర భక్తిని గూర్చి వివరించినాడు.[3]

---

1) అరణ్య కాండ - 453. ప, 2) సంస్కృత అ.రా. అరణ్య - 10 సర్గ- 22 శ్లో.

3)శ్రీ మదాంధ్ర మహా భాగవతము - 7 స్కంధము - 14ప

## 5. వైర భక్తి భావనకు నేపథ్యము.

రావణ కుంభకర్ణులే పూర్వ జన్మమున హిరణ్యకశప హిరణ్యాక్షులు. రావణ, కుంభ కర్ణ జన్మానంతరము వీరు శిశుపాల, దంతవక్త్రులుగా జన్మించిరి. వైకుంఠము నందు ద్వారపాలకులుగానున్న జయ విజయులను వారు, మునుల శాపవశమున యీ జన్మల నందిరి. విష్ణు దర్శనమునకై వెడలుచున్న సనకాది మహర్షులను జయ విజయులు అడ్డగించిరి. అంతట క్రుద్ధులైన ఆ ఋషులు ద్వారపాలకులను "మీరు విష్ణు సేవకులయ్యును మాయందు అపరాధము చేసిరి, కావున స్వామి శత్రువు (కామ, క్రోధ, లోభము)లుండు చోట భేద దృష్టి కలిగి వసింపుడని [1] శపించిరి. తనకు ప్రతిపక్షులుగా ప్రవర్తించుచు తన చేత సంహరింపబడుదురని విష్ణువు కూడా ఈ శాపమును సమర్థించెను. కామ క్రోధ లోభములను మూడు ప్రవృత్తులకు అనుగుణముగ జయ విజయులు మూడు జన్మలనెత్తిరి. క్రోధమునకు హిరణ్యాక్ష, హిరణ్యకశిపులు, కామమునకు రావణ, కుంభకర్ణులు, లోభమునకు శిశుపాల, దంతవక్త్రులునుగా జయ విజయులు రూపు దాల్చిరి. ఈ విషయమంతయు లంకాధిపతి ఎఱిగిన వాడగుటచే రాముని నారాయణ స్వరూపునిగ " విరోధ బుద్ధ్యైవ హరిం ప్రయామి' ' 2 అని గుర్తించి ప్రవర్తించినాడు. కావున రావణుడు వైర భక్తి యుతుడైన సద్గుణ శోభితుడు.

## 6. అధ్యాత్మ రామాయణము - తెలుగు అనువాదకులు

ఆధ్యాత్మ రామాయణము తెలుగులో వివిధ ప్రక్రియలలో అనువదింపబడినది. పద్య గద్యాత్మకముగ ఎనిమిది మంది, నిర్వచనముగ ఇద్దరు, కేవల వచనము రీతిలో ఆరుగురు, ద్విపదగా ఒక్కరు, కీర్తనలుగా ఇద్దరు రచించిన గ్రంథములన్నియునేడు లభించుచున్నవి. ఇంకను అలభ్యములైన పదునేడుగురి రచనలున్నవి. దీనితో తెలుగున వివిధ ప్రక్రియలలో ఆధ్యాత్మ రామ చరితమును వ్రాసినవారు ముప్పది యారుగురగుచున్నారు.

కాలక్రమమును బట్టి వీనిలో కంచర్ల శరభన రచన మొదటిది. ఇతని శైలి రమ్యమైనది. దీనిని స్వతంత్ర రచన అనునట్లుగ తీర్చిదిద్దినాడు. చిత్ర కవిత్వపు నడక కాణాదము పెద్ద సోమయాజిశైలి, రచన స్వతంత్ర విధానం. ఇది రెండవది. పాండిత్యపు బరువున్న రచన దూర్వాసుల రామయామాత్యుని కృతి, మూడవది. ఈ కవి రచనలో బట్టుమూర్తికవితో పోటీకి దిగినట్లు కనిపించును. చదువరులకు తేలికగా అర్థమగు రచన పిశుపాటి నారాయణ శాస్త్రి, ఉప్పల నరసింహాశర్మ, బులుసు వెంకటేశ్వర్లు వంటి వారిది. వీరు ఇతరులు.

తెలుగుదేశమున రామభక్తి సార్వజనీనము. అందుచేతనే వాల్మీకి రామాయణము కన్న అధ్యాత్మ రామాయణ ప్రచారము లోకమున అతి విస్తృతము. మునిపల్లె సుబ్రహ్మణ్య కవి రచించిన అధ్యాత్మ రామాయణ కీర్తనలను తెలుగు నెలతుకలు తీరు తియ్యముగ గానము సేయుచుందురు. రేడియోలో కూడా అప్పుడప్పుడు ఈ కీర్తనలు ప్రసారమగుచున్నవి. రాముని మానవుడుగా చిత్రించిన వాల్మీకము కన్న దైవముగా రూపించిన అధ్యాత్మ రామాయణమే తెలుగు వారికి అభిమాన పాత్రమయ్యెను.

## 7. ఇతర రచనలపై అధ్యాత్మ రామాయణ ప్రభావము

ఉపనిషత్తుల సారమంతయు భగవద్గీత యందు నిబిడీకృతమైనదని వేదాంతుల విశ్వాసము. సకల ధర్మముల సారాంశమే గీతాకారుని సందేశము. భగవద్గీత యందున్న పెక్కు విషయములు దీని యందున్నవి. కాల క్రమములో ముందు రచించబడిన ఈ రామాయణ మందలి తత్త్వాంశములు గీతయందు చోటుచేసికొన్నవి. ఇంకను భాస్కర మొల్ల రామాయణములందు విశ్వనాథ వారి కల్పవృక్షమునందును ప్రస్తుత గ్రంథ ప్రభావము స్పష్టముగ కనిపించుచున్నది. తులసీదాసు హిందీలో రచించిన 'రామ చరిత మానస్', క్రీ. శ. 16వ శతాబ్ది వాడైన తుంచ్కాట్ ఎళుత్తచ్ఛన్ అను మలయాళ కవి రచించిన రామాయణమునకు మూలాధారము సంస్కృత అధ్యాత్మ రామాయణమే.

---

1) వ్యాస భాగవతము - 3 స్కంధ - 15 అ - 34శ్లో
2) సంస్కృత - అ.రా. అరణ్య - 5 స. 58-61 శ్లో

## 8. ముగింపు

వాల్మీకమునందు మానవ మాత్రుడుగా మాత్రమే ప్రత్యేకముగ నిరూపించబడిన రాముడు ప్రజలకు నేడు ఆరాధ్యుడు. కాని రాముని యందు ప్రజల హృదయములలో పరమేశ్వర భావము ప్రతిష్ఠితమైనది. దీనికి మూలము అధ్యాత్మ రామ గాథయే. ఈ భావమునకు ఇతర రామాయణానువాదకులును ప్రభావితులైరి. కావుననే సామాన్యులు సైతము రామాదులకు దేవాలయాదులు నిర్మించి దైవముగా ఆరాధించసాగిరి. ఇట్లు అధ్యాత్మ రామాయణ విశిష్టతను పేర్కొనవచ్చును.

# దేశాభివృద్ధిని ఆటంకపరుస్తున్న సంఘ విద్రోహ శక్తులు

వి. వినోద్ కుమార్

NZ - 19

దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్ అని పలికింది గురజాడ గళం. ఒక దేశంలో నివసించే మనుషుల అభివృద్ధే ఆ దేశాభివృద్ధి. ఒక దేశములో నివసించే ప్రజల జాతీయాదాయము, తలసరి ఆదాయము, జీవన ప్రమాణస్థాయి పెరగడమే ఆ దేశ ఆర్థికాభివృద్ధి. ప్రజల అభివృద్ధే ఆ దేశాభివృద్ధి.

మన దేశ అభివృద్ధిని ఎన్నో శక్తులు ఆటంకపరుస్తున్నాయి. ఆనాడు కాదు, ఈనాడు కాదు ఏనాడైనా దేశ నాశనమే తమ ధ్యేయంగా పెట్టుకున్నాయి సంఘ విద్రోహ శక్తులు.

పూర్వము భారత చరిత్ర, సంస్కృతి శోభాయమానంగా వెలుగొందాయి. కాని "రత్నగర్భ"యగు మన దేశంలో అన్నింటికంటే ఎక్కువగా విదేశీయులను ఆకర్షించినది మన దేశ సంపద. ఆ సంపదను చూచి ముచ్చట పడ్డ విదేశీయులు మన రాజుల ఐకమత్యలోపమును ఆసరాగా చేసుకొని మన కళామతల్లిని, భారతమాతను దోచుకున్నారు. అటువంటి వాటిని చూచే అన్నాడు మహాకవి శ్రీ శ్రీ

' ఏదేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం?
నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణత్వం' అని

అలనాడుచెంఘిజ్‌ఖాన్ నాదిర్‌షాలు
మధ్యకాలంలో మదమెక్కిన ఆంగ్లేయులు
ఈనాడు హర్షద్ వంటి స్వదేశీ శక్తులు
దేశాన్ని దోచుకొనడానికి ఎవరైతేనేం అన్న రీతిలో
దోచుకున్నారు దోచుకుంటున్నారు.

ఆనాడు ఆంగ్లేయులు మన దేశ సంపదను వారి దేశానికి తరలించి మనకు బానిసత్వాన్ని వరంగా ప్రసాదించారు. అందుకే "స్వాతంత్ర్య పోరాటమే మన పరమావధి కాదు" అని నెహ్రూ ప్రకటించారు. కాని అప్పటి నుంచి ఇప్పటి వరకు మన దేశం సాధించిన అభివృద్ధిని మిగిలిన దేశాలతో పోల్చి చూస్తే కనిపించేది పూజ్యం. రెండవ ప్రపంచ యుద్ధంలో సర్వనాశనమైన జపాన్ నేడు అనేక రంగాలలో వృద్ధి పొందడాన్ని మనం చూస్తున్నాము. ఇందుకు కారణం అక్కడి ప్రజలలోని దేశభక్తి, ఐకమత్యం, కష్టించి పని చేసే గుణాలు.

"నువ్వు కాదు, నేను కాదు, మనమంతా కార్మికులం" అని భావించి శ్రమించబట్టే జపనీయులు ఈనాడు ఉన్నత స్థితిలో ఉన్నారు. కాని మన దేశ ప్రజల సోమరితనం దేశాన్ని ఛిన్నాభిన్నం చేయడానికి కంకణం కట్టుకున్న సంఘ విద్రోహ శక్తులతో చేతులు కలిపి దేశాభివృద్ధిని ఆటంకపరచడమేకాకుండా, ఉన్నదానిని కూడా నాశనం చేయడానికి దోహద పడుతున్నది.

ఈ శక్తులన్నింటిలో మిక్కిలి భయంకరమైనది ఏ తీవ్రవాదమో కాదు .కేవలం మనిషిలో నిక్షిప్తమైయుండి ఎవరికీ కనపడకుండా దాగి ఉన్న స్వార్థం. ఈ స్వార్థమే మన దేశాన్ని చాలావరకు అభివృద్ధి చెందకుండా ఆపింది. స్వార్థం సంఘ విద్రోహ శక్తి ప్రత్యక్షంగా కాకపోవచ్చు కాని ఇదే ప్రజలలోని దేశభక్తిని, మంచితనాన్ని మంటగలిపింది. కొందరి రాజకీయ నాయకుల స్వార్థాన్ని ఏ రకంగా వర్ణించగలం?

ఓ వసంతమా!

నేను నిన్ను వర్ణించగలను

ఓ పవనమా.!

నిన్ను నేను సృష్టించగలను

కాని నేను వర్ణించలేనిది ఒక్కటే

అదే స్వార్థముతో నిండి యున్న రాజకీయ నాయకుల మనస్సు.

అది ఏ క్షణములో పెల్లుబుకుతుందో

ఏ క్షణములో పెచ్చరిల్లుతుందో

ఒ కుంభ సంభవా! నీవైనా ఊహించగలవా?

ఓ దేవా! ఈ లోకాన్ని సృష్టించింది నీవు

కాని ఈ లోకం పెంచి పోషిస్తున్నది నీ

ఆగర్భ శత్రువైన స్వార్థమనే రాక్షసుడిని

ఏమంటావు! ఈ ప్రజల నేమంటావు?

కేవలం ఈ స్వార్థమే తీవ్రవాదానికి ఇతర విద్రోహ శక్తులకు మూలం. అంత: శత్రువైన దాన్ని మనం వదలిపెట్టినపుడే దేశ కళ్యాణానికి శ్రీకారం చుట్టగలం. ఈ స్వార్థం కారణంగానే పంచవర్ష ప్రణాళికలందుగాని, వార్షిక ప్రణాళికలందు గాని, 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమములందుగాని అభివృద్ధిని సాధించలేకపోయాము.

మన దేశాభివృద్ధిని కుంటుపరుస్తున్న వాటిలో తీవ్రవాదం, రాజకీయ అస్థిరత్వం కూడా చాలా ముఖ్యమైనవి.

ఎక్కడ చూచినా తీవ్రవాదమే. కాశ్మీరు నుంచి కన్యాకుమారి దాకా మనుషులలో దాగి ఉన్న ఈ తీవ్రవాద భావాలు, నక్సలైట్లు, కాశ్మీరి మిలిటెంట్లు, బోడోలు, ఎల్.టి.టి.ఇ. వంటి వివిధ రూపాలలో దేశాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. 1985 నుంచి 1992 వరకు మన రాష్ట్రంలో ఆందోళనకారులు, నక్సలైట్లు తగులబెట్టిన బస్సుల సంఖ్య అసంఖ్యాకం, కలిగించిన ఆస్తి నష్టం అపారం. దీని వలన చివరకు ఇబ్బందిపడేది సామాన్య మానవుడు. ఈ తీవ్రవాదము వల్లనే కాశ్మీరు లోయల అందాలను వీక్షించడానికి వచ్చే విదేశీ యాత్రికుల సంఖ్య తగ్గింది. దానితో మన ఆదాయం కొంత తగ్గింది.

కొందరు నాయకుల అసమర్థ పాలన వలన పెల్లుబికిన అసమ్మతివాదం నానాటికి ముదురు పాకాన పడుతున్నది. ఇలాంటి అసమ్మతి వాదుల చేష్టలు తీవ్రవాదుల దుశ్చర్యలకు ఏ మాత్రం తీసిపోవు. సమ్మెలు, బందలు, రైళ్ళు, బస్సులు దగ్ధం చేయుట వంటివి దేశానికి నష్ట దాయకములే. ఇవి దేశాభివృద్ధిని దెబ్బ తీయటమే కాక సామాన్యుని బ్రతుకు దుర్భరమగునట్లు చేస్తున్నాయి. అసమర్థపాలన వల్ల మన దేశానికి రావలసినవిదేశీ పెట్టుబడులు కూడా తగ్గుతున్నాయి.

మన దేశ ఆర్థికాభివృద్ధిని కుంటు పరుస్తున్న శక్తులలో జనాభా పెరుగుదల ఇంకొకటి. జనాభా పెరుగుదలలో మన దేశం ప్రపంచంలో రెండవ స్థానాన్ని అధిగమిస్తూ మొదటి స్థానం వైపు పరుగులు పెడుతోంది. విస్తీర్ణములో ఏడవ పెద్ద

దేశమయినప్పటికీ ఉత్పత్తులలో, అభివృద్ధిలో చాలా వెనుకబడిపోయింది. జనాభా పెరుగుదల అధిక జనాభా మన సంఘ విద్రోహ శక్తి కాకపోయినా మనకున్న సమస్యలలో దానిదే అగ్రస్థానం.

మరొక ముఖ్యమైన సంఘవిద్రోహశక్తి మతతత్వం. దీనిని ఆసరాగా తీసుకొని అనేక శక్తులు దేశాన్ని అతలాకుతలం చేస్తున్నాయి - మనది లౌకిక రాజ్యం. కాని కొంతమంది ప్రోత్సాహంతో ఈ మత విద్వేషాలు చెలరేగి అనేక సంఘర్షణలు సంభవించాయి. 1947లో జరిగిన హిందూ ముస్లిం గొడవల నుంచి ఈనాటి అయోధ్య విషయం వరకు కారణం కేవలం మత విద్వేషాలు. కులాల పరంగా చూచినా మండల్ కమీషన్ సందర్భంలో అనేక అల్లర్లు సంభవించాయి.

ఒకటేమిటి దేశాభివృద్ధిని ఎన్నో ఆటంకపరుస్తున్నాయి కొన్ని మాఫియా గ్యాంగ్‌లు, చీకటి వ్యాపారము ముసుగులో ఎన్నో అక్రమాలు చేస్తూ దేశాభివృద్ధిని ఆటంకపరుస్తున్నాయి.

దేశం మనకి ఏమి ఇచ్చింది అన్నది కాకుండా దేశానికి మనం ఏమిచ్చామన్నది" ఆలోచించడమే నిజమైన దేశభక్తుడి కర్తవ్యం. కనుక ఇకనైనా మేలుకొని మానవులందరూ దేశభక్తిని కలిగి కులాతీత, మతాతీత వ్యక్తులై విశాల హృదయాన్ని పెంపొందించుకున్నప్పుడే ఈ తరహా తీవ్రవాదం నిర్మూలనమవుతుంది.

ఇకనైనా ప్రజలందరూ సంఘ విద్రోహ శక్తులను తీవ్రవాదం, స్వార్థ చింతన, మతతత్వం, స్మగ్లింగ్ మొదలయిన వాటిని రూపుమాపి మన దేశ ఆర్థిక ప్రగతికి తోడ్పడతారని ఆశిద్దాం.

## పొడుపు కథలు

సేకరణః చొప్పవరపు బాలస్వామి
**RH - 32**

1. " పిఠాపురం చిన్నవాడా ! పిట్టల వేటకాడా!
   బ్రతికున్న పిట్టను కొట్టవద్దూ, చచ్చిన పిట్టను తేనూ వద్దూ
   కూరలేకుండా రానూ వద్దూ" - అంది ఓ పడుచు తన మగనితో
   ఆయన తీసుకొచ్చింది ఏమది?
2. దిబదిబ బాదేవి రెండు, దిబ్బెక్కి చూసేవి రెండు
   ఆలకించేవి రెండు, అంది పుచ్చుకొనేవి రెండు - అవి ఏమి?
3. "ఓహోహో బాలయ్యా ! ఒళ్ళంతా ముళ్ళయ్యా! కరకర కోసుకో!
   కడుపంతా తీ .య్యా!- నేనెవరినో చెప్పవయ్యా!"
4. ఇక్కడి నుండి చూస్తే ఇనుము, దగ్గరకు పోతే గుండు
   పట్టి చూస్తే పండు - తింటే తీయగ నుండు - ఏమిటది?

**సమాధానాలుః**

1) కోడిగుడ్డు
2) కాళ్ళు, చేతులు, చెవులు, చేతులు
3) పనసపండు
4) తాటిపండు



# శ్రీ శనగన నరసింహస్వామి

డాక్టర్ గుమ్మా సాంబశివరావు, M.A., Ph.D.
తెలుగు లెక్చరర్

1959 నుంచి ట్యూటరుగా, లెక్చరరుగా, శాఖాధిపతిగా మన కళాశాల తెలుగు విభాగంలో పని చేసి పదవీ విరమణ చేయబోతున్న ప్రసిద్ధ కవులూ, హాస్య భాషణా చతురులూ శ్రీ శనగన నరసింహస్వామి గారిని గూర్చి రేఖా మాత్ర పరిచయం - వీరిని గూర్చి వ్రాయాలంటే అది ఒక పరిశోధన గ్రంథమే అవుతుంది. వ్యాస విస్తరణ భీతి వల్ల విపులంగా వ్రాయలేకపోతున్నాను.

పశ్చిమ గోదావరి జిల్లా ఉండి మండలం లోని పాములపఱ్ఱు అనే గ్రామంలో శ్రీ శనగన వీరాస్వామి, సుబ్బమ్మ దంపతులకు 10-3-1936న నరసింహస్వామి గారు జన్మించారు. వీరి విద్యాభ్యాసం ఉండి, భీమవరం, వాల్తేరు (ఆంధ్ర విశ్వవిద్యాలయం)లలో సాగింది. పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్నట్లు చిన్ననాటి నుంచే నరసింహస్వామి గారు తమ ప్రతిభా సంపత్తిని ప్రదర్శిస్తూ ఉండేవారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ విద్యార్థి సంస్థ నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో వీరు ప్రథమ బహుమతి పొందారు.

వీరు సహజ కవులని, మధుర కవులని ప్రసిద్ధి పొందారు. వీరికి కవితా ప్రతిభ సహజంగా సంక్రమించింది. అది 'తనకు రక్త నిష్ఠమైనదని' వీరు తెలియజేశారు. వీరి పెదనాన్న శ్రీ శనగన నరసదాసుగారు రామాయణ భజన కీర్తనలు, ఇతర ఛందోబద్ధమైన రచనలు చేశారు. వారి ప్రభావం నరసింహస్వామి గారి మీద బాగా ప్రసరించింది. అందుకే ఎలాంటి ఛందో గ్రంథాలు చదువుకోకుండానే పద్యాలు వ్రాయగలిగిన సమర్థతను నరసింహస్వామి గారు సంపాదించుకొన్నారు. కేవలం పది సంవత్సరాల వయసులో ఒకే ఒక తప్పుతో ఈ క్రింది కంద పద్యం వ్రాశారు.

"చిన్నపుడు మొదలిడుకొని
ఎన్నెన్నో పాపములను ఎఱుగక <u>జేసితిన్</u>
కన్నకుమారుని తప్పులు
మన్నింపుము రామచంద్ర! మానవనాథా!"

- పద్యాన్ని గమనించినపుడు వీరి పెదనాన్నగారి రామాయణ భజన కీర్తనల ప్రభావం వీరి మీద ఎంత గాఢంగా ఉందో గ్రహించవచ్చు. పద్యం వ్రాయడమే కష్టం. అందునా కంద పద్యం వ్రాయడానికి ఎంత ప్రతిభా సంపత్తి, లక్షణ పరిజ్ఞానం ఉండాలి? అలాంటిది అలవోకగా వ్రాయగలిగారంటే పద్య నిర్మాణ శక్తి, వీరి పూర్వజన్మ సుకృతమేనని చెప్పడం అతిశయోక్తి కాదు.

ప్రాచీన సాహిత్య గ్రంథాలలోని వందల కొద్దీ పద్యాలు వీరికి కంఠస్థం. సమయానికనుగుణంగా, తడుముకోకుండా యథావిధంగా వీరు పద్యాలు చెబుతూ ఉంటారు. పూర్వ కవుల పద్యాలను అవగాహన చేసుకొని కంఠస్థం చేయడం తనకు పద్య నిర్మాణంలో బాగా ఉపకరించిందని చెప్పారు.

నరసింహస్వామి గారు II ఫారం (నేటి 7వ తరగతి) చదువుతున్న రోజుల్లో పద్యాలు వ్రాస్తూ ఉండేవారు. అప్పుడు వీరి కంటే పై తరగతిలో (IV ఫారం) చదువుతున్న విద్యార్థి వెంకన్న "నువ్వు లక్షణ గ్రంథాలు చదివావా? వ్యాకరణం, అలంకార శాస్త్రాలు చదివావా?" అని అడిగాడు. తనకవేమీ తెలియవని తనకు తోచినట్లు వ్రాస్తున్నానని నరసింహస్వామిగారు చెప్పేటప్పటికి వెంకన్న ఆశ్చర్యపోయాడు. అప్పుడు నరసింహస్వామిగారు అతని దగ్గర నుంచి వ్యాకరణపారిజాతం తీసుకొని కొన్ని ముఖ్య విషయాలను "నోట్" చేసుకొన్నారు. హైస్కూల్ విద్యార్థిగా వీరు ఎప్పుడూ తమ మనస్సును కవిత్వం మీదనే కేంద్రీకరించేవారు. అలాగని అసలు చదువును అశ్రద్ధ చెయ్యలేదు.

ఇంటర్మీడియట్ చదువుతున్న రోజుల్లో వీరు 'అనార్కలి' అనే కావ్యఖండికను రచించి ఆనాటి యువకుల్లో ఒక సంచలనాన్ని సృష్టించారు. కళాశాల, అంతర్కళాశాలల పద్య రచనల పోటీల్లో అనేక బహుమతులు పొందారు. వీరు కళాశాల విద్యార్థిగా ఉండి విశ్వవిద్యాలయ విద్యార్థులతో పోటీపడి పద్య రచనలో ద్వితీయ బహుమతి పొందడం విశేషం. ఆంధ్ర విశ్వ విద్యాలయంలో బి.ఎ. (ఆనర్సు) చదువుతున్నప్పుడు పద్యరచన పోటీలో ద్వితీయ బహుమతి పొందారు.

పౌరాణిక నాటకాల ప్రదర్శనం మమ్మరంగా సాగుతున్న రోజుల్లో వీరు సంపూర్ణ రామాయణం, సావిత్రి, భక్త మందార, భక్త ధ్రువ, కృష్ణ లీల మొదలైన పద్య గద్య నాటకాలు వ్రాశారు. వీరి మొదటి రచన సంపూర్ణ రామాయణం. హైస్కూల్ గర్ల్ అనే సాంఘిక నాటకం, మర్చెంట్ ఆఫ్ వెనీస్ ఆధారంగా స్వతంత్ర నాటకం, వ్రాశారు. వీరు IV ఫారం (9వ తరగతి) చదువుతున్నపుడు తెనాలి నుంచి వెలువడే 'యదుకుమార్' అనే మాసపత్రికలో 'ప్రబోధము' అనే శీర్షికతో వీరి పద్యాలు మొట్ట మొదటి సారి ముద్రణ భాగ్యానికి నోచుకొన్నాయి. వీరు ఇంటర్మీడియట్ చదువుతున్నపుడు వ్రాసిన 'కాటమరాజు' అనే నాటిక 'యదుకుమార్' పత్రికలో అచ్చయింది.

స్వయంకృషితో పద్యాలు వ్రాయడం ప్రారంభించిన వీరు IV ఫారంలో గాంధీగారి మీద పద్యాలు వ్రాసి పాఠశాల వార్షికోత్సవ సభలో చదివారు. ఆనాటి సభకు ముఖ్య అతిథిగా వచ్చిన వెస్ట్ గోదావరి కాలేజి ( నేటి భీమవరం డి.ఎన్.ఆర్ కాలేజి) ప్రిన్సిపాల్ శ్రీ పెద్దాడ రామస్వామి గారు వీరి పద్యాలను ఎంతగానో మెచ్చుకొన్నారు. ఆ సమయంలోనే నరసింహం అనే లెక్కల మాస్టారు (హరిజనుడు) నరసింహస్వామిగారికి " సులక్షణ సారము కొనుక్కో నీకెవరూ చెప్పరు. నువ్వే స్వయంకృషితో పద్య రచన సాధన చెయ్యి" అని చెప్పారట. ఆ పలుకులు ఈనాటికీ వీరి చెవుల్లో ప్రతిధ్వనిస్తూ ఉంటాయని పలికారు.

ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రిగా శ్రీ టంగుటూరు ప్రకాశం పంతులుగారు ఉండి వచ్చినప్పుడు 1951లో ప్రకాశం పంతులు గారి మీద వీరు పద్యాలు చదివినప్పుడు " నా మీద పద్యాలు బాగా వ్రాశావురా"అన్నారట. ప్రకాశం పంతులుగారికి ఎవరినైనా "రా" అనడం అలవాటేనని ప్రత్యేకంగా చెప్పవలసిన పనిలేదు.

వీరికి, సమకాలీన కవులైన శ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి, మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, దాశరథి కృష్ణమాచార్య, నారాయణ రెడ్డి, విశ్వనాథ సత్యనారాయణ, తుమ్మల సీతారామమూర్తి, కృష్ణ శాస్త్రి మొదలైన వారితో ప్రత్యక్ష పరిచయం ఉంది. ఉషశ్రీ గారికీ వీరికీ గాఢమైన స్నేహం ఉండడం నాకు తెలుసు. విశ్వనాథ వారిని గుర్చి వీరు "కవిరాక్షసీయమ్" అనే శీర్షికతో కొన్ని శ్లోకాలు వ్రాశారు. అవి "సాహితి" పత్రికలో అచ్చయ్యాయి. ఒకసారి విశ్వనాథ వారు తమ సోదరులు వెంకటేశ్వర్లు గారికి నరసింహస్వామిగారిని పరిచయం చేస్తూ " He is a Prolific Writer" అనీ, తనను కవి రాక్షసుడు అన్నది వీరేనని తెలిపారట.

వీరు అష్టావధాన, శతావధాన, భువన విజయ, కవి సమ్మేళనాది కార్యక్రమాల్లో అసంఖ్యాకంగా పాల్గొన్నారు. ఒకసారి కాకినాడలో భువన విజయం ప్రదర్శిస్తున్నప్పుడు శ్రీ దేవులపల్లి కృష్ణ శాస్త్రిగారు "మీరు పద్యాలు బాగా వ్రాస్తూ ఉంటారు. నేను చదువుతూ ఉంటాను. కానీమనం మాటిమాటికి పెద్దనాది పాత్రల్లో కనిపించడం అంత మంచిది కాదేమో!' అని ఒక కాగితం మీద వ్రాసి (అప్పటికే వారి గొంతు మూగపోవడం వల్ల) ఇచ్చారట. అప్పటి నుంచి భువన విజయము పట్ల వైముఖ్యం కలిగిందని చెప్పారు.

శ్రీ దిగుమర్తి సీతారామస్వామి గారు, శ్రీ నండూరి వేంకట రామకృష్ణ మాచార్యుల వారు, దర్భా సర్వేశ్వర శాస్త్రిగారు, దువ్వూరి వెంకట రమణ శాస్త్రిగారలు వీరి గురువులలో ప్రముఖులు.

వీరి రచనలు సుభాషిణి, కృష్ణా పత్రిక, ఆంధ్ర సాహిత్య పరిషత్ పత్రిక, వనితాజ్యోతి భారతి, నవభారతి, సాహితి, స్రవంతి, యువ, ఆంధ్రప్రభ (దిన, వార పత్రికలు) ఆంధ్ర పత్రిక (దిన,వార) ఆంధ్రజ్యోతి (దిన, వార) పత్రికల్లో అసంఖ్యాకంగాప్రచురించబడ్డాయి. 1957 నుంచి 1987 వరకు భారతి పత్రికలో అనేక రచనలు వచ్చాయి. ఆనాటి పత్రికల్లో వీరి రచన ముద్రితం కాని పత్రిక లేదంటే అతిశయోక్తి కాదు.

బిరుదులకు, సన్మానాలకు వీరు అంతగా సుముఖులు కారు. అయితే హైస్కూలులో శ్రీ గోనెళ్ల రామమూర్తి గారు (తెలుగు పండితులు) వీరిని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో 'బాల కవి సుధాకర' అనే బిరుదు ఇవ్వగా బాల్య చాపల్యంతో కొన్నాళ్లు ధరించినా తర్వాత తొలగించుకొన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ రజతోత్సవాల సందర్భంగా హైదరాబాదులో 'రవీంద్రభారతి'లో వీరికి ప్రభుత్వం తరపున సన్మానం జరిగింది. భీమవరం రామరాజ భూషణ సాహిత్య పరిషత్ వారి

సన్మానం పొందారు. పర్వ దినాలకుసంబంధించిన పద్యాలను వ్రాయడంలో ఒక ప్రత్యేకతను సంతరించుకొన్నారు. అందుకే 'పర్వదిన కవి సమ్రాట్టు'గా ప్రసిద్ధి పొందారు.

వీరి ప్రచురిత రచనలు వాల్మీకి (బి.ఎస్.సి.కి పాఠ్య గంధం) రత్న పాంచాలిక (బి.కాం.కు అనువాద నాటిక) చైత్రవంది (కవితా సంపుటి) సూక్తి ముక్తావళి (నీతి పద్యాల వ్యాఖ్యానం) శక్తి భద్రుని సంస్కృత 'ఆశ్చర్య చూడామణి నాటకంలోని రెండంకాలు నవభారతి పత్రికలో. సమాధి, అపుత్రస్య గతిర్నాస్తి - కథానికలు జామువా గారిపై 50 పద్యాలకు పైగా వివిధ పత్రికలలో, సాహిత్య వ్యాసాలు, గేయాలు. అముద్రితాలు. ఋతు సంహారం, (ఆంధ్రీకృతి) గబ్బిలము - మూడవ భాగము (పాంథగీత, పద్య కావ్యము) శివరాత్రి (పద్య సంపుటి) మొదలైనవి. విజయదశమి, దీపావళి, సంక్రాంతి, శివరాత్రి, సంవత్సరాది మొదలైన పండుగల్ని గూర్చి వీరు రచించిన పద్యాలు వందల సంఖ్యలో ఉన్నాయి. ఇవన్నీ గ్రంథ రూపంలో వెలువడవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

కేవలం పాఠకులకే కాక ఆకాశవాణి శ్రోతలకు కూడా వీరు రచనామృతాన్ని పంచారు. ఆకాశవాణి విజయవాడ కేంద్రం నుంచి వీరి కవితా ఖండికలు, సాహిత్య ప్రసంగాలు, నాటికలు, సంగీత రూపకాలు, పుస్తక సమీక్షలు అనేకం ప్రసారమయ్యాయి. రేడియో వారు నిర్వహించిన పలు కవి సమ్మేళనాలు, భువన విజయాలు, అష్టావధానాలు చర్చా కార్యక్రమాలలో వీరు పాల్గొన్నారు. ఆకాశవాణిలో సమస్యా పూరణల్ని వీరు అనేక సంవత్సరాలు అతి సమర్థంగా నిర్వహించారు. పద్య రచనలోనే కాక పద్య పఠనంలో కూడా వీరు తమదైన శైలిని సంతరించుకొన్నారు.

హోమియో వైద్య విధానంతో వీరికి సమీచీన పరిచయం ఉన్నది. అందుకే వీరు 'చైత్రవంది'ని హోమియో వైద్య ప్రస్థాన ద్రష్ట మహర్షి హానిమాన్‌కు అంకితం చేసారు.

నేటి పద్య స్థితి మీద వీరి అభిప్రాయాన్ని అడిగినప్పుడు "పద్యానికి కాలం చెల్లింది అనే మాట రావడానికి కారణం నేటి పద్యకవులే. పద్యం అంటే ఛందోబద్ధం అయితే చాలు అనుకొనే అమాయికులు చాలామంది ఉన్నారు. పూర్వీకులకు అలాంటి అభిప్రాయం లేదు. అలా ఉంటే మనుచరిత్ర లాంటి గొప్ప గ్రంధాలు వచ్చేవి కావు. - భావ కవిత్వానికి కాలం చెల్లదు - ఆత్మాశ్రయ కవిత్వం ఒక మెంటాలిటీ - అంతా సామాజిక స్పృహతో వ్రాయాలనే అభిప్రాయం కూడా సముచితం కాదు. చక్కగా వ్రాయగలిగిన వాళ్లున్నంత కాలం పద్యం ఉంటుంది. వ్రాయలేని వాళ్లు పద్యానికి కాలం చెల్లింది అంటున్నారంటే అది వారి అసమర్థత." అన్నారు.

కవిత్వాన్ని గూర్చి "కవితా పదార్థం ఉంటే అది ఏ రూపంలో ఉన్నా -మనుచరిత్రయైనా- మహా ప్రస్థానమైనా శిరోధార్యమే. పక్షపాతాన్ని ప్రదర్శించే వాడు కవిత్వ వేది కాడు. అతని సహృదయత్వాన్ని శంకిస్తాను. అలవోకగా,అప్రయత్నంగా, ఆవేశంతో సహజంగా వెలువడే కవిత్వం జానపద కవిత్వం, దానికి చదువు సంధ్యలు అవసరం లేదు. హృదయం ఉంటే చాలు. అంటూ మిగిలిన కవిత్వం ఆయా వర్గాలు సృష్టించుకొన్న కవిత్వం" అన్నారు.

నేటి తరం కవులనుద్దేశించి "పూర్వుల్లో పాండిత్య బలంలో తేడా లేదు. ప్రతిభాబలంలోనే ఉంది. ఒక ప్రక్క చదువుతూ, మరొక ప్రక్క వ్రాస్తూ ఉండాలి. అది ఒక స్రవంతిలా సాగాలి. నన్నయ్య నుంచి నారాయణ రెడ్డి వరకు ఉన్న సాహిత్యాన్ని బాగా చదువుకోవాలి. నేల విడిచి సాము చెయ్యవద్దు. భాషా శుద్ధి ఉండాలి. పాండిత్యం సంపాదించుకోవాలి. ఏ ప్రక్రియలోనైనా వ్రాయండి. పండితులు కూడా మెచ్చుకునేటట్లు ఉండాలి. తెలుగు వారికి అన్య భాషా సాహిత్యాలతో పరిచయం అవసరం. ముఖ్యంగా సంస్కృతంతో . భాష, భావన, వ్యాకరణ బలాలు ఉండాలి. వ్రాసిందల్లా కవిత్వం అనుకోవద్దు 'శతశ్లోకేన పండిత:" అన్నారు. అందుకే తెలుగువాడికి వంద పద్యాలైనా రావాలి. పద్య పఠనం ఒక కళ దాన్ని అందరూ సాధించాలి" అన్నారు.

"పదవీ విరమణ అనంతరం మళ్లీ నన్నయ్య నుంచి ఉన్న సాహిత్యాన్ని చదవాలి. సంస్కృతం, తెలుగు, ఆంగ్ల గ్రంధాలు చదవాలని ఉంది" అన్నారు. ఎన్ని చెప్పుకొన్నా పూర్వులు సింధువులు, మనం బిందువులం అని తమ వినయాన్ని ప్రకటించారు. మధుర మనస్కులైన శ్రీశనగన వారి ఉత్తర జీవితం ఆనందకరంగా, ఆహ్లాదమయంగా సాగాలని ఆశిద్దాం.

సీ ॥ విరచించె నెవ్వాడు విఖ్యాత వాల్మీకి
చరితమ్ము సుకవిత్వ సరణి దెలిసి
రచియించె నెవ్వాడు రత్న పాంచాలికన్
సింగ భూపాలుని చిత్తమెఱిగి
నిర్మించు నెవ్వాడు నిరుపమంబగు రీతి
పర్వదినమ్ముల పద్యచయము
బోధించునెవ్వాడు పూర్ణ హాస్యముతోడ
శిష్యతతి పరవశించునట్లు

తే ॥ అతడు ప్రతిభావిరాజితు డతులచరితు
డమల గుణసాంద్రు డట్టి విఖ్యాత బుధుని
శనగన నరసింహస్వామి సత్కవీంద్రు
బ్రస్తుతింపగ శక్యమే పద్యమందు.

"పద్యమని గద్యమనుచును భావమనుచు
ఆటయని పాట యనుచును అందమనుచు
ఒడలు తెలియని సివముతో నూగువాని
నను నెఱుంగరొమీరలున్మత్త మతిని?" - (నేను -చైత్రవంది)

గతము గతంబెకాని క్షణకాలము వెన్కకురాదు భావి యే
గతికడతేరునో తెలియగానగునే మతి కల్గు వారికీ
క్షితినొక వర్తమానమె సుసేవ్యము దుర్లభమైన యౌవనా
మృతమును బిందువైన మిగిలింపక త్రాగుద మింక నెచ్చెలీ!"
(ప్రణయసూక్తము - చైత్రవంది)

# కథా విపంచి

శ్రుతులు సరిచేసి లయలను శుద్ధపరచి
కదళికావాటి నేర్చిన కరణి, నెవరో
పాడు చున్నారు కథల విపంచి మీద
ఆగుమాగుము తెరువరీ ఆగుమిచట!

# మేము నేలకింత బరువా?

- కొచ్చెర్లకోట వెంకట సుబ్బారావు
హిందీ శాఖాధిపతి

పుట్టటం, పెరగటం, పతనమవటం ఈ సృష్టిలోని మాధుర్యం. ఇందులో చేదు ఎంతమాత్రం లేదు. అన్నీ తీపి గుర్తులే! కాని అసహజ పతనమే కలత కలిగిస్తుంది.

పండుటాకు రాలిపోతుంటే బాధ పడాల్సిందేమీ లేదు. నవ సృష్టికి నాంది పలికే చిగురుటాకు ఆస్థానం ఆక్రమించి పులకింత కలిగిస్తుంది. కానీ వంకర గాలిని తోడు చేసుకొని పండాకును నేలరాల్చే చిగురాకు ప్రయత్నమే గుండెల్లో ముళ్లు గుచ్చుతుంది.

ఉవ్వెత్తున పై కెగసిన కెరటం పతనమవుతూంటే పసిపిల్లల్లా కేరింతలు కొట్టడం అసహజమేమీ కాదు. ఎటొచ్చీ కెరటం మధ్యలోనే చితికిపోవటం కన్నీళ్లు తెప్పిస్తుంది.

నిండు కుండ లాంటి నల్లని మేఘం నిర్జలమయితే దిగులెందుకు? కానీ గాలివాటానికి అది చెల్లాచెదరవటం నిరాశకు గురిచేస్తుంది.

' ఇంకా ఎంత దూరముందో!'? మరోసారి అనుకున్నాడు పరాంకుశం.

ఇతరులు మనల్ని మోసగిస్తే మనకొక్కరికే బాధ. కానీ మనం యితరుల్ని మోసగిస్తే మనకూ, ఎదుటివారికీ బాధ. అందుకే మోసగించటం కంటే మోసగింపబడటంలోనే ఆనందం ఉందేమో!

మన శత్రువులు మనల్ని అంత తేలిగ్గా మోసగించలేరు. మనం ఎంతో అప్రమత్తంగా ఉంటాం. మన మిత్రులే మనల్ని మోసగిస్తారు. కారణం మనం వారిని ప్రేమిస్తాం కాబట్టి. ప్రేమ గుడ్డిదంటారు కానీ ప్రేమకున్న అవలక్షణాలు అన్నీ యిన్నీ కావని పరాంకుశానికి తెలుసు.

వృద్ధాప్యం మహాచెడ్డది. జవసత్వాల్ని మన దేహంలోంచి తోడేసి, నిరాశా నిస్పృహలను నరనరాన నింపుతుంది. ప్రకృతి వికృత రూపం వృద్ధాప్యం. అయినా మనిషి దాని కోరల నుండి తప్పించుకోలేడుగా! బోధిసత్వునికే అజేయమైనది పరాంకుశం ఎలా జయిస్తాడు?

'మరి కాస్త దూరం నడిస్తే గమ్యం వచ్చేస్తుంది. ఎన్నో అడుగులు ముందుకు పడ్డ ఈ దేహం ఎందుకిప్పుడు యిలా మొరాయిస్తోంది. మనిషి ఆఖరి మజిలి యింత ఎగుడు దిగుడుగా ఉంటుందా? ఊహించనైనా లేకపోయానే!' అనుకున్నాడు.

జీవితం లానే మానవ సంబంధాలు ఎగుడు దిగుడుగాఉంటాయి. హక్కులు, అధికారాలని మనం గొంతు చించుకుంటాం కాని కొందరికి అన్నీహక్కులే, బాధ్యతలంటూ ఉండవు. అన్ని హక్కులు పొందటం, బాధ్యతంటే ఏమిటో తెలియకపోవటం, తెలిసినా విస్మరించటం వారి జన్మ హక్కు.

"నాన్నా ! మీ అల్లుడుగారు నన్ను తన్ని తరిమేశారు." అంటూ వలవలా ఏడుస్తూ ఒక్కగానొక్క బిడ్డ అమల పెట్టె చేత బట్టుకుని పుట్టింటికి వచ్చేటప్పటికి తల్లిలేని ఆ బిడ్డను చూసి పరాంకుశం గుండె రంపపు కోరల్లో చిక్కుకున్నట్లు విలవిల్లాడింది.

"ఇప్పుడు నీకేం తక్కువయింది? కంటికి రెప్పల్లా చూచుకుంటానంటూ చేతిలో చెయ్యేసిన అల్లుడుగారు ఇంత కిరాతకంగా ఎందుకన్నాడు?" అంటూ లాలనగా అడిగాడు ఆయన.

"మనం అలకపాన్పుమీద పెడతామన్న స్కూటర్ తాళం చెవులు ఆయన చెవుల్లో యింకా మారుమ్రోగుతున్నాయి. అవి తెస్తేనే గాని ఈ గడప తొక్కొద్దు అంటూ గడియేసుకున్నారు. అంటూ కన్నకూతురు గగ్గోలుపెడితే 'అల్లుడుగారు అలా

అడగటంలో తప్పేముంది? మనం యిస్తామన్నదేగా' అంటూ మనస్సును సమాధాన పరచుకొని యిల్లు తాకట్టు పెట్టి అల్లుడికి స్కూటర్ కొనిచ్చాడు.

కానీ ఆరు నెలలు తిరక్కముందే మళ్లీ అమ్మాయి యింటికొచ్చి పిడుగులాంటి వార్త చెప్పేసరికి ఆయన గుండెలో గునపాలు దిగాయి.

"అల్లుడుగారు యింకా ఎక్కువ కాలం బ్రతకరుట. ఆయన కిడ్నీలో రాళ్లున్నాయి. రాయవెల్లూరు తీసుకు వెళ్లాలి. ఎంత డబ్బు ఖర్చవుతుందో తెలియదు." అంటూ అమల కన్నీరు మున్నీరుగా ఏడుస్తూంటే ఆయన కడుపు తరుక్కుపోయి తాకట్టు పెట్టిన వాడికే యిల్లు ధారాదత్తం చేసి అల్లుణ్ణి రాయవెల్లూరు పంపాడు. అల్లునికి ప్రాణగండం తప్పినందుకు కళకళలాడుతున్న అమ్మాయి ముఖం చూసి 'దీర్ఘ సుమంగళిగా పదికాలాలు చల్లగా వర్ధిల్లు తల్లీ' అంటూ మనసారా దీవించారు.

మగవాడుగా పుట్టినందుకు గాను తన హక్కును ప్రకటిస్తూ, కట్నం తాలుకు డబ్బు కానుకలంటూ స్కూటర్ అడగటం పరిపాటే అయినా ఆపరేషన్ కోసం తీసుకున్న డబ్బు కూడా అప్పుగా కాకుండా హక్కే ఎలా అవుతుందో యింతవరకు పరాంకుశానికి అర్థం కాలేదు. తను రిటైరయిం తరువాత తలదాచుకునేందుకు గూడులేక పరాయి పంచన వృద్ధ దేహాన్ని లాగలేక సతమతమవుతున్నా అల్లుడుగారుకిమ్మనలేదు, రమ్మనలేదు.

లేగదూడ రొమ్ముల్ని గుద్దుతూంటే మాతృత్వం పొంగిపోతుంది. స్తన్యం యిస్తున్న గోమాత తనువెల్లా అరమోడ్పు కళ్లవుతాయి అదే ఎదిగిన బిడ్డ కొమ్ములతో రొమ్మును గుద్దితే కళ్లల్లో రక్తం చిందదా?

రిటైరయిన తర్వాత అడ్డమైన వాళ్ల కాళ్లు పట్టుకుని 'తడిపి తడిపి' చివరకు పి.యఫ్. గ్రాట్యుటీ సంపాదించి, ఆ డబ్బుతో యిల్లు కట్టుకుందామనుకుంటున్నప్పుడు జ్యేష్ఠపుత్రరత్నం "ఎందుకు నాన్నా ! ఒక్కడివే నువ్వు చెయ్యి కాల్చుకోవటం? మేమంతా లేమా" అంటూ ఆప్యాయంగా పలకరించేసరికి పరాంకుశం నీరయ్యాడు.

" ఎవరి కాపరాలు వాళ్లు సలక్షణంగా చేసుకుంటున్నారు. పానకంలో పుడకల్లే మధ్యలో నేనెందుకు? ముసలివాళ్లను చూస్తే గొంగళిపురుగును చూసినట్టు అందరూ అసహ్యించుకుంటారు. ఈ వచ్చిన డబ్బుతో చిన్న గూడు కట్టుకుని 'కృష్ణా, రామా' అంటూ కాలం వెళ్లదీస్తాను" అన్నాడు.

"అవేమి మాటలు నాన్నా! మేమంతా ఉండగా నీకు ఒంటరి బ్రతుకు ఏం ఖర్మ మాతో వచ్చెయ్యి. అయినా ఈ వూళ్లో యిల్లు కట్టటం దేనికి, ఎవరుంటారు రేపొద్దున్న అమ్మితే రూపాయిలు పైసలుగా అడుగుతారు" అంటూ పెద్దవాడు నచ్చచెప్పాడు.

అదీ నిజమే అనిపించి పరాంకుశం ఆ డబ్బు బ్యాంకులో జమచేసి పెద్దకొడుకు పంచన చేరాడు. కోడలు చేసిపెట్టే వేడి వేడి వంట తింటూ పదవీ కాలమంతా ఆ వూరు ఈవూరు తిరిగి పడ్డ బాధలు మర్చిపోయి విశ్రాంతిగా గాలి పీల్చుకున్నాడు.

" నీ పెద్ద మనవడికి ఇంజనీరింగ్ సీటు వచ్చింది. అయితే డొనేషన్ ఏభైవేలు కట్టమంటున్నారు. అంత డబ్బు ఎక్కడ్నుంచి తేను? అందుకే బియస్సీలో చేర్పిద్దామనుకుంటున్నాను. కానీ వాడు ఇంజనీరింగు చదవకపోతే నామోషీ అంటూ ఆత్మహత్య చేసుకునేట్టున్నాడు" అని చావు కబురు చల్లగా చేరేశాడు పెద్దాడు.

"పోనీలేరా! ఆ డబ్బు బ్యాంకులో ఉండి ఏం ఉద్ధరిస్తుంది? మనవడి చదువుకు ఉపయోగపడితే ఆ సొమ్ముకు సార్థకత ఏర్పడుతుంది" అంటూ ఆ డబ్బు విత్‌డ్రా చేసి యిచ్చేశాడు.

"అన్నయ్యకే వున్నదంతా యిచ్చేశారు. నాకు అన్యాయం చేశారు. నేను మాత్రం మిమ్మల్ని పోషించనన్నానా?' అంటూ చిన్నవాడు భీష్మించుకుంటే దిక్కుతోచక వీలైనంత పెన్షన్ అమ్మేసి ఆ డబ్బు చిన్నవాడికిచ్చి సంతృప్తిపరిచాడు.

తల్లిదండ్రులు పిల్లలకు ఎన్నో గుణాలు నేర్పుతారు. అవి నేర్చుకుని చక్కగా ప్రదర్శిస్తుంటే వాళ్లు ముచ్చటపడతారు. కానీ కాలంతో పాటు పిల్లలు మరిన్ని గుణాలు నేర్చుకుంటారు. అవి కూడా వాళ్ళు ప్రదర్శిస్తూ ఉంటారు. ఈ విద్య అర్థం

కాక పెద్దవాళ్లు తికమకపడతారు. చేతులు కాలేక కానీ ఆకులు పట్టుకోలేదే అని తెలిసి వాపోతారు. అదే జరిగింది పరాంకుశం విషయంలోనూ.

"వాటాలు పంచుకోవటంలో చూపిన తెగువ బాధ్యతలు పంచుకోవటంలో మీ తమ్ముడు చూపడే? ముసలాయన్ని నాలుగు రోజులు ఆయనగారూ అట్టేపెట్టుకోవచ్చుగా" అని పెద్ద కోడలు అందరికీ వినపడేట్టు తన భర్తతో అంటూంటే పరాంకుశం పరిస్థితి పెనం మీంచి నిప్పుల్లో పడ్డట్టు అయింది.

ఆస్తులను పంచుకున్నట్టే అమ్మా నాన్నలను పంచుకునే ఈ వ్యవస్థతో రాజీ పడలేక అతడు అక్కణ్ణుంచి నిశ్శబ్దంగా నిష్క్రమించాడు. చిన్న కోడలు దగ్గరకు వెళ్లి మళ్లీ తన అదృష్టాన్ని పరీక్షించుకునే వయస్సు కాదు. శరీరం, మనస్సూ ఆటు పోటులకు తట్టుకోలేకుంది. అందుకే వృద్ధుల ఆశ్రమానికి బయలుదేరాడు.

"మీ దేవూరు? అడిగింది ఆశ్రమంలోని సిస్టర్"

"ఆస్తిపాస్తులున్నవారికి ఓ వూరుంటుంది. కానీ నాకు మీ వూరే మా వూరు." అన్నాడు. వృద్ధాప్యంలో వేదాంతధోరణి అబ్బటం సహజమే అనుకుంది సిస్టర్.

"మీ కెంత మంది పిల్లలు?"

"నా అన్నవాళ్లు లేనప్పుడు 'నాన్నా' అంటూ పలకరించేవాళ్లు కరువయినప్పుడు నాకు యింకా పిల్లలెక్కడ?

"వయస్సులో ఉండగా మీరేం చేస్తుండేవాళ్లు?"

" అందరూ అన్నీ చేశారు. నేనే ఏమీ చెయ్యలేకపోయాను. ఎవ్వరేమి చేసినా సహనంగా భరిస్తూ వచ్చాను. అందుకే నేనేమీ చెయ్యని వాణ్ణి, చేతగానివాణ్ణి"

"ఇక్కడ ఎవ్వరూ లేని అనాథులకే ఆశ్రయం లభిస్తుంది. కొడుకూ, కూతుళ్లు, ఉన్నవాళ్లను పోషించటం మాకు సాధ్యపడదు. దాతలు యిచ్చే విరాళాలతో మేము చేతనయినంత సేవ చెయ్యగలుగుతున్నాం. కాబట్టి మీ సరైన వివరాలు ఇవ్వండి" సిస్టర్ ఎంతో వినయంగా నచ్చచెప్పింది.

"సిస్టర్! ఈ ప్రపంచంలో సన్స్ ఉండకూడదు. నన్స్ మాత్రమే ఉండాలి. డాటర్స్ ఉండకూడదు 'సిస్టర్స్'మాత్రమే ఉండాలి. అరవై ఏళ్లు వస్తేనే కానీ బంధాలూ బాంధవ్యంతో వున్న చేదు మేము తెలుసుకోలేకపోయాం. అది మీరు ఏసు దయవల్ల బాల్యంలోనే తెలుసుకున్నారు. మీరు ఎంతో అదృష్టవంతులు.

సిస్టర్ ! నన్ను కొంతకాలం ఇక్కడ ఉండనివ్వండి. మీకు నేను ఎంత మాత్రం భారం కాను. మీ ఋణం తీర్చుకుని మరీ ఈ లోకం విడుస్తాను" అంటూ పరాంకుశం దీనంగా అర్థించేప్పటికే సిస్టర్ మారుమాట్లాడలేకపోయింది.

భవసాగరంలో అనుబంధాలనే తిమింగలాల వాతపడ్డ ఎంతోమంది వృద్ధులు మతి భ్రమించినవాళ్ల వలే మాట్లాడుతుంటారు. పసిపిల్లల్లా అర్థం పర్థంలేని వింత చేష్టలు చేస్తూంటారు. కన్నతల్లి కంటే మిన్నగా వారికి సేవలు చేస్తూ వారిలో ఏసు ప్రభువును చూస్తారు సిస్టర్స్.

"సిస్టర్ ! నేను మరణించిన తర్వాత నన్ను ఈ ఆశ్రమంలోనే దహనం చెయ్యండి. నాకు ఇక్కడ లభించిన శాంతి మరెక్కడా లభించలేదు" అంటాడు ఒక వృద్ధుడు.

"సిస్టర్ ! నన్ను డాక్టరు దగ్గరకు తీసుకువెళ్లొద్దు. మీ అమృత హస్తంతో నన్ను ఒక్కసారి స్పృశిస్తే చాలు. నా బాధంతా చేత్తో తీసేసినట్టు పోతుంది" అంటాడు మరో వృద్ధుడు.

"సిస్టర్! మాకు భగవంతుడంటే నమ్మకం లేదు. కానీ మీరంటే మాకు నమ్మకం. మిమ్మల్ని చూసినప్పుడు దేవుడున్నాడనే నమ్మకం కుదురుతుంది'" అంటారు కొంతమంది.

ఎడారిలో ఒంటరి ప్రయాణికునికి కారవాన్ కనపడితే కలిగే ఆనందమే పరాంకుశానికి ఆ వృద్ధుల ఆశ్రమంలో కలిగింది. ఈ ఆశ్రమమే లేకుంటే నడిసముద్రంలో ఎగిరే ఒంటరి పక్షిలా రెక్కలు కొట్టుకుంటూ ఎప్పుడో రాలిపోయేవాడు. ఇప్పుడు తను మరణిస్తే ఏడ్చేవాళ్లున్నారు. సాటి వృద్ధులంతా తనవాళ్లే! ఒకరితో మరొకరు కష్ట సుఖాలు నెమరు వేసుకుంటూంటే కాలం తెలియటం లేదు.

ఒకనాడు ఓ రిజిష్టర్ లెటర్ పరాంకుశం పేర వచ్చింది. స్వాతంత్ర్య సమర యోధులకిచ్చే పెన్షన్ అతనికి మంజూరయింది. అరవై సంవత్సరాలు తన కుటుంబానికి చేసిన సేవలకు ఫలితంగా అతడు అనాధుడయ్యాడు. అదే ఆరునెలల దేశ సేవలో లాఠీ దెబ్బలు తిని జైలుకు వెళితే ఆ సేవలను దేశం గుర్తించింది. అందుకే 'నావారికే' చేసే సేవకంటే నా దేశానికి చేసే సేవ ఫలవంతం అయిందని' అతడు ఆనందించాడు.

బంధాలనే కందిరీగలు ముసరకముందే తను ఏదో నిర్ణయం తీసుకోవాలి. అందుకే ఎరియర్స్‌తో సహా వచ్చిన స్వాతంత్ర్య సమరయోధుల తాలూకు ఫించన్ డబ్బంతా ఆ వృద్ధుల ఆశ్రమానికే రాసి యిచ్చాడు.

## కొందరెందుకు?

- కె. మాధవీలత, (ఎమ్.ఏ.) సోషల్ వర్క్

"HEARTY WELCOME" అన్న అక్షరాలు పెద్దగా మెరుస్తూ ఆ రోడ్డుపై వెళ్లే ప్రతి ఒక్కరూ ఆగి చూసేలా చేస్తున్నాయి. ముఖద్వారం వద్ద నిలబడి రఘురామ్, రజని దంపతులు అతిథులను ఆహ్వానిస్తునారు. లోపల జరిగే రిసెప్షన్ పార్టీలో అందరూ సరదాగా తిరుగుతున్నారు. ఎవరూ హడావిడి పడటం లేదు. ఎవరి పనులు వారు చేస్తున్నారు. హాల్ మధ్యలో కుర్చీల్లో కూర్చొన్న నీలిమ, సందీప్‌లు అందరి అభినందనలను చిరునవ్వుతో అందుకొంటున్నారు. ఆహ్వానితులందరూ వచ్చేశారు. రఘురామ్, రజని లోపలికి వచ్చారు. రఘురామ్ ఆనందంగా నవ్వుకుంటున్న నీలిమ, సందీప్‌ల వంక గర్వంగా చూశాడు. అతని కళ్ళముందు 5సం॥ల ముందు గతం మెదిలింది.

❀ ❀ ❀

రఘురామ్ చెల్లెలు నీలిమ, B.Sc చదువుతోంది ఆ ఊరిలోఉన్నకాలేజిలో. ఆమె అన్న రఘురామ్ ఎమ్మెస్సీ చివరి సంవత్సరం పరీక్షలు వ్రాసివచ్చి వారం రోజులైంది. ఆ రోజు నీలిమ డాబాపై కూర్చొని తీవ్రంగా ఆలోచిస్తున్నది, ఆ రోజు సాయంత్రం జరిగిన సంఘటన గురించి. ఆరోజు సాయంత్రం కాలేజినుండి వస్తుండగా'నీలిమగారు' అన్న పిలుపుకు ఆగి చూసింది సందీప్‌ని. 'నీలిమగారు, ఈ లెటర్ మనస్ఫూర్తిగా చదివి మీ అభిప్రాయం చెప్పండి' అని వెంటనే ఆమె మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా వేగంగా వెళ్ళాడు. సందీప్ ఎవరోకాదు. నీలిమ సహాధ్యాయి. కాలేజీలో క్రొత్తగా చేరాడు. అతడు తన పట్ల ఆసక్తి ప్రదర్శిస్తున్న సంగతి తెలిసినా పెద్దగా పట్టించుకోలేదు. కానీ అతడు వ్రాసిన ఆ ఉత్తరం ఆమెను కలవరపరిచింది. మరలా ఒకసారి దానిని తెరచి చూచింది.

"మిమ్మల్ని 'కాదుకాదు' అలా పిలిస్తే మీరు నాకు చాలా దూరమైనట్లుంది కదూ! మరెలా పిలవను? ఎలా పిలవాలో తెలియడం లేదు. ఏదో ఒక రకంగా పిలుస్తాను. నీలూ! సరేనా ఈ పేరు నాకు నచ్చింది. నీలూ! నిన్ను చూడగానే నాలో, నాకునేనుగా తెలుపలేని భావపరంపరలు. ఏదో వ్రాసి నాగురించి నీకేదో తెలపాలనుకున్నాను. కానీ ఏమీ తెలుపలేక పోతున్నాను. కానీ ఒక్కమాట. షేక్స్పియర్ "Love at first sight" అన్నది నా విషయంలో నిజం. నీవు నన్ను అర్థం చేసుకుంటే రేపు సాయంత్రం 5గం॥లకు గోదావరి సమీపాన నన్ను కలసి నా ఆశానయనాలను దీప్తిమంతం చేస్తావు కదూ....
'నీ' కావాలనుకొనే,

-సందీప్

ఉత్తరం రెండవసారి చదవడం ముగించిన నీలిమ 'ఈ అబ్బాయికి పిచ్చిగాని పట్టిందా? అనుకుంది. 'లేదు, లేదు. పట్టబోతోంది'. తను ఏదో ఒకటి చేయాలి అనుకున్నది. ఆమె ఆలోచనలు ఒక కొలిక్కి చేరుకొనే సరికి మెట్ల దగ్గర అలికిడైంది. వెంటనే ఉత్తరాన్ని ఎదురుగా ఉన్న పుస్తకంలో పెట్టింది. "నీలిమా!" అంటూ పైకి వచ్చిన రఘురామ్ "ఏమిటి? భోజనానికి రాకుండా ఇక్కడేం చేస్తున్నావ్'?" అన్నాడు. పుస్తకాలు తీస్కొని నీలిమ మాట్లాడే లోపలే, "నువ్వు ముందువెళ్ళి భోజనం చేసిరా, పరీక్షలు దగ్గర కొస్తున్నాయి. ఇంకాసేపు చదువుదువుగాని" అన్నాడు. "నువ్వు భోజనం..." అని నీలిమ అనబోతుంటే "నేను చేసే వచ్చాను. నువ్వు త్వరగా కానీ, అమ్మ నీకోసం చూస్తోంది" అన్నాడు. నీలిమ పుస్తకాలవంక, అన్నవంక భయంగా చూసి, క్రిందకు దిగింది. రఘురామ్ నీలిమ పుస్తకాన్ని చేతిలోకి తీసుకున్నాడు. ఉత్తరం జారి క్రింద పడింది. చదవకూడదనుకొంటూనే చదవడం ముగించి పుస్తకంలో పెట్టిన తరువాత నీలిమ వచ్చింది.

రఘురామ్ ఏమీ అడగకముందే "ఆకలిగా లేదు, పాలు త్రాగి వచ్చాను. తలపోటు కూడా వస్తోంది. వెళ్ళి పడుకుంటాను" అంది. " ఆగమ్మా! కాసేపు కూర్చో" అని ఆమె ముఖంలోకి చూశాడు. నెమ్మదిగా "రేపు సాయంత్రం సందీప్ దగ్గరకు వెళ్తున్నావా?" అన్నాడు. ఆమె మౌనాన్ని చూసిన రఘురామ్ "ఇది ప్రేమించే వయసుకాదు, చదువుకొనే వయసు మాత్రమేనని వీళ్ళకెలా చెప్పేది?"" అని స్వగతంలా అనుకొన్నాడు. నీలిమ చివ్వున తలెత్తి "అన్నయ్యా! నువ్వు నన్ను సరిగా అర్థం చేసుకోలేదు. నేను రేపు సాయంత్రం వెళ్ళేది సందీప్ ఆశానయనాలను దీప్తిమంతం చేసేందుకు కాదు. నా కిలాంటివి గిట్టవని గట్టిగా వార్నింగివ్వడానికి" అని అంది. వెంటనే రఘురామ్ "నువ్వు అలానే చేస్తావని నాకు బాగా తెలుసు. కానీ నేను ఆలోచిస్తున్నది. సందీప్ గురించి" అని, ఒక నిర్ణయానికి వచ్చి"రేపు సాయంత్రం నేను కూడా వస్తున్నాను. నేనే ముందు సందీప్‌ను కలుస్తాను. నేను కలిసిన తరువాత నువ్వు అక్కడికి రావాలి. " అన్నాడు. నీలిమ సరేనని తలవూపి డాబాదిగి వెళ్ళి నిద్ర పోయింది.

తెల్లవారింది. సాయంత్రమైంది. గోదావరి ఒడ్డున చల్లగా ఉంది. జనసంచారానికి దూరంగా ఒడ్డుమీద సందీప్ కూర్చొని వున్నాడు. ఊహాలోకంలో తేలుతూ దూరంగా నావలు అటు, ఇటు కదులుతున్నాయి, టీనేజ్ కుర్రాడి మనస్సులా. అంతలో అతని భుజంపైన చెయ్యి పడింది. తలత్రిప్పి చూడగా అపరిచిత వ్యక్తి, "ఎవరు మీరు" అంటుండగానే... "నేను నీలిమ అన్నయ్య రఘురామ్‌ని" అని అతనంటూంటే, సందీప్ కళ్ళలో అనేక భావాలు కదిలి మాయమయ్యాయి. రఘురామ్ "పద, నీలిమ దగ్గరకి వెళ్దాం" అని దూరంగా కూర్చున్న నీలిమ దగ్గరకు అతణ్ణి తీసుకు వెళ్ళాడు. అయోమయంగా అతణ్ణి అనుసరించాడు సందీప్.

ముగ్గురూ ఇసుకలో కూర్చున్నారు. ఇద్దరూ తన మాటలను అర్థం చేస్కొనే స్థితిలో ఉన్నారని గ్రహించిన రఘురామ్ మెల్లగా నోరు విప్పాడు. "మీరింకా 'టీనేజ్'లోనే ఉన్నారు. మీ కళ్ళకి ప్రతిదీ అద్భుతంగానే కన్పిస్తుంది. కనిపించే ప్రతి అందమైన వారిని చూసి 'ప్రేమించామని అనుకుంటారు'. కాని అది ప్రేమ కాదు. కేవలం ఆకర్షణ మాత్రమే." ఇద్దరూ తలలెత్తి రఘురామ్ వైపు చూశారు. అతడు వారివంక చూస్తూ "కానీ, నీలిమ దానిని అధిగమించి కొంచెం ఆలోచించింది. అది ఆమె పరిసరాల ప్రభావం కావచ్చు. నువ్వు ఇంకాస్త ఒత్తిడిని ఆమెపై తీసుకువస్తే ఆమెకూడా 'నువ్వనుకొనే' ఈ 'ప్రేమలో' పడిపోతుంది. సందీప్!"Love at first sight" అన్నది మీ వయసువాళ్ళకు వర్తించదు. జీవితంలో స్థిరపడి మంచి, చెడు అర్థం చేస్కొనే వాళ్ళకి మాత్రమే ఈ మాటలు వర్తిస్తాయి. మీ కాళ్ళమీద మీరు నిలబడకుండా పెద్దవాళ్ళు ఒప్పుకోకపోయినా పెళ్ళిచేస్కొని ఎలా జీవిస్తారు? యువత ఈ విధంగా అనాలోచితంగా ప్రవర్తిస్తే మన ప్రగతి పూర్తిగా నాశన మవుతుంది." అన్నాడు ఆ మాటలు వింటున్న సందీప్ కల్పించుకొని" కాని రఘురామ్‌గారు, నేను నీలిమను మనస్ఫూర్తిగా ప్రేమించాను. తనుకూడా నన్ను ఇష్టపడితే పెద్దవాళ్ళు ఒప్పుకోక పోయినా ఆమెను పెళ్ళి చేస్కోగలను. మాఇద్దరికి సరిపడా సంపాదించగలను." అన్నాడు. "అదే ఎలా సంపాదించ గలవు?" అన్నాడు రఘురామ్. "ఏదో ఒకలాగా. అప్పటి పరిస్థితుల్ని బట్టి" అన్నాడు సందీప్. వెంటనే రఘురామ్ "సందీప్! ఆవేశపడకు ఈ రాత్రంతా ఆలోచించి రేపు నాకు నీ నిర్ణయం ఇక్కడకు వచ్చి చెప్పు" అన్నాడు.

సందీప్‌కి ఆలోచించిన కొలది తను చేసిన తప్పు అర్థం కాసాగింది. అతని మనసుకు కప్పిన మాయపొర చిన్నగా విడిపోయింది. వివేకం అతని వెన్ను తట్టగా, మరుసటి రోజు రఘురామ్, నీలిమలను కలసి“క్షమించండి నీలిమగారూ” అన్నాడు. “ఫరవాలేదు, దానిలో ఏముందిలెండి” అంది నీలిమ. అపుడు రఘురామ్ నెమ్మదిగా “సరే! నేను చెప్పేది చేస్తారా? ఇద్దరూ ముందు మీ చదువులు పూర్తి చేయండి. ఆ తరువాత ఆలోచించుకోండి. ” అన్నాడు. ఇద్దరూ తలలు ఊపి “ మేము మా చదువులు ముందు పూర్తి చేస్తాం. అప్పటి వరకు పెళ్ళి గురించి ఆలోచించం” అన్నారు. నీలిమ, సందీప్‌లు ఇద్దరూ Ph.D పూర్తి చేశారు. ఇద్దరికీ పూనా యూనివర్శిటీలో మంచి ఉద్యోగాలు వచ్చాయి. రఘురామ్ పెద్దల అనుమతితో ఇద్దరికి పెళ్లి చేశాడు.

❀ ❀ ❀

‘డిన్నర్ చాలా బాగుంది” అని ఎవరో అనుకొంటూంటే గతం నుండి బయటపడ్డ రఘురామ్ వారివంక ఆరాధనగా చూశాడు. డిన్నర్ పూర్తయింది. నీలిమ, సందీప్ ఆరోజురాత్రి 11 గంటల బండికి పూనా వెళ్తున్నారు. అందరూ గేటు దగ్గర వీడ్కోలు పలికారు. రఘురామ్ మాత్రం స్టేషన్‌కి వచ్చాడు. “మేము ఈ స్థితిలో ఉండడానికి కారకులు మీరే. మీకు ఏ విధంగా ....”అని సందీప్ అంటూంటే రఘురామ్ వెంటనే “ఏమిటా మాటలు” అని వారించాడు. నీలిమ వెంటనే “లేదన్నయ్యా నీవేగనుక లేకుంటే మేము డాక్టరేట్స్ కావడం ఏమిటి? అసలు ఏమీ కాకుండా మామూలు నీలిమ, సందీప్‌లుగా ఉండేవాళ్ళం. ఇదంతా నీ చలవే” అన్నది. వెంటనే రఘురామ్ “లేదమ్మా, నేను లేకపోయినా మీరు ఇటువంటి నిర్ణయాలు తీస్కోవాలి. బుద్ధిమంతులెవరైనా ఈ నిర్ణయం తీస్కోగలరు. కాకపోతే నేటి సినిమాలు, చెడును ప్రేరేపించే నవలల ప్రభావాలకు లొంగకుండా మనసును అదుపులో ఉంచుకొనడమే చేయవలసింది.” అంటూ చిరునవ్వుతో రైలునుండి క్రిందకు దిగాడు. నవదంపతులతో, నవశకానికి నాందిగా, జీవిత గమ్యాన్ని చేర్చే జీవననౌకలా రైలు బయలుదేరింది.

❀ ❀ ❀

## పద్దెనిమిది ప్రత్యేకత

మహాపురాణాలు - 18
ఉపపురాణాలు - 18
ఉపోప పురాణాలు - 18
తెలుగు భారతములోని పర్వములు - 18
మహాభారత యుద్ధము జరిగిన రోజులు - 18
భగవద్గీతాధ్యాయములు - 18
మహాభారతములోని సైనికుల సంఖ్య - 18 అక్షౌహిణులు
“ అక్షౌహిణి’ అంటే
21870 ఏనుగులు - 2+1+8+7+0 = 18
21870 రథములు - 2+1+8+7+0 = 18
65610 గుఱ్ఱములు - 6+5+6+1+0 = 18
109350 కాల్బలము - 1+0+9+3+5+0 = 18
యజ్ఞమునందు ఋత్విక్కులు - 18
శక్తి పీఠములు - 18
మోక్ష కారణములు - 18
వ్యాసుని అదృష్టసంఖ్య - 18
శబరిమలై మెట్లు - 18

సేకరణ : బాలభాస్కర్
బి.యస్సీ. ప్రథమ సంవత్సరం

# రూపకాదర్శం

వీనులకు కంటి కొకసారె విందు గూర్చు
రూపకము సాహితికి నికషోపలమ్ము
అతిథిసుందర! ఒక్కడవైన నేమి
వచ్చి కూర్చుండుమా తొలివరుసలోన!

# నాడు - నేడు (శ్రవ్య రూపకం)

**లౌడ్ స్పీకర్‌లో సమైక్యగీతం - ఒకే తోట పువ్వులం - ఒకే తల్లి బిడ్డలం - మనమంతా.**

సూత్రధారుడు: దేశం నలు దిక్కులనుంచీ విచ్చేసినయువ ప్రతినిధులకు స్వాగతం. స్వాతంత్ర్యానంతరం, ప్రజాస్వామ్య భారతదేశంలో పుట్టి పెరిగిన యువతీ యువకులతో ఈ సమావేశం జరగడం గొప్ప విశేషం. మన యువతరం దేశ స్వాతంత్ర్య పరిరక్షణకూ, జాతి గౌరవానికీ ప్రతీక.

1942 క్విట్ ఇండియా ఉద్యమంలో అప్పటి యువత ఎలాంటి పాత్ర నిర్వహించింది? నేటి యువతకు అది ఎలా ప్రేరకమైంది? ఈనాడు దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారంలో యువత పాత్ర ఎలాంటిది? అనే పలు ప్రశ్నలకు సమాధానాలు అన్వేషించడమే గాక యువత ఆత్మావలోకనం చేసుకొనేలా చెయ్యడం ఈ సమావేశలక్ష్యం. ఇప్పుడు ఒక్కొక్కరూ వేదిక మీదకు వచ్చి తమతమ అభిప్రాయాలను వ్యక్తం చెయ్యవలసిందిగా ఆహ్వానిస్తున్నాను.

(చప్పట్లు)

క్విట్ ఇండియా ఉద్యమం స్వాతంత్ర్యోద్యమంలో మహత్తరమైన ఘట్టం. రాయబారాలు, ఒప్పందాలు, ప్రయత్నాలన్నీ విఫలం కావడంతో భారతీయులకు ఆంగ్లేయులతో పోరు తప్పని సరి అయింది. బ్రిటిష్ పాలకుల దమన నీతి రోజు రోజుకూ పెచ్చు పెరగసాగింది. క్విట్ ఇండియా ఉద్యమ ప్రారంభానికి రంగస్థలం బొంబాయి. బొంబాయిలో జరిగిన సమావేశంలో గాంధీజీ ఇచ్చిన 'కరోయామరో' అనే నినాదం ఆనాటి ప్రజల్లో నూతనోత్సాహాన్ని నింపింది. 'సాధిద్దాం లేదా మరణిద్దాం' - సంపూర్ణ స్వాతంత్ర్య సముపార్జనే మనలక్ష్యం. "అన్న గాంధీజి మాటలు దేశ ప్రజల్ని ఉత్తేజితుల్ని చేశాయి. ఎక్కడ చూసినా దేశమంతా నినాదాలు, ఊరేగింపులూ ...

(ఇంక్విలాబ్ జిందాబాద్ ... విప్లవం వర్ధిల్లాలి)

మహాత్మాగాంధీ పిలుపునందుకున్న యువతలో ఉత్సాహం కట్టలు తెంచుకొంది. యువనాయకులు ఉద్యమాన్ని సమర్థతతో నడిపించారు. భారతీయులు తలచుకుంటే ఈ దేశంలో ఆంగ్లేయుల మనుగడే అసాధ్యం" అని యువత ఆనాడు నిరూపించింది.

పాట : (మా కొద్దీ తెల్లదొరతనము)

డా ॥ అశోక్‌పాండే : మితవాది అయిన గాంధీజి 'కరోయామరో' 'డూ ఆర్ డై' అనే నినాదాలిచ్చి ప్రజల్ని స్వాతంత్ర్య సంకల్ప బద్ధుల్ని చెయ్యడం ఈ ఉద్యమంలో గొప్ప విశేషం.

*(నినాదాలు - సాధిద్దాం లేదా మరణిద్దాం)*

రవీంద్రసంద్ : స్వాతంత్ర్య సముపార్జనకు 1957 సిపాయిల తిరుగుబాటుతో ప్రారంభమై అవిచ్ఛిన్నంగా సాగిన అనేక ఉద్యమాల్లో చివరిది, క్విట్ ఇండియా ఉద్యమం. దీనితో ప్రజల్లో నూతన, చైతన్యం పెల్లుబికింది. ప్రభుత్వ శాసనాలను సైతం ప్రజలు ఉల్లంఘించడం మొదలుపెట్టారు.

చంద్రశేఖరరావు : క్విట్ ఇండియా ఉద్యమం దేశవ్యాప్తమైన విప్లవం. ఆంధ్ర ప్రదేశ్‌లో టంగుటూరి ప్రకాశం పంతులు, తెన్నేటి విశ్వనాథం మొదలైనవారు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. దండు నారాయణరాజు గారు జైలులోనే స్వర్గస్థులయ్యారు.

కుమారి సీమాకోహలి : పెద్ద పెద్ద నాయకులంతా అరెస్టయి జైళ్లలో ఉంటే యువతరం ముందుకు వచ్చి సుసంఘటితంగా ఉద్యమాన్ని నడిపించడం క్విట్ ఇండియా ఉద్యమం ప్రత్యేకత.

*(దేశభక్తి గీతం - స్వాతంత్ర్యము మా జన్మహక్కని చాటండి)*

కుమారి సంగీతాయాదవ్: క్విట్ ఇండియా ఉద్యమానికి స్త్రీలు కూడా బలం చేకూర్చారు. విజయలక్ష్మీ పండిట్, సరోజినీ నాయుడు, కస్తూరిబా గాంధీ లాంటి ఎందరో వీరనారీమణులు తమ సాహసాన్ని ప్రదర్శించారు.

కుమారి చంద్రకాంత సోనీ: స్వాతంత్ర్యోద్యమ కాలంలో కవులు దేశభక్తి పూరితాలైన ఎన్నో కవితలు, పాటలు వ్రాసి ప్రజల్ని ఉత్తేజపరచారు. వాటిలో వందేమాతరం, జనగణమన, ఎన్నదగినవి.

*(ఝుండా ఊంచా రహే హమారా.....)*

*ఏ దేశ మేగినా ఎందు కాలిడినా, ఏ పీఠ మెక్కినా ఎవ్వరెదురైన పొగడరా*

*నీ తల్లి భూమి భారతిని నిలపరా నీ జాతి నిండు గౌరవము)*

సూత్రధారుడు: ఆగస్టు విప్లవం, ఒక సవాలుగా స్వీకరించి యువత నడిపిన విప్లవం. అప్పటి యువత దేశమాత దాస్య శృంఖలాలను తెంచి స్వేచ్ఛా వాయువుల్ని పీల్చే అవకాశాన్ని కల్పించింది. ఇప్పుడు మన ముందున్న దేశ సమస్యల పరిష్కారంలో యువత పాత్ర ఎలాంటిది? మాతృభూమి పట్ల ఇప్పటి యువత బాధ్యత ఏమిటనేది ఇపుడు ఆలోచిద్దాం. ఒక్కొక్కరు వచ్చి అభిప్రాయాలను ప్రకటించండి.

కుమారి మీనాక్షి: క్విట్ ఇండియా ఉద్యమంలో మనమేం సాధించాం. దాని నుంచి మనం ఏం నేర్చుకొన్నాం. మన మీద దాని ప్రభావం ఏమిటి? అనేది తప్పనిసరిగా ఆలోచించాలి. దురదృష్టం ఏమిటంటే పూర్వంలా "దేశం కోసం ఏమైనా చేద్దాం' అనే భావం మనలో లేకుండా పోతోంది. క్విట్ ఇండియా ఉద్యమం గడచిన విప్లవం కావచ్చు. కానీ ఆ ఉద్యమ ప్రభావం ఎల్లప్పుడూ జాతి సంఘటిత శక్తికి ప్రతీకగా నిలిచి ఉంటుంది. ఈనాడు రాజకీయ నాయకుల్లో స్వార్థం పెరిగిపోతున్నది. అందుకే మనం సంఘటితమై దేశ పురోభివృద్ధికి కృషి సాగించాల్సిన అవసరం ఆసన్నమైంది.

దినేష్ పాండే: నవ యువకుల్లో కులమతాలు తెచ్చిన అభిప్రాయ భేదాలు సత్వరం తొలగిపోవాలి. చదువులు సమతా భావాలు నేర్పాలి. సభలు, సమావేశాలు, పరస్పర సలహా సంప్రదింపుల ద్వారా అడ్డుగోడలు తొలగించుకొని ఒకే తాటి మీద నడవగలిగినపుడే మనం దేశ సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యగలుగుతాం.

కుమారి శుభా దీక్షిత్: నేటి యువతకు ఉత్సాహం అయితే ఉందిగాని తెలివితేటలు కొరవడ్డాయి. క్విట్ ఇండియా ఉద్యమం నాటి నేతృత్వం చాలా దృఢమైంది. అప్పటి యువత తమ నాయకుల్ని అనుసరించింది. వారి ఆలోచనలు ఆదర్శాల ముందు బ్రిటీష్ ప్రభుత్వం నిలవలేకపోయింది. యువశక్తి స్వార్థాన్ని, విభేదాల్ని మరచి దేశ స్వాతంత్ర్య సముపార్జనకు ముందు కురికింది. ఇప్పుడు ఆ ఆదర్శాలు లేవు. దేశ పరిస్థితిని గురించిన ఆలోచనలూ లేవు. ఇలాంటి స్థితి తొలగిపోవాలి. అంటే ఉన్నతమైన ఆదర్శాలతో, ఉదాత్తమైన ఆలోచనలతో యువత దేశ పురోభివృద్ధికి కృషి చెయ్యాలి.

జీవన్ చంద్రకాండ్ పాల్: అప్పటిది సామూహిక ఉద్యమ యుగమైతే ఇప్పటిది వ్యక్తిగత ఉద్యమ యుగం. ఇప్పుడు నాయకత్వం అవసరం లేనేలేదు. స్వతంత్ర దేశంలో హింసకూ, విధ్వంసానికీ తావులేదు. ప్రభుత్వ ఆస్తుల్ని ధ్వంసం చెయ్యడం, స్కూళ్లను, కాలేజీలను సమ్మెల పేరుతో మూయించడం, రాస్తారోకోలు నిర్వహించడం, బందల పేరుతో ప్రజా జీవనాన్ని స్తంభింపజెయ్యడం లాంటి పనుల్ని ఇక మీదనైనా చెయ్యకుండా ఉండడం దేశానికి శ్రేయస్కరం. ఇప్పుడేమీ విదేశీ

ప్రభుత్వం లేదే? ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చెయ్యడమంటే మన ఆస్తిని మనం ధ్వంసం చేసుకొన్నట్లే.. ఇది వివేకం అనిపించుకుంటుందా? అభిప్రాయాల్ని సూచించడం, నచ్చని సిద్ధాంతాల్ని వ్యతిరేకించడం ప్రజాస్వామ్య వ్యవస్థలో తరచూ జరుగుతూ ఉండవచ్చు. కానీ గొర్రె దాటుగా, ఆలోచనా శూన్యంగా, ఆవేశపూరితంగా ప్రజలు నడిస్తే ప్రజాస్వామ్యం కుంటు పడుతుంది. పరిస్థితుల్ని తమకు అనుకూలం చేసుకోవడానికి స్వార్థ పూరిత రాజకీయ నాయకులు యువశక్తిని దుర్వినియోగం చేస్తారు. దీన్ని యువశక్తి గ్రహించాలి. నిరసన పద్ధతుల్లో కూడా మార్పు రావాలి. హింసకు తావులేని కొత్త పద్ధతుల్ని అన్వేషించాలి. నా దృష్టిలో కాలం యువతరం నుంచి ఆశించేది ఇదే. స్వాతంత్ర్యోద్యమం ద్వారా మన పూర్వులు చేసిన త్యాగాలు, మనకిచ్చే సందేశం ఇదే. రకరకాల రంగు రంగుల పుష్పాలు గుబాళించే పూదోట మన దేశం. ఆ పూదోట అవిరామంగా గుబాళించడానికి కృషి చేద్దాం.

*(సమైక్యగీతం - ఒకే తోట పువ్వులం - ఒకే తల్లి బిడ్డలం - మనమంతా)*

హిందీ మూలం : శ్రీ వీరేంద్ర గోపాల్

తెలుగు సేత : డాక్టర్ వి. వల్లభరావు

హిందీ లెక్చరర్

(ఆకాశవాణి వారి సౌజన్యంతో సంక్షిప్తం)

## పాపం - కాకి

ఎక్కువ గోల - కాకిగోల

ఎక్కువ నలుపు - కాకి నలుపు

చేరరానిది - కాకులు దూరని కారడివి

లోకం గురించి తెలియనివాడు - పిల్లకాకి

లోకులు - పలుకాకులు

ముట్టుకోరానిది - కాకి ముట్టిన కుండ

అందగత్తెకు, అనాకారికి పెళ్ళి - కాకి ముక్కుకి దొండపండు

నమ్మరాని కథ - కాకమ్మ కథ

హీనపు బ్రతుకు - కాకి బ్రతుకు

కుహనా బంగారం- కాకి బంగారం

అల్లరి చిల్లర మూక - కాకి మూక

తినరానివి - కాకి దొండ

కష్టాల్లో చిక్కుకున్నవాడు - కంపన బద్ధ కాకి.

సేకరణ : ఇ. ప్రసన్న

బి.యస్సీ. ప్రథమ సంవత్సరం

## పత్రికలు - మన పరిశోధకులు : I

# నూతన అణువుల రూపకల్పనకు మార్గం సుగమం

లొయోలా కళాశాలలో పనిచేస్తున్న వి. అశోక్‌బాబు మిథిలీన్‌బై సాక్రిలమైడ్ అనే పదార్థ అణువుల్లోని పరమాణువుల మధ్య ఉన్న బలస్థిరాంక విలువలూ (స్ట్రెచింగ్), వాటి మధ్య కోణాల (బెండింగ్) విలువలనూ కనుక్కోవటం ద్వారా దేశంలోని శాస్త్రపరిశోధకుల్లో గుర్తింపుపొందారు.

బాబా ఎటామిక్ రీసెర్చి సెంటర్ (బొంబాయి) లో గత ఏడాది డిసెంబరు 21 నుండి 23 వరకూ జరిగిన నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ కరెంట్ ట్రెండ్స్ ఇన్ ఎటామిక్ అండ్ మాలిక్యులర్ ఫిజిక్స్‌లో 'స్ట్రక్చర్ ఆఫ్ మిథిలీన్‌బై సాక్రిలమైడ్ ఫ్రమ్ వైబ్రేషనల్ స్పెక్ట్ర' అనే పత్రాన్ని అశోక్‌బాబు సమర్పించారు. ఈ కాన్ఫరెన్స్‌ను ఇండియన్ సొసైటీ ఆఫ్ ఎటామిక్ అండ్ మాలిక్యులర్ ఫిజిక్స్, ఇండియన్ ఫిజిక్స్ అసోసియేషన్, బోర్డ్ ఆఫ్ రీసెర్చి ఇన్ న్యూక్లియర్ సైన్సెస్‌లు స్పాన్సర్ చేశాయి. చాలా పదార్థాల్లో బలస్థిరాంక విలువలు ఇంకా కనుక్కోకుండా ఉన్న తరుణంలో అశోక్‌బాబు చేసిన పరిశోధన ఇలాంటి పరిశోధనల ప్రగతికి తోడ్పడుతుంది. ఈ విలువల ద్వారా కొత్త అణువులను రూపొందించటానికి ఎంత శక్తిని వినియోగించాలో తెలుస్తుంది. అదే విధంగా బలస్థిరాంక విలువలనుండి కంపన పౌనఃపున్యాలను కూడా కనుక్కోవచ్చు. ఈ పౌనఃపున్యాల విలువలు రేడియో టి.వి. మొదలైన ప్రసారాలకు ఉపయోగపడతాయి.

మిథిలీన్‌బై సాక్రిలమైడ్ అణువులోని పరమాణువుల మధ్య ఉన్న బలస్థిరాంకాలను అశోక్‌బాబు నార్మల్ కో ఆర్డినేట్ అనాలిసిస్ పద్ధతి ద్వారా కనుక్కున్నారు. పదార్థ ఐసోటోప్‌ల పౌనఃపున్యాలను కూడా లెక్కలోకి తీసుకుని, ప్రయోగ పూర్వకంగా తెలిసిన కంపన పౌనఃపున్యాలను ఉపయోగించి బలస్థిరాంకాలను కనుక్కోవటాన్ని నార్మల్ కో ఆర్డినేట్ అనాలిసిస్ అంటారు. అదే విధంగా ఒక అణువులోని పరమాణు సంఖ్య సమానంగా ఉండి పరమాణు భారాలు వేరువేరుగా ఉన్నదాన్ని ఐసోటోప్ అంటారు. ఉదాహరణకు ద్విపరమాణుక హైడ్రోక్లోరిక్ యాసిడ్ (ఉదజనికామ్లం) అణువులోని పరమాణులోని పరమాణువుల మధ్య ఉన్న బలస్థిరాంక విలువలను సాధారణ సూత్రం ద్వారా సులభంగా కనుక్కోవచ్చు. త్రిపరమాణుక అణువైన నీటిలో ఆక్సిజన్, హైడ్రోజన్‌ల మధ్య ఉన్న రెండు బలస్థిరాంక విలువలను, వాటి మధ్య ఉన్న కోణానికి (బెండింగ్) చెందిన కంపన పౌనఃపున్యాలను కనుక్కోలేరు. ఎందువల్లనంటే గణిత పద్ధతి ప్రకారం తెలియని రాశుల సంఖ్య, సమీకరణాల సంఖ్య సమానంగా ఉండాలి. అందువల్ల ఇటువంటి సందర్భాల్లో అణువుల ఐసోటోప్‌ల పౌనఃపున్యాలను కూడా లెక్కలోకి తీసుకుని బలస్థిరాంకాలను కనుక్కోవాల్సి ఉంది. ఈ విధంగా పెద్ద అణువుల విషయంలో కూడా ఐసోటోప్‌ల పౌనఃపున్యాలను లెక్కలోనికి తీసుకుని ప్రయోగ పూర్వకంగా తెలిసిన కంపన పౌనఃపున్యాలను ఉపయోగించి నార్మల్ కో-ఆర్డినేట్ అనాలసిస్ పద్ధతి ద్వారా బలస్థిరాంకాలను కనుక్కుంటారు.

అయితే పెద్ద అణువుల విషయంలో కనుగొనాల్సిన బలస్థిరాంకాల సంఖ్య, ప్రయోగపూర్వకంగా తెలిసిన పౌనఃపున్యాల సంఖ్యకంటే ఎక్కువగా ఉంటుంది. అప్పుడు తెలియని బలస్థిరాంక విలువలను మొదట నున్నాగా తీసుకుని ట్రైల్ అండ్ ఎర్రర్ పద్ధతి ద్వారా నార్మల్ కో ఆర్డినేట్ పద్ధతి కంప్యూటర్ ప్రోగ్రాంను ఉపయోగించి వాటి విలువలను కనుక్కుంటారు. అంటే ప్రయోగ పూర్వక పౌనఃపున్యాల విలువలతో, లెక్కించిన పౌనఃపున్యాల విలువలు సమానమయ్యేంత వరకూ బలస్థిరాంకాలను మార్చుతూ ఉంటారు. ఈ పద్ధతిలోనే 'మిథిలీన్ బైసాక్రిలమైడ్ బలస్థిరాంకాలను కనుక్కున్నారు. ఈ పద్ధతివల్ల మిథిలీన్ బైసాక్రిలమైడ్ నిర్మాణానికి దగ్గరగా ఉన్న ఇతర అణువుల మధ్య ఉన్న బలస్థిరాంకాలతో కూడా ఇవి దాదాపు ఏకీభవిస్తాయి.

ప్రయోగపూర్వక పౌనఃపున్యాలను తెలుసుకోవటానికి ఆ పదార్థపు ఇన్‌ఫ్రారెడ్, ఫార్-ఇన్‌ఫ్రారెడ్, రామన్ వర్ణపటాలను రికార్డు చేశారు. ఇన్‌ఫ్రారెడ్ వర్ణపటాన్ని కాకతీయ విశ్వవిద్యాలయంలోని స్పెక్ట్రామీటర్ కేంద్రంలోనూ, ఫార్-ఇన్‌ఫ్రారెడ్, రామన్ వర్ణపటాలను మద్రాసు ఐ.ఐ.టి. లోనూ రికార్డు చేశారు. అదే విధంగా వరంగల్లులోని రీజినల్ ఇంజినీరింగ్ కాలేజీకి చెందిన కంప్యూటర్‌ను నార్మల్ కో-ఆర్డినేట్ అనాలసిస్ కోసం ఉపయోగించారు. వర్ణపటాల ద్వారా వాటి పౌనఃపున్యాలు తెలుస్తాయి. ఈ వర్ణపటాలలోని వేరువేరు బంధాల మధ్య ఉన్న పౌనఃపున్యాలను ఉపయోగించి కంప్యూటర్ ద్వారా వాటి బలస్థిరాంకాలను కనుక్కున్నారు. *('ఈనాడు' సౌజన్యంతో)*

## స'మీక్షణం'

స్రష్ట చేసిన ఈ ప్రపంచకము ఘనమొ
కవి ఘటించిన నూత్న జగమ్ము వరమొ
అక్షరగవాక్షముల నుండి వీక్ష సేయు
మీ క్షణము నీదె సుమ్ము సహృదయమౌళి!

# సాహిత్య బహుమతి విజేత టోనీమారిసన్

జి. లక్ష్మీ నరసయ్య
పి.జి. ఆంగ్లశాఖ

టోనీ మారిసన్ అమెరికాలోని ఓహియో రాష్ట్రంలో లొరైన్ పట్టణంలో ఒక పేద ఆఫ్రో అమెరికన్ (నల్లజాతి) కుటుంబంలో 18-2-1931న జన్మించింది. జీవితంలో ఈమెకు తొలి ఆదర్శం వాళ్ల అమ్మమ్మ. ఆమె ఎదిగిన ఆడపిల్లల్ని తెల్లవాళ్లు హింసిస్తారనే భయంతో ఎనిమిది మంది పిల్లల్ని తీసుకొని ఇల్లు వదలి ఉత్తర అమెరికా వెళ్లింది. టోనీకి మరో ఆదర్శం తల్లి. తాను డిగ్రీ చదువుతున్న రోజుల్లో పరమహీనమైన పనులు చేయడం ద్వారా తన తల్లి తనకి క్రమం తప్పకుండా డబ్బులు పంపిన సంగతి ఆమెను కదిలించింది. జాతి వివక్షతకు గురవుతూ కూడా వీలున్నంత హుందాగా బ్రతికిన తన తండ్రి ద్వారా కూడా ఈమెకు మంచి వ్యక్తిత్వం అలవడింది. నలుగురు పిల్లల్లో రెండవదైన టోనీమారిసన్ శ్రద్ధగా చదివి 1953లో బి.ఎ.(హోవార్డ్ యూనివర్సిటి) పూర్తి చేసింది. తన ఎం.ఏ డిగ్రీ కోసం ఫక్నర్, వర్జీనియా ఉల్ఫ్‌ల మీద సిద్ధాంత వ్యాసాలు వ్రాసింది. నాటకాల్లో, సంగీత కార్యక్రమాల్లో మొదటి నుంచి ఉత్సాహంగా పాల్గొనేది. ఈమె తాత వయొలిన్ విద్వాంసుడు. తల్లి దండ్రులు చిన్నప్పటి నుంచీ ఉత్కంఠనీ, ఉత్సుకతనీ కలిగించే దయ్యాల, భూతాల కథలు చెబుతూ ఉండేవారు. వీరు ఈ కథలు చెప్పే తీరు తన రచనల్నీ కథాసంవిధానాన్ని ప్రభావితం చేసిందని మారిసన్ చెప్పుకొన్నది. యౌవన దశలోనే రష్యన్, ఫ్రెంచి క్లాసికల్ నవలల్ని చదివింది. వాటిలోని 'నిర్దిష్టత' ఈమెను బాగా ఆకర్షించింది. "సాహిత్యంలో సమస్యను ఎంత లోకలైజ్ చేస్తే అంత యూనివర్సల్‌గా ఆ సాహిత్యం తయారవుతుందని ఆమెకు నమ్మకం కుదిరింది." ఇక ఇంగ్లీషు నవలల్ని ఒక ఉద్యమంలాగా చదివేది.

తను చదువుకొనే రోజుల్లోనే హెరాల్డ్ మారిసన్‌తో వివాహం జరిగింది. ఇద్దరు కొడుకులు కూడా. అనేక కాలేజీలతో పాటు 'హోవర్డ్ యూనివర్సిటీ'లో ఇంగ్లీషు లెక్చరరుగా పనిచేసింది. ప్రస్తుతం న్యూయార్క్‌లో ఉంటున్నది. "అమెరికన్ అకాడమీ అండ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్స్"లో సభ్యురాలు. "నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ది ఆర్ట్స్"లో క్రియాశీల సభ్యత్వం ఉంది. "రాండమ్ హౌస్ పబ్లికేషన్స్"లో సీనియర్ ఎడిటర్. దేశ వ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా అనేక విశ్వవిద్యాలయాల్లో విజిటింగ్ ప్రొఫెసర్.

తన నలభయ్యో ఏట ఈమె తన రచనా వ్యాసంగం ప్రారంభించింది. ఇప్పటివరకూ ఆరు నవలలూ, ఒక నాటకం, ఒక విమర్శనాత్మక గ్రంథం వ్రాసింది.

నవలలు : 1. ది బ్లూయెస్ట్ ఐ. (1970) 2. సూలా - 1974. 3. సాంగ్ ఆఫ్ సాలమన్ - 1977 4. టార్ బేబీ - 1983. 5. బిలవుడ్ - 1987. 6. ది జాజ్ - 1992

నాటకం : డ్రీమింగ్ ఆఫ్ ఎమెట్ - 1981.

విమర్శ : ప్లేయింగ్ ఇంద డార్క్; వైట్‌నెస్ అండ్ లిటరరీ ఇమాజినేషన్ - 1992

అవార్డులు : ది నేషనల్ బుక్ క్రిటిక్స్ సర్కిల్ అవార్డ్ - 1977 (సాంగ్ ఆఫ్ సాలమన్ నవలకు)
పులిట్జర్ ప్రైజ్ - 1988 ('ది బిలవుడ్' నవలకి)

తాను చేసిన విశిష్ట సాహిత్య కృషికి ప్రతిష్ఠాత్మకమైన నోబెల్ సాహిత్య పురస్కారం 1993లో టోని మారిసన్‌కు లభించింది. ఈమె వ్రాసినవి ఆరు నవలలే కానీ జీవన వైశాల్యాన్ని బట్టి చూస్తే ఒక్కో నవలా ఒక సజీవ గాథ. టోనీ మారిసన్ ని విశిష్ట రచయితల శ్రేణిలో నిలబెట్టిన 'సాంగ్ ఆఫ్ సాలమన్'ని ఇప్పుడు సమీక్షిద్దాం.

మిల్క్‌మాన్ అనే నల్లజాతి యువకుని వెంబడే నవలంతా నడుస్తుంది. మిల్క్‌మాన్ పుట్టిన దగ్గరినుంచీ అతడు తననూ, తనవాళ్ళ చరిత్రనూ తెలుసుకొని ఆత్మవిశ్వాసాన్నీ ఆత్మగౌరవాన్నీ పొందిన యువకుడుగా పరిణతి చెందే వరకూ జరిగిన

ఘటనలే నవలంతా చోటు చేసుకుంటాయి. ఇందులో భాగంగానే ఫ్లాష్‌బాక్ టెక్నిక్ ఆధారంతో తరతరాల నల్లజాతి చరిత్రను వెల్లడి చేస్తుందీ నవల. గిటార్ (మిల్క్‌మాన్ మిత్రుడు) అనే మరో యువకుని పాత్ర ద్వారా తిరగబడుతున్న నల్లజాతి యువతరం ఆకాంక్షలు వ్యక్తమవుతాయి. రక్తానికి రక్తం మరణానికి మరణం అంటున్న నల్లజాతి యువకుల ప్రతీకార వాంఛని గిటార్ పాత్ర బయట పెడుతుంది.

ఉత్తరమెరికాలోని మిచిగాన్‌లో డబ్బు కూడ బెట్టుకుని సుఖజీవితం గడుపుతున్న ఒక నల్లజాతి కుటుంబానికి చెందినవాడు మిల్క్‌మాన్. తనకు ఇద్దరు అక్కలు. తనకంటూ ఏ హక్కులేని తల్లి. తల్లి మీదా బిడ్డల మీద పెత్తనం చేసే తండ్రి. ఇలాంటి వాతావరణంలో చిన్నప్పటి నుంచీ స్వేచ్ఛలేని ఇరుకు జీవితాన్ని గడుపుతాడు మిల్క్‌మాన్. పసితనం దాటిన తరువాత కూడా తల్లి దగ్గర పాలు మరవకుండా ఇంకా తాగుతూ ఉండటం వల్ల చిన్నప్పటి నుంచీ అందరూ అతడ్ని మిల్క్‌మాన్ అని పిలిచేవారు. ఆ పేరే స్థిరపడి పోయింది. ప్రేమావేశాలకు సంబంధించి పరిమిత వాతావరణంలో మగ్గటం వల్ల అతనిలో ఒక ఆత్మ న్యూనతాభావం చోటు చేసుకుంటుంది. తల్లిని చీటికీ మాటికీ తిట్టడం, గదమాయించటం కొట్టటం చేస్తున్న తండ్రి పట్ల తెలియని అయిష్టత అతనిలో నాటుకు పోతుంది. తల్లిపట్ల బయటికి చెప్పుకోలేని ప్రేమ. అక్కలతో అతనికంత స్నేహం లేదు. ఇంట్లో అనాసక్తికరమయిన జీవితం గడుపుతున్న మిల్క్‌మాన్‌కి స్నేహితుడు గిటార్‌తో గడిపిన కొద్దిసేపూ మంచి రిలీఫ్.

మిల్క్‌మాన్‌కి పైలేట్ అనే మేనత్త ఉంది. తన తండ్రికీ ఆమెకూ సంబంధాలు ఎప్పుడో తెగిపోయిన కారణంగా వాళ్ళ మధ్య రాకపోకలు లేవు. జీవితంలోని అందాలపట్ల (ముఖ్యంగా స్త్రీల అందంపట్ల) ఆకర్షితుడవుతున్న వయసులో, అనుకోకుండా స్నేహితుడు గిటార్ వెంట మేనత్త ఇంటికి వెళతాడు మిల్క్‌మాన్. ఆమె మాటలూ ప్రవర్తనా అతణ్ణి వివశుణ్ణి చేస్తాయి. పైలేట్ మనవరాలు హాగర్‌ని చూసి గుండె లయ కూడా తప్పుతుంది. ఇంతకు ముందు ఎన్నడూ పొందని మంచి అనుభూతిని అక్కడ పొందుతాడు. తన ఇంట్లో ఎన్నడూ లభించని ఆత్మ విశ్వాసం అక్కడ అతనికి దొరుకుతుంది. ఆ ఇంట్లో అందరూ స్త్రీలే. స్త్రీలు తనని గుర్తించి ఒకమేరకు అభినందిస్తున్నారనే స్పృహ అతడిలో తెలియని హుషారునీ, ఆనందాన్నీ పెంచుతుంది. వాటిని అలా నిలుపుకునే నిమిత్తం అతడు తరచుగా అక్కడికి వెళుతుండేవాడు. తండ్రి వారించినా ఫలితం ఉండదు. క్రమంగా తనకీ హాగర్‌కీ శారీరక ఆకర్షణ పెరగటం, ఆమెతో కలిసి శారీరక సుఖాన్ని అనుభవించటమూ జరుగుతుంది. మనసు వికసించడం మొదలైనాక పరిసరాలను గమనించడం మొదలు పెట్టాడు మిల్క్‌మాన్.

తనచుట్టూ జరుగుతున్న ఘటనలు కొన్ని అతడికి అర్థంకావు. తాను ఉంటున్నచోట తరచుగా నీగ్రోలను తెల్లవాళ్ళు బహిరంగంగా కొట్టడం, చంపడం, నీగ్రో యువతుల్ని రేప్ చేయడం పసిపిల్లల్ని కూడా హింసించడం మిల్క్‌మాన్ గమనిస్తాడు. ప్రతీకారంతో నల్లజాతి యువకులు తెల్లవాళ్ళ పై దొంగచాటుగా దాడిచేసి చంపడం, హింసించటమూ తాను గమనిస్తున్నాడు.

ఇదిలా ఉండగా మిల్క్‌మాన్ జీవితాన్ని పెనుమచ్చుకు గురిచేసే ఘటన ఒకటి జరుగుతుంది. ఒకరోజు అతడు పైలేట్ ఇంటికి వెళ్ళినపుడు ఇంటికప్పు నుంచి వేలాడుతున్న ఒక మూట నుదుటిని గట్టిగా తాకుతుంది. దెబ్బ నుంచి తేరుకుని పసుపు గుడ్డతో చుట్టిన ఆ మూటని పట్టుకుని చూస్తాడు. లోపల ఏవో గట్టి వస్తువులున్నట్లు అతనికి అర్థమవుతుంది. మాటల సందర్భంలో ఈ విషయాన్ని తన తండ్రి దగ్గర ప్రస్తావిస్తాడు. ఆ మాట వినగానే తండ్రిముఖంలో రంగులు మారటం గమనిస్తాడు. అపుడు పైలేట్‌ని గురించి ఒకకొత్త విషయం చెబుతాడు తండ్రి. తానూ, తన చెల్లెలు తన తండ్రిని కోల్పోయి (వాళ్ళ తండ్రిని తెల్లవాళ్ళు అన్యాయంగా చంపుతారు) ఎవరింట్లోనో చాటుగా బ్రతికిన విషయాన్ని చెబుతాడు. ఒకరోజు ఇద్దరూ బయటికి పారిపోయిన సమయాన ఒక గుహలో ఒక తెల్లజాతి వ్యక్తి శవం పడుందనీ పక్కనే బంగారు నగల మూట, ఉందనీ ఆ మూటను తాను తీసుకోబోతుంటే తన చెల్లి తనను నిందించిందనీ, ఇద్దరికీ ఘర్షణ పెరిగి తాను గుహ నుంచి బయటకి వచ్చినా తన చెల్లెలు మాత్రం గుహలోనే ఉందనీ, అప్పటినుంచి ఆమె కనబడకుండా మాయమైందనీ చెబుతాడు. ఆమె నగలమూటతో వెళ్ళిపోయిందనీ, ఆ మూటనే ఇంటికప్పుకు వేలాడగట్టి ఉంటుందనీ చెబుతాడు. అది గుహలోని

నగలమూటే అనడానికి దానికి చుట్టిన వస్త్రం రంగే పెద్ద సాక్ష్యమనీ చెబుతాడు. ఆ నగలు తమకి చెందుతాయి. కనుక దాన్నెలాగయిన తీసుకురమ్మని కొడుకును ప్రబోధిస్తాడు. మిల్క్‌మాన్ తండ్రి మాట నమ్ముతాడు. గిటార్‌తో కలిసి చిన్న పన్నాగం పన్ని ఆ మూటను దొంగిలిస్తాడు. ఫలితంగా పోలీసులకి చిక్కి నిస్సహాయుడయినపుడు తన మేనత్త వచ్చి అతణ్ణి విడిపించాల్సి వస్తుంది.ఈ సంఘటనతో అతడిలో ఆమెపట్ల ఉన్న గౌరవాభిమానాలు పూర్తి స్థాయిలో పెరుగుతాయి. సిగ్గు, పశ్చాత్తాపంతో సతమతమవుతాడు. పైగా తాను దొంగిలించింది బంగారంకాదనీ పైలేట్ ఎన్నాళ్ళనుంచో భద్రపరచుకున్న తనభర్త అస్థికల మూట అని తెలిసి తీవ్ర మానసిక వ్యథకు గురవుతాడు. పైలేట్‌కి తిరిగి ముఖం చూపించలేని పరిస్థితి.

ఇలాంటి సమయంలోనే తండ్రితో బాగా ఘర్షణ పడతాడు. తల్లిపట్ల అసంతృప్తి చెందుతాడు. అక్కలతో, తగాదపడతాడు. ఇంట్లో ఉండబుద్ధికాదు. తిరిగి పైలేట్ ఇంటికి వెళ్ళ బుద్ధికాదు. ఈ స్థితిలో ఎటన్నా వెళ్ళిపోవాలనుకుంటాడు. ఇలాంటి పరిస్థితిలోనే అతనికొక ఆలోచన వస్తుంది. పైలేట్ ఆ గుహలోనుంచి బంగారం తీసుకురాని మాట వాస్తవమయినపుడు ఆ బంగారం ఆగుహలోనే ఎక్కడన్నా ఉండి ఉండాలనే ఉద్దేశంతో గిటార్‌తో మాట్లాడి తాను దక్షిణమెరికావైపుకు బయలుదేరతాడు. తన పూర్వీకులు నివసించిన డాన్‌విల్, షాలిమర్, ఇంకా కొన్ని ప్రదేశాలు సందర్శిస్తాడు. గుహలో బంగారం లేదని తెలుసుకుంటాడు. బంగారం కోసం వెళ్ళిన మిల్క్‌మాన్ వాళ్ళనీ వీళ్ళనీ ఆరాలు తీసేక్రమంలో తన తాత గొప్ప తెలివిగల వాడనీ, మంచివాడనీ ఆయాప్రాంతాలలో తన తాతగారిమీద నీగ్రోప్రజలు పాడుకునే పాటలు విని మురిసిపోతాడు. అలాంటి వ్యక్తికి చెందిన కుటుంబంలో పుట్టినందుకు గర్వపడతాడు. తన తాత సాలమన్ తెల్లవారి చేతిలో హతమయిన విషయాన్ని కథలు కథలుగా విని కదిలిపోతాడు. తెల్లవాళ్ళను మనసారా అసహ్యించుకుంటాడు. తన అన్వేషణలో తన పూర్వీకులు ఆఫ్రికా నుంచి వచ్చి దక్షిణమెరికాలో బానిసలుగా పనిజేసి తెల్లవాళ్ళ బాధలు పడలేక ఉత్తరమెరికాకు పయనమై పోయారనీ, ఎక్కడా ఇమడలేక అమెరికా అంతా చెల్లాచెదురైపోయారని తెలుసుకుంటాడు. ఈ క్రమంలోనే నీగ్రోల జీవితం ఎంతఘోరంగా ఉందో అర్థం చేసుకుంటాడు. తాను నీగ్రోనైఉండి కూడా తెల్లవాళ్ళ భావజాలంతో సంస్కృతితో మలినమైపోయానని తెలుసుకుంటాడు. తాను నీగ్రోగా పుట్టినా తప్పుడు చైతన్యంతో బతుకుతున్నానే స్పృహ అతణ్ణి గొప్ప మానసిక మధనానికి గురిచేస్తుంది. తనలాంటి వాళ్ళని సాధారణ నీగ్రోప్రజలు అసహ్యించుకుంటున్నారనీ, తెల్లవాళ్ళను మించి ద్వేషిస్తున్నారనీ తెలిసి కుమిలిపోతాడు. అందుకే తాను ఒక నల్లవాడిగా తనను తాను గుర్తుంచుకొని స్వీయతనాన్ని కాపాడుకుంటూ బతకాలని నిర్ణయించుకుంటాడు. తనవాళ్ళమధ్య ఉంటూ తనదైన సంస్కృతిలో బతకాలని కోరుకుంటాడు.

ఈ విధంగా మిల్క్‌మాన్ జీవితాన్ని కేంద్రంగా తీసుకొని తరాల నల్లజాతి చరిత్రనీ, నల్లజాతి కడగండ్లనీ, తిరుగుబాటు తత్వాన్నీ వర్ణిస్తూ సాగుతూంది నవల.

కథనంలోనూ, టెక్నిక్ విషయంలోనూ, పాత్ర పోషణ విషయంలోనూ, టోనీ మారిసన్ నవల గొప్ప ఒరిజినాలిటీతో ఉట్టిపడుతుంది. తనకున్న జీవిత పరిశీలనని ఒక మానసిక స్థితిగా మార్చడానికి రచయిత్రి ప్రయత్నించడం వల్ల ఈ నవలలో పాఠకుణ్ణి మూడ్‌లోకి తీసుకెళ్లగల కవిత్వ వాతావరణం ఉందని అర్థమవుతుంది.

ఇవ్వాళ తెలుగు సమాజ భావ వాతావరణంలో బాగా నలుగుతున్న దళిత సమస్య రీత్యా చూసినా ఈ నవల మనం చదవదగిన నవల అని తేలుతుంది. దళితులుగా పుట్టి, దళిత సమస్యని అలక్ష్యం చేసి విశ్వమానవులుగా ఫోజులు పెట్టే వాళ్లు, తప్పుడు చైతన్యంతో మత్తెక్కి స్వీయతనాన్ని నిలబెట్టుకోలేకపోతున్నవాళ్లు, అగ్రకులాల్లోని ప్రగతివాదుల పట్ల దళితులు వ్యక్తం చేస్తున్న వైఖరిని సరిగా అవగాహన చేసుకోలేకపోతున్నవాళ్లు, దళితుల వెనకబాటుతనాన్ని మన సమాజంలో నుంచి అర్థం చేసుకోలేనివాళ్లు ఉన్నంతకాలం ఈ నవలకు ఇక్కడ రిలవెన్సీ ఉంటుందని చెప్పొచ్చు. దళిత సాహితీకారులకు ఈ నవల మంచి ఆదర్శం. తరాల దళిత పీడిత చరిత్రను చిత్రిస్తూ తెలుగులో మంచి నవలలు రావలసి ఉంది.

(ఆంధ్రజ్యోతి, ఆహ్వానం - పత్రికల సౌజన్యంతో)



## పత్రికలు - మన పరిశోధకులు : 2

# 'లొయోలా' ఆవరణలో విదేశీ విహంగాల ఆవాసం

నగరంలోని ఆంధ్రా లొయోలా కళాశాలలోని పరిసర ప్రాంత వాతావరణం విదేశీ వలసపక్షులకు ఆవాసాన్ని ఇస్తోంది. కళాశాలలోని విద్యార్థి ఎల్.జోజిరెడ్డి అధ్యాపకుల ప్రోత్సాహంతో ఆరునెలలపాటు పలురకాల పక్షుల రాకపోకలు, వాటి ఆవాసం, వాటి పోలికలను రాత్రింబవళ్ళు పరిశీలించి వాటి రేఖాచిత్రాలను రూపొందించాడు. కళాశాల జువాలజీ డిపార్టుమెంట్ అధ్యాపకులు ఆ రేఖాచిత్రాలను, పక్షులను ప్రత్యక్షంగా పరిశీలించటం ద్వారా అవి రష్యాదేశంలోని సైబీరియా ప్రాంతంనుండి వలసవస్తున్నట్లు గుర్తించారు. సైబీరియానుండి 5 రకాల పక్షిజాతులు 24 రకాల స్థానిక పక్షిజాతులు గుంపులుగా కళాశాలలోని చెట్లమీద ఆవాసాలను ఏర్పరచుకొని జీవిస్తున్నట్లు కళాశాలలో తృతీయ సంవత్సరం బి.ఎస్.సి. చదువుతున్న జోజిరెడ్డి చెప్పారు. వీటిలో ఎగ్రెట్స్ హిరన్స్, గ్రీన్‌బిట్టర్, న్యూన్‌బెల్ రకాల పక్షులున్నాయి. ఎగ్రెట్స్ రకంలో లిటిల్ ఎగ్రెట్, కాటిల్ ఎగ్రెట్ రకాలు ప్రత్యేకంగా ఉన్నాయి. ఇవి ఫిబ్రవరి నుండి డిసెంబర్ నెలవరకు ఇక్కడ ఆవాసాన్ని ఏర్పరుచుకొని కొల్లేటి సరస్సునుండి చేపలను తెచ్చుకొని తింటూ జీవిస్తుంటాయి. ఉదయం 4 గంటలకే ఆహారంకోసం కొల్లేటి ప్రాంతానికి వలసవెళ్ళి దాదాపు వందగ్రాముల చేపలను ఆహారంగా తెచ్చుకుంటున్నాయి. కొల్లేటి ప్రాంతానికి వెళ్ళి అక్కడ ఇలాంటి పక్షులనే గమనించిన తర్వాత ఈ విద్యార్థి అధ్యాపకబృందం ఈ నిర్ణయానికి వచ్చారు. కళాశాలలో ఆకులు తక్కువగా ఉండే ఎంటర్‌లోబియా జాతి వృక్షాలమీద ఆవాసాలను ఏర్పరచుకుంటున్నాయి. కళాశాలలో విస్తృతంగా పెరిగిన వృక్షాలు వాతావరణ సమతుల్యాన్ని కాపాడటంతో పాటు విదేశీ స్వదేశీ పక్షుల ఆవాసానికి ఆహ్వానం పలుకుతున్నాయి. నగర ఉష్ణోగ్రతకంటే కళాశాల పరిసరాలలోని ఉష్ణోగ్రత దాదాపు 5-10 డిగ్రీల సెంటిగ్రేడ్ తక్కువ ఉంటుందని వివరిస్తున్నారు. దీనిని ప్రయోగాత్మకంగా పరిశీలించినట్లు తెలిపారు. ఐదురకాల విదేశీ పక్షులకు ఫిబ్రవరి నుండి జూలై మధ్యకాలం గుడ్లుపెట్టి పిల్లలు పొదిగే సమయంకావటం, సైబీరియా ప్రాంతంలో ప్రతికూల పరిస్థితులుండటం కారణంగా ఆ పక్షులు ఎక్కువగా వలస వస్తున్నట్లు వివరించారు. ఈ ఐదురకాల పక్షుల వివరాలను కళాశాలలో ఆవాసాలు ఏర్పరచుకున్న మిగిలిన జాతుల పక్షుల వివరాలను పొందుపరస్తూ 'ఏవియన్ ఫానా ఆఫ్ లొయోలా క్యాంపస్' అనే పుస్తకాన్ని జోజిరెడ్డి రూపొందించారు. విదేశీపక్షులు, మన దేశంలోని పక్షుల వివరాలను, వాటి రేఖా చిత్రాలతో కూడిన ఏవియన్ ఫిస్టా 94 అనే ప్రదర్శనను కళాశాలలో శుక్ర, శనివారాలలో జువాలజీ డిపార్టుమెంట్ నిర్వహించింది. ఇందులో దాదాపు 100 చార్టులమీద పక్షుల రేఖాచిత్రాలు, పూర్తి వివరాలను పొందుపరచారు. కొన్ని రకాల పక్షుల గూళ్లను సేకరించారు. ఈ ప్రదర్శనను మిగిలి.. కళాశాల విద్యార్థులు చూడటానికి వీలు కల్పించగలమని నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రదర్శనను పక్షిశాస్త్ర పితామహుడు, ఆర్నితాలజిస్టు సలీం ఆలీకి అంకితమిచ్చారు.

('ఈనాడు' సౌజన్యంతో )

## ని'వేదిక'

చివురు సిరిమించు తంగేడు చెట్ల నీడ
అమలసౌవర్ణవేదిక నాశ్రయించి
చెక్కలను గట్టు కొనిపోయి చక్క గనుము
నాటి దృశ్యము లెల్లమనస్సు పొంగ!

# జేవియరు హాస్టలు రజతోత్సవ విశేషాలు

11-12-1993 తేII న శనివారం మంగళ ముహూర్తంలో ఆంధ్ర లొయోలా కళాశాలకు సంబంధించిన హాస్టళ్లలో ఒకటైన జేవియరు హాస్టలు రజతోత్సవానికి నాందీప్రాయంగా ఉదయం 6-30 గం.లకు విజయవాడ పీఠాధిపతులు శ్రీమాన్ జోసఫ్ తుమ్మా ప్రధానార్చకులుగా పూజావిధి నిర్వర్తించారు. లొయోలా కళాశాల అధిపతులు శ్రీ అమలనాథన్, కులపతులు శ్రీ జాన్ తదితర జేసుసభ గురువులు సహార్చకులుగా అర్చనా కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజానంతరం బోధనేతర సిబ్బందికీ, ఇతర హాస్టళ్లలోని కతోలిక విద్యార్థులకూ అల్పాహారం విందు అనల్పంగా జరుపబడింది.

సాయంకాలం 5 గం.లకు విజయవాడ పీఠాధిపతులు శ్రీమాన్ జోసఫ్ తుమ్మా సభాధ్యక్షులుగా, డా. యమ్. ఫ్రాన్సిస్ గోపీనాథ్, యమ్.డి., డి.యమ్ (హృద్రోగ నిపుణులు, అపొల్లో హాస్పిటల్స్ హైదరాబాద్) ముఖ్య అతిథిగా విచ్చేసి వేదికపై సమాసీనులయ్యారు. ఏ.యక్స్. జాన్ బోస్కో, యస్.జె.,ప్రొవిన్షియల్, కళాశాల అధిపతులు వి. అమలనాథన్ యస్.జె., కళాశాల కులపతులు సి.జె.జాన్ యస్.జె. వేదికపై ఆసీనులయ్యారు. చిత్రవిచిత్రంగా అత్యంత అధునాతనరీతిలో సమలంకృతమైన హాస్టలు ప్రాంగణమంతా అధ్యాపకులతో, విద్యార్థులతో, సమాహూతులైన స్త్రీ పురుషులతో కిటకిటలాడుతూ కనువిందు చేసింది.

సభ సంప్రదాయబద్ధంగా ప్రార్థనా శ్లోకంతో ప్రారంభింపబడింది. శ్రీ జి.యె.పి. కిశోర్ యస్.జె. రచించిన గీతికకు జానీ యస్.జె. రూపకల్పన చేసిన నృత్య విశేషం సదస్యులకు స్వాగతం పలికింది. ఆపై కళాశాల రెక్టర్ జేవియరు హాస్టలు ప్రస్తుత వార్డెన్ శ్రీ అమలనాథన్ జేవియరు హాస్టలు నిర్మాణ లక్ష్యాలనూ, హాస్టలు నానాటికీ సాధించిన అభ్యుదయాన్నీ వివరిస్తూ రజతోత్సవ నివేదికను నిదానంగా వినిపించారు. వారి నివేదిక సారాంశం ఇది:

సెయింట్ ఇగ్నేషియసు వారికి అంతేవాసులూ, ఆప్తమిత్రులూ, అనుచరులూ అయిన సెయింట్ ఫ్రాన్సిస్ జేవియరు వారి పేరు మీద, కతోలిక విద్యార్థుల కోసం జేవియరు హాస్టలు నెలకొల్పబడింది. శ్రీ జె. కురియకోస్ యస్.జె. రెక్టరుగా, శ్రీ డి. గోర్డన్ యస్.జె ప్రిన్సిపాలుగా ఉన్న కాలంలో 1969 సం.లో ఈ హాస్టలు ఆవిర్భవించింది. లొయోలా ఆవరణలో జేవియరు భవన నిర్మాణం సమంజసమే కాదు, శోభావహం కూడా.

జేవియరు హాస్టలుకి మొట్టమొదటి వార్డెన్‌గా శ్రీ పి. ఆరోగ్యరాజ్ యస్.జె. నియమితులై 'మార్గదర్శీ మహర్షి:' అన్నట్లు తమ విధిని నిర్వహించారు. ఆ మార్గాన్ని అనుసరించి, శ్రీ థామస్ కోయిపురం యస్.జె; శ్రీ వేదరత్నం, యస్.జె. శ్రీ సి.జె. జాన్ (ప్రస్తుత కులపతులు) శ్రీ సూసైరాయర్ యస్.జె; శ్రీ యు.యస్.పాల్ యస్.జె; శ్రీ అమల్ రాజ్ యస్.జె. శ్రీ కె. యల్. ప్రకాశరావు; యస్.జె. శ్రీ డి. శౌరయ్య యస్.జె. హాస్టలును సర్వతోముఖంగా తీర్చిదిద్దారు. శ్రీ ఫిలొమిన్ రాజ్, శ్రీ ఇమ్మాన్యుయేల్, శ్రీ కుందూరు జోజి, శ్రీ ఆరోగ్యసామి, శ్రీ అరుల్ రాజా, శ్రీ అమల్ ఆరోగ్య రాజ్, శ్రీ విక్టర్ ఇమ్మాన్యుయేల్, శ్రీ వి.యస్. జార్జి, శ్రీ వర్గీస్, శ్రీ అంతోనిపోతి, శ్రీ ఆర్. రవీంద్ర భాస్ (ఆంధ్ర శాఖ), శ్రీ యమ్.ఆరోగ్యసామి (గణితశాఖ) సహాయ వార్డెనులుగా వారికి సహకరించారు.

మొదటి నుంచీ జేవియరు హాస్టలు అభివృద్ధికి ఫాదర్లతో బాటు బ్రదర్లూ సేవాభావంతో ప్రత్యేక శ్రద్ధతో శ్రమించారు. విద్య, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాయామ క్రీడలు ఇత్యాది విషయాలలో విద్యార్థులను ఎంతో ప్రోత్సహించారు. వారిని భావి భారత ఉత్తమ పౌరులుగా తయారు చేయటానికి జాగరూకత వహించారు. ఈ సందర్భంలో జేవియరు హాస్టలు సౌధనిర్మాత, మూర్తీభవించిన సేవాధర్మం శ్రీ మరియా మైకేల్ గారిని ప్రత్యేకంగా పేర్కొనవలసి ఉన్నది.

ఇందరు త్యాగధనుల నిర్విరామ కృషికి సుఫలంగా తేజరిల్లే జేవియరు హాస్టలులో ఉండి కృతార్థులైన విద్యార్థులు ఎందరో ఇప్పుడు ఎన్నో ఉన్నత పదవులలో ఉన్నారు. ఇంతవరకు ముగ్గురు ఐ.యే.యస్. అధికారులుగా కొంతమంది వైద్యులుగా, అధ్యాపకులుగా, బాంకు ఉద్యోగులుగా, ఆఫీసరులుగా స్థిరపడ్డారు. నేటి ముఖ్య అతిథి డా. ఫ్రాన్సిస్ గోపీనాథ్ తాదృశులలో ఒకరు. ఆంధ్రప్రదేశ్ కతోలిక సమాజానికి భవిష్యత్తులో ఇతోధిక సేవలు అందించటానికి రజతోత్సవ రాజిత సందర్భంలో జేవియరు హాస్టలు దీక్షాకంకణం ధరిస్తున్నది.

తదనంతరం జేవియరు హాస్టలు విద్యార్థి నాయకుడు చి. తారాసింగ్ వార్షిక నివేదిక నివేదించాడు. ముఖ్య అతిథి డా. యమ్. ఫ్రాన్సిస్ గోపీనాథ్ యమ్.డి.డి.యమ్ విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఆ పై డా. గోపీనాథ్ ప్రతిభ ఒకరి సొమ్ము కాదనీ, కులమతాలతో దానికి సంబంధం లేదనీ ప్రసంగిస్తూ లొయోలా వారు ఎవరు ఎప్పుడు వచ్చినా డాక్టరుగా నేను సహకారం అందిస్తాను" అంటూ తమ ఉపన్యాసాన్ని ముగించారు. పీఠాధిపతులు శ్రీమాన్ జోసఫ్ తుమ్మాగారు అందరినీ ఆశీర్వదించారు. ఎ.యక్స్. జాన్ బోస్కో యస్.జె; ప్రావిన్షియల్ శుభసందేశగర్భితంగా సంభాషించారు. ఈ సందర్భంలో జేవియరు హాస్టలుతో మొదటి నుంచీ తమకున్న ప్రగాఢ సంబంధాన్ని స్మరిస్తూ ఆంధ్ర శాఖాధిపతి శ్రీ శనగన నరసింహస్వామి, చరిత్ర శాఖాధిపతి శ్రీ పి. వీరబ్రహ్మం అభిభాషించారు. ఆపై ఎ.యక్స్. జాన్ బోస్కో, యస్.జె., ప్రావిన్షియల్ భూత పూర్వ వార్డెనులనూ తదితరులనూ సత్కరించారు. అటుపై 7 గం॥లకు 'వివాహ భోజనమ్ము' సాటి వింతైన వంటకములతో విందు.

తదనంతరం వినోద కార్యక్రమం. దాదాపు హాస్టలు విద్యార్థులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రతిభా పాటవాన్ని మరోసారి నిరూపించుకొన్నారు. శ్రీ జయబాలన్ యస్.జె. రచించి దర్శకత్వం వహించిన 'చైతన్యపథం' అనే రూపకం రసజ్ఞుల ప్రశంసలను అందుకొన్నది. ఈ రూపకానికి కళాశాల పూర్వ విద్యార్థి, ధ్వన్యనుకృతి వాచస్పతి శ్రీ సిల్వెస్టర్ ధ్వని సహకారం అందించారు. కళాశాల పూర్వ విద్యార్థి శ్రీ డి. ప్రవీణ్ (ఆంగ్లశాఖ) దర్శకత్వం నెరపిన 'ప్రేమగోల' అనే రూపకవిశేషం, డాక్టర్ చల్లా శ్రీ రామచంద్రమూర్తిగారు (ఆంధ్రశాఖ) దర్శకత్వం వహించిన 'శవం లేచిపోయింది' అనే హాస్య రూపకం అందరినీ అలరించాయి. బృంద నాట్యాలు, బృందగానాలు, జానపద నృత్యాలు, నృత్య భేదాలు పాటలు ఓహ్! ఒకటేమిటి ప్రాంగణమంతా శారదా చరణ కంజాత మంజీర మంజుల శింజితాలతో పరవశించిపోయింది. సహాయ వార్డెన్ శ్రీ కిశోర్ యస్.జె. సుసంపన్న నేతృత్వంలో రంగుగా హొరంగుగా జరిగిన జేవియరు హాస్టలు రజతోత్సవ సభ చి. రవికుమార్ వందన సమర్పణతో ముగిసింది.

❀ ❀ ❀

విద్య యొసగును వినయంబు, వినయమునను
బడయు పాత్రత, పాత్రత వలన ధనము,
ధనము వలనను ధర్మంబు, దాని వలన
ఐహికాముష్మిక సుఖంబులందు నరుడు.

# "భువన విజయంలో ఒకనాడు"

సాహితీ సమరాంగణ సార్వభౌములైన శ్రీ కృష్ణదేవరాయల వారు విజయ(విద్యా) నగరంలో భువన విజయం అనే భవనంలో నిత్యమూ కవితా గోష్ఠితో సత్కాలక్షేపం చేసేవారు. జనశ్రుతి ఆధారంగా అలనాటి సాహితీగోష్ఠిని నేటి సాహిత్య వేత్తలు కొందరు తిరిగి వ్యాప్తికి తెచ్చారు.

పెక్కు 'భువన విజయం' ప్రదర్శనలలో పాల్గొని దాదాపు అష్ట దిగ్గజ పాత్రలన్నీ పోషించిన ఆంధ్ర లొయోలా కళాశాల ఆంధ్ర శాఖాధ్యక్షులు శ్రీ శనగన నరసింహస్వామిగారు 'భువన విజయంలో ఒకనాడు' అనే పేరుతో ఒక రూపక విశేషాన్ని కూర్చారు. ఇది విలక్షణమూ, వినూత్నమూ, విశిష్టమూ అయిన రచన. ఆంధ్ర శాఖ ఆధ్వర్యవంలో 28-2-94వ తేదీన దేవయ్య ఆడిటోరియంలో ప్రదర్శితమైన ఈ రూపకం ఇంద్రధనుస్సు వలె రసజ్ఞులను పులకింపజేసింది.

'భువన విజయంలో ఒకనాడు'లోని నటులంతా కళాశాల అధ్యాపకులూ, విద్యార్థులూ కావటం ఒక ప్రత్యేకత. ఆహార్యం సాధ్యమైనంత చారిత్రకంగా పోషింపబడింది.

ఆస్థాన కవులే కాకుండా అభ్యాగత కవులూ తమ ప్రతిభా పాటవాన్ని ప్రదర్శించటం ఈ రూపకంలో మరో ప్రత్యేకత. ఒక ఆస్థాన కవి కవితా ప్రసంగం, దాని మీద చర్చ, ఆపై ఒక అభ్యాగత కవి ప్రవేశం, తత్కవి కవితా శక్తి ప్రదర్శనం, సన్మానం ఇత్యాదిగా రూపకం వేగంగా విసుగు పుట్టించకుండా సాగిపోయింది. అభ్యాగతకవుల్లో గోల్కొండ కవి హసనల్లీఖాన్‌ను ప్రవేశపెట్టి శ్రీ శనగన నరసింహస్వామి గారు మత సామరస్య ప్రబోధం గావించారు. ప్రజాకవిని ప్రవేశపెట్టి, సామాన్యులకు కూడా పరిసరాలను బట్టి కవితావేశం కలుగుతుందని నిరూపించారు.

'భువన విజయంలో ఒకనాడు' అనే ఈ రూపకంలో శ్రీ కృష్ణ దేవరాయలుగా శ్రీ జయబాలన్ యస్.జె.గారు తమ గంభీర స్వరంతో ప్రేక్షకుల్ని రసతరంగితుల్ని చేశారు. తిమ్మరుసుగా శ్రీ కె.వి. సుబ్బారావు, అళియ రామరాయలుగా శ్రీ కె.వి. విజయబాబు తమ పాత్రల్ని చక్కగా పోషించారు. పెద్దన పాత్రధారి శ్రీ శనగన నరసింహ స్వామిగారు చేసిన వ్యాఖ్యానాలు, సమయస్ఫూర్తితో పలికిన పలుకులు ప్రేక్షకుల్ని ఆనంద సాగరంలో ఓలలాడించాయి. ముఖ్యంగా వారు 'ఎదురైనచో తన మదకరీంద్రము నిల్పి' అనే పద్యాన్ని అత్యంత ఆర్ద్రంగా చదివి సభను కరుణ రసతరంగితం గావించారు. చివరి ఘట్టంలో వీరు తెర మీద భువన విజయ మంటపాన్ని చూసి ఆశువుగా, అలవోకగా చెప్పిన 'సరిగమలు పల్కు మణిమయ స్తంభరాజి' అనే పద్యంప్రేక్షకుల్ని చకితుల్ని చేసింది. ధూర్జటి కవీంద్రునిగా శ్రీ మెట్టా వెంకటేశ్వరరావుగారు తమ గంభీర గాత్రంతో సభను రంజింపజేశారు. అలాగే అరణపు కవి నంది తిమ్మనగా డాక్టర్ జి. సాంబశివరావు, తెనాలి రామకృష్ణునిగా డాక్టర్ సి.హెచ్. శ్రీ రామచంద్రమూర్తి, మల్లన కవీంద్రునిగా డాక్టర్ వి. వల్లభరావు, బట్టుమూర్తిగా శ్రీ ఎస్.పి. రామరాజు, సూరన కవీంద్రునిగా పి. సుబ్బరామయ్య, అయ్యల రాజు రామభద్రునిగా డాక్టర్ వి. గోపాలరెడ్డి తమ పాత్రల్ని సమర్థంగా పోషించారు.

శృంగార కవిగా శ్రీ జి. జ్ఞాన ప్రకాశం, సువర్ణ కవిగా డాక్టర్ ఎన్. అప్పన్న, హసనల్లీఖాన్‌గా శ్రీ పి. వీరబ్రహ్మం సభను రంజింపజేశారు. ప్రజాకవిగా శ్రీ జి.ఏ.పి.కిశోర్ యస్.జె. ప్రేక్షకుల్లో నుంచి ప్రవేశించి సభను చకచ్చకితం చేశారు.

చామరగ్రాహిగా వి. కోటేశ్వరరావు, దౌవారికుడుగా బి. బాలయ్య అంగరక్షకుడు I గా ఎన్. సురేష్ బాబు అంగరక్షకుడుII గా ఎన్. గోపి (విద్యార్థులు) వ్యవహరించారు.

ఆస్థాన గాయనిగా శ్రీమతి సుందరవల్లి సురేష్‌గారు చక్కగా పాడి ప్రదర్శనకు శుభారంభం పలికారు. నేపథ్య గాత్రం డాక్టర్ ఎన్. అప్పన్న, బిరుదావళి పఠనం డాక్టర్ ఎన్. అప్పన్న, శ్రీ జి. జ్ఞాన ప్రకాశం, ధ్వని సహకారం అనుకృతి వాచస్పతి శ్రీ సిల్వెస్టర్ (పూర్వ విద్యార్థి), వాద్య సంగీతం శ్రీ డి. ప్రవీణ్, వినోద్. హార్మోనియం, తబలా 'కళాదర్శిని.' ఆహార్యం రఘునాథ్(సురభి) దర్శకత్వం శ్రీ కె.వి. విజయబాబు. నిర్వహణ శ్రీ జి.ఏ.పి.కిశోర్ యస్.జె.

ప్రదర్శన ప్రారంభంలో ఆంధ్ర లొయోలా కళాశాల కులపతులు శ్రీ సి.జె. జాన్ యస్.జె. " మన సంస్కృతిని పరిరక్షించుకోవడం మన కర్తవ్యం. అందుకోసం ఇలాంటి ప్రదర్శనల్ని మనకు మనమే ఏర్పాటు చేసుకోవాలి." అన్న మాటలు ముత్యాల మూటలు. లొయోలా కళాశాల చరిత్రలో ఈ ప్రదర్శన ఒక సువర్ణాధ్యాయం అనడం సహజోక్తి.


మా కాలేజ్‌లో అమ్మాయిలు చేరారంటగా! మీరు గనక పిచ్చిపిచ్చి వేషాలేసినట్లు తెలిసిందా.. నన్ను చూసారుగా ఎలా ఉండో.....
XXX LECTURER A/C


ఏయ్ 404! 'లైలా' కాలేజ్‌ని క్లోజేసారు కాని, ఇక నువ్వు 'లైలా' దగ్గర డ్యూటీ మాని, మా ఇంట్లో బట్టలుతుకు!

'లైలా' లో


బావా! మా కాలేజీలో కొత్తగా చేరిన అమ్మాయిల్ని ప్రేమించకుండా, నన్నే పెళ్ళి చేసుకుంటానని మాటిస్తావా, ఉరేసుకోమంటావా?


హలో ఫాదర్! ఎంత పని చేసారు?! మా కాలేజీకి ఒక్కమ్మాయి కూడా అప్లై చెయ్యట్లేదు!
PRINCIPAL
APPLICATION

# वाहियात फिल्में : युवावर्ग के भटकते कदम

**अनिल कुजूर** विजयवाडा, आंध्र प्रदेश

शहर की सडकों व गलियों से गुजरते वक्त आपकी नजरें दीवारों पर चिपके सिनेमा के असंख्य पोस्टरों पर अवश्य गयी होंगी। क्या आपने कभी सोचा है कि वाहियात फिल्में किस तरह युवाओं के आचारा-विचार पर प्रभाव डालती हैं। पर उन्हें इसपर सोचने की फुर्सत कहा। अगर उनसे इस विषय में चर्चा की भी जाए तो वे अक्सर यही कहते हैं "फिल्में शिक्षाप्रद हों अथवा नहीं, हर सिनेमा मालिक को यह ख्वाहिश होती है कि ऐसे पोस्टर लगाये जाएं जिनको देखने मात्र से दर्शकों का सैलाब उमड पडे। अतः वह शहर के हर कोने में पोस्टर लगवा देता है।

यह सर्व विदित है कि फिल्म निर्माण के क्षेत्र में भारत का स्थान विश्व में प्रथम है। उसकी जनशंख्या की शत प्रतिशत जनता फिल्म को ही मनोरंजन का सर्वश्रेष्ठ साधन मानती है। इससे लोगों का कम से कम पैसे से ही मनोरंजन हो जाता है। गाँव के एक छोटे कस्बे से लेकर बडे नगरों तक फिल्म ने अपना वर्चस्व जमा रखा है। यहाँ तक कि दूर दराज में रहने वाले ग्रामीण भी फिल्मों का नाम सुनते ही अनायास देखने हेतु मचल उठते हैं। आधुनिक युग में वी।सी।आर।, वी।सी।पी। स्टार टी।वी। एवं केवल टी।वी। के आगमन से विशेषकर युवा वर्ग में हलचल पैदा हो गयी है।

महबूब खान जब "मदर इण्डिया" बना रहे थे तब उसके कुछ दोस्तों ने उन्हें राय दी थी और हीरो को प्रमुखता देते हुए नायिका को मनोरंजन के उद्देश्य से रोल देने की बात कही थी ताकि फिल्म बाक्स आफिस पर पूरी तरह सफल रहे। जवाब में महबूब खान ने कहा था यदि पुरुष शब्द है तो औरत उसका अर्थ होती है। इस बात को मद्देनजर रखते हुए उन्होंने नारी को हुबहू उभारने का प्रयल किया और काफी हद तक सफलता मिली। 'मदर इण्डिया' महबूब खान की सबसे सफल फिल्म रही। बाद में इस नीति को राज कपूर ने भी अपनी फिल्मों में अपनाया। 'राम तेरी गंगा मैली' में स्त्री फिल्म का मुख्य केन्द्र रही। बहरहाल अमूमन फिल्मों में नायिका को 'शो-पीस' के रूप में दिखाया जाता है। फिल्मी दुनिया के प्रायः सभी निर्माता और निर्देशक अंगप्रदर्शन, चमक-चमकाने वाली अभिनेत्रियों को ही अधिक मौका देते हैं। यदि फिल्मों में इन सारी बातों का अभाव हो तो मानो वह फिल्म ही पिट गयी। सत्तर के दशक से ही फिल्में में अश्लीलता का बीज बोया जाने लगा। जो फिल्में पहले अर्थपूर्ण विषयों के सामने परत दर परत खोलती थी वे फिल्में अब धीरे- धीरे मात्र मनोरंजन का साधन बनने लगी हैं। ९० के दशक से मनोरंजन का अर्थ भी विकृत होकर दर्शकों को केवल उत्तेजित करना रह गया है चाहे वह सेक्सी दृश्यों से हो या हिंसा से। आज नायिका को "सेक्स सिम्बल" बनाकर ही छोड दिया गया है। परिणाम यह हुआ कि फिल्मों के लिए ऐसी कहानियाँ ही लिखी जाने लगी जिनमें नायिकाओं के लिए स्नानदृश्य, बेडरूम दृश्य या अंग- प्रदर्शन के अन्य दृश्य रखे जाने लगे। आज तो स्थिति ऐसी बन गयी है कि फिल्मों में आप नायक नायिकाओं को "टू पीसेज" या बाथरूम दृश्यों में ही देखेंगे। नायिकाएँ भी बिना ना नुकुर किये ऐसी अश्लील हरकतें करने के लिए राजी हो जाती हैं।

जाहीर है कि फिल्में हमारे मनः स्थिति पर सीधा असर डालती हैं। निरन्तर बढ रही अश्लीलता से हमारा समाज कुप्रभावित हुए बिना कैसे रह सकता है? फिल्म, मानव-मन पर प्रभाव कायम करने का सबसे सस्ता और सशक्त माध्यम है। भारत जैसे विकासशील देश में और ही ज्यादा। फिल्मों से प्रभावित होकर लोगों ने कई जघन्य अपराध भी किये हैं। अश्लील फिल्मों के प्रदर्शन से सामाजिक मूल्यों का पतन हुआ है। आधुनिक युग में वासनायुक्त फिल्मों ने युववर्ग को अपनी मंजिल से भटका दिया है। आज युववर्ग की रुचि को मद्देनजर रखते हुए अधिकतर प्यार-मोहब्बत से संबंधित फिल्में बनायी जा रही हैं वे सहज ही उनके भावुक हृदय को आकर्षित कर लेती हैं तथा उनकी मनः स्थिति को विकृत व दूषित करती हैं। फिल्म देखने वाले युवावर्ग की संख्या में उत्तरोत्तर वृद्धि होती जा रही है। वे फिल्मों में अपराधमूलक व नग्नता- भरे दृश्यों को अधिक देखना पसन्द करते हैं। फलतः स्कूली छात्र-छात्राओं में अनैतिक संबंध, छेड-छाड और बलात्कार आदि घटनाएं तेजी से बढ रही हैं। छात्र-छात्राओं के अन्दर पढाई के प्रति रुचि घटती जा रही है। इसका प्रमाण स्कूलों के प्रगति-पत्र हैं। आज जितनी रुचि पाठ्य-पुस्तकों के प्रति है, उससे अधिक रुचि फिल्मी जगत से संबंधित पत्र-पत्रिकाओं से है। फलस्वरूप कैरियर बनाने के पूर्व ही इनके कदम भटक रहे हैं। यहाँ तक कि कुछ घरों में 'ब्लू फिल्में' का जहर फैल रहा है। फिल्म निर्माता भी अश्लील फिल्में बनाकर युवावर्ग को अनुशासनहीन और उद्दंड बनाने में कुछ हद तक जिम्मेदार हैं। फिल्मों का बहुत बडा असर बच्चों और युवकों के मन पटल पर पडता है।

दरसल हमारे परिवारों में भारतीय संस्कृति के अनुसार समय आने पर ही आयु के मुताबिक ज्ञान दिया जाता है पर अब वैसी बात नही है। छोटे-छोटे बच्चे आयु से कम किन्तु मानसिकता से परिपक्व हो गये हैं और बडों के प्रति कर्तव्य को भूलते जा रहे हैं।

यदि हम अपने आने वाली पीढी को गुमराह होने से बचाना चाहते हैं तो बैनर लेकर सडकों पर आना होगा अन्यथा दुर्बल मानसिकता वाले लोगों का आधिपत्य हमारे समाज को शर्मिन्दगी के कुंएं में धकेल देगा और आने वाला कल नासूर बन जाएगा।

# आसू

*एम.एस. सालमन रजीव*
**M.S.W – 1**
*प्रथम वर्ष*

आसू तो आसू है, इसे—
मोती क्यों कहते हो,

जो हैं अतुलनीय उसको
तुलना कैसे करते हो,

माना मोती समुद्र की
गहराई से निकलता हैं,

पर आसू तो किसी के
दिल को गहराई से छलकता है,

जोड से गिरा हुआ मोती—
जुडाया जा सकता है।

पर आँख से गिरा हुआ—
आँसु जुडाया नहीं जाता,

आँसु तो आँसु है इसे
मोती क्यों कहते हो।

# मेरी बोतल रानी

*–मा कसेन लकडा*
*बि.ए*

मेरी प्यारी बोतल राणी,
तू निकली अति दानी,
तू कभी न करती अनाकानी
सबको पिलाती अपना मीठा पानी।

मेरी प्यारी मुखडा तेरा है ढंका,
मोल अपना कभी है न आंका,
दूर किस को कभी न हाँका,
रखा हैं समेटे सबको वाँका ।

मेरी प्यारी सूरत तेरी है अति न्यारी,
तू न करती है कभी घूसखोरी,
तू न करती किसी से सीना – जोरी,
पर कहती तू है सबको मोरी।

मेरी प्यारा, बदन है तेरा गोल,
तू रखता सदा अपने में है अमृत घोल,
प्यारा लगता सबको है तेरा बोल,
बता दुनिया को आज तू अपना मोल।

प्यारी, तेरे रहते मुझे कभी हुई न तकलीफ,
तू अपने में थी बडी शरीफ,
जग में सबने की तेरी तारीफ,
तुझ से बढकर था न कोई खालिक

पर किसी ने किया आज अपहरण तेरा,
लुट गया मुझसे अब जीवन अपना,
ढुलक पडा आखों से आज है आँसू मेरा,
छा गया जीवन में अंधकार घना।

मेरी प्यारी, अब
मैं लुट गया,
मैं टूट गया,
मैं बिखर गया.

# एक पल – एक दिल

**शारदा** एम।ए (द्वितीय)

आज दिल ने कुछ कहा मुझ से
बिलकुल चुपके से।
न जाने मैं ने क्या सुना,
हँस पडी।
शायद दिल की मासूम मुस्कान पर
हँस पडी।
पता नहीं यह हँसी क्या कर रही है
आज मुझे जिन्दगी की गूँज
सुनाई दे रही है दूर से
कहीं वह गूँज मेरी धडकन की तो नहीं?
कितनी अच्छी लग रही है
पगाल यह घडी
काश———————
इसी पल धडकन मेरी खामोश हो जाती
हमेशा हमेशा के लिए।

# उसकी आँखें

**अनुराग राजीव,** एम।ए। (द्वितीय)

वह नील सरोज सी आँखें
उन में तरंगित वे चंचल भाव
उन चंचल भावों के लहरों में
फँस निकल न सका कोई इन्सान
भावों के उस भँवर में फंस गया
उन आँखों की गहराईयों में मैं खो गया।

पुष्प – पंखुडियों से नाजुक वे नयन
मधु से छलकते प्यालों के सम
मधु पीने कितने ही भ्रमर
सर्वस्व दाँव बैठे उन पर
छलकते उन मधु—प्यालों के पीछे मैं पागल
उन आँखों की गहराईयों में मैं खो गया।

ओस बिन्दु से वे पवित्र लोचन
जिन में थिरकतो वह स्मित—मुस्कान
उन मुस्कानों की रंगत में मैं रंग गया
उन आँखों की गहराइयों में खो गया।

# आशा

**सामुएल मरान्डी** बि।ए। (तृतीय वर्ष)

हवा मन्द गति से बह रही थी। चिडियाँ अपनी तोतली बोली बोल रही ती। सूर्य अपना मुखडा छुपा रहा था। चारों ओर सुनसान लग रहा था। उस एकांत प्रांत में एक घर था। वह पेड – पौधों से घिरा था। उस घर में तीन सदस्य रहते थे, माता—पिता और इकलौती बेटी 'आशा'। वे बहुत आनन्द से रहते थे। माँ, सालोमी ने बचपन से ही आशा को बहुत लाड़—प्यार से पाला था। जब वह छः वर्ष की थी स्कूल में भर्ती की गयी। पहले—पहल उसका जी पढ़ने में नहीं लगा, लेकिन धीरे—धीरे वह पढने में बहुत तेज हो गयी। उसने उच्च विद्यालय की पढाई अच्छी तरह पूरी कर दी। छुट्टियों में वह माता— पिता की सहायता करती थी। वह सुशील, चंचल और कोमल ह्रुदय की थी।

एक दिन माँ ने आशा को बुलाया और कहा – ''बेटी! अब तुमने मैट्रिक परीक्षा पास की तो आगे क्या करना चाहती हो?'' उसने जवाब दिया – माँ, मैं कालेज में पढना चाहती हूँ। माँ बोली— बेटी पहले तुम्हारी शादी कर देंगे, इसके बाद कालेज में पढोगी। आशा ने कहा – माँ, नो नालेज विदौट कालेज। अतः मैं पढूँगी, इसके बाद शादी करूँगी।

घर का मालिक मोहन बाजार गया हुआ था। साईकिल से घर पहुँचकर उसने दरवाजा खटखटाया। सालोमी ने दरवाजा खोला। मोहन ने पत्नी को उदास देखकर पूछा – ''क्या हुआ; आज तुम बहुत उदास दिखाई दे रही हो?'' उसने कहा – ''मैं ने आशा से शादी के बारे में पूछा, लेकिन उसने न कह दिया। वह अभी शादी करना नहीं चाहती है। देखो, हम दोनों के पास उतनी सम्पत्ति नहीं है जिससे आशा को कालेज में पढा सकें। इसलिए शादी के लिए कहा। 'पति ने कहा' – उदास मत होओ। किसी प्रकार से पढवायेंगे। कालेज में पढाना ही अच्छा है। क्योंकि एक तो अच्छा वर मिलेगा और दहेज में भी कटौती होगी।

माँ— बाप की इच्छा पर आशा की भर्ती कालेज में हो गई। उसे छात्रावास में जगह भी मिली। पहले तो उसको भय—सा लगा। लेकिन उसकी जान—पहचान धीरे—धीरे हो गई। जब से आशा कालेज गयी थी तब से उसकी चाल—ढाल, रहन—सहन, वेष—भूषा, बोली—पहचान भी बदल गई है। वह सबसे दोस्ती करती थी। वह सब लडकियों की अगवानी करती थी। एक दिन वह क्लास छोडकर छात्रावास के कमरे में आयी और दरवाजे को अन्दर से बंद किया। सुबह तक उसने दरवाजा न खोला। किसी को पता न चला कि उस का क्या हो गया।

अगले दिन कालेज में खबर फैल गयी कि आशा ने आत्महत्या की। पुलिस आयी। यह खबर आशा के माता – पिता को भी मिली। उन्होंने बहुत शोक मनाया। वह उसकी इकलौती बेटी थी।

वह परिवार की रोशन भी। उनकी कितनी ही हवाई किले हवा में उड गयी। उनकी आशा थी कि 'आशा' एक दिन कुछ करके दिखायेगी। माता – पिता का स्वप्न साकार न हो सका और आशा का स्वर्गवास हो गया।

पुलिस की जांच – पड़ताल में पता चला कि 'रैगिंग' के कारण आशा की मृत्यु हो गयी।

# क्रिकेट का खेल

**श्याम कृष्णानाथ तिवारी** ए।ओ।43

वे बरामदे में सुन रहे थे
क्रिकेट की काँमेण्ट्री
बैक डोर से कुछ चोरों ने
कर दी घर में एंण्ट्री

बैट्समैन ने बल्ला संभाला
चोरों ने चटका दिया ताला
इधर खिलाडी ने उधर चोरों ने
एक साथ चौका साफ किया

जब खिलाडी ने छक्के उडाये
तब चोरों ने छक्के छुडाए
सारे खिलाडी आउट होते ही
चोर उसी डोर से होगए आउट

किसी को भी हुआ नही डाउट
खिलाडियों के शानदार खेल को देख
दर्शकों की भीड खिलाडियों पर
फिदा हो गई

इधर दर्शकों से बचकर चोरों की टीम भी
उस इलाके से बिदा हो गई।

# मैं शायर तो नहीं

**रवि** – ए।इ।एम–10

नींद नहीं आती तो ख्वाब नहीं आते।
खत लिखता हूँ तो जवाब नही आते।।

इश्क करते करते दिल धतुरा हो गया।
चाँद पर चप्पल पडी तो इश्क पूरा हो गया।।

आप को भूलने से पहले हम दम तोड देते
ताकि इसी बहाने आप हमें याद तो फरमा लेते

# आधुनिक शब्द कोश

| | |
|---|---|
| बुढापा | रिटायरमेन्ट |
| चाय | कलयुग का धुआ |
| केले का छिलका | धरती से मिलन कराने– वाला दलाल |
| विद्यार्थी | वह गधा, जो पुस्तकों को ढोता है। |
| पत्नी | हथकडी |
| चोर | सफाई कर्मचारी |
| नौकरी | लाटरी निकलना |
| रिश्वत | शार्टकट विधि |
| संगीत | ओए।।। ओए।।।। |

# मन एक पंछी

**अनिल कुजूर 'मणि'** बि।ए। (द्वितीय)

मन एक चंचल पंछी
उडता ही चला जाता है,
न कोई ठौर इसका,
न कोई ठिकाना है।

सागर से यह गहरा,
आकाश सा अनन्त है,
न कोई बसेरा इसका
न कोई आसरा है

कल्पना के पंखों पर,
उडेगा यह कहाँ तक!
रोकने से न रूकेगा,
यह ऐसा काफिला है!

मन की कल्पना ने,
रूप कई पाये है
फिर है कुछ ऐसा
जो हमको न मिला है।

क्षणिक सुखों में इस को,
हमने बहुत समझाया है
फिर भी यह उडान,
रुक नहीं पाया है

यह एक निराला पंछी
अविरल उडान भरता जाता है
ख्याल हैं न आराम का
न कोई विश्राम है।

प्रकृति का विलय ताण्डव-महाराष्ट्र का भूकंप




पेड काटना अपना गला काटना ही है.

# IN MEMORIAM



Rev. Fr. Michael Doughlas Bruce Gordon, S.J.
1912 - 1994

*With ceaseless zeal and wisdom rare*
*Wise counsel and careful thoughts*
*A perfect blend of head and heart*
*Fr. Gordon will goad us on.*




Cover Printed at Vijayawada Off-Set Printers, VIJAYAWADA-10. Ph: 476324